20-03Pg1exHMNWJQE.qxd:20-03Pg1exHMNWJQE.qxd 01/01/01 8:53 AM Page 1

epaper.vaartha.com WWW.VAARTHA.COM : fb.com/vaartha Digital

తెలుగు జాతీయ దినపత్రిక


# వార్త

విజయవాడ

20-3-2025 గురువారం సంపుటి: 31
సంచిక: 47 పేజీలు: 12 వెల: 6.50

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

# ఎఐతో మరింత ప్రగతి



బుధవారం న్యూఢిల్లీలో బిల్‌గేట్స్‌తో సిఎం చంద్రబాబు భేటీ అయిన దృశ్యం

## గేట్ ఫౌండేషన్‌తో కుదిరిన ఒప్పందం

### మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌తో ఢిల్లీలో భేటీ అయిన సిఎం చంద్రబాబు

### వివిధ సాంకేతిక రంగాల్లో భారీ పెట్టుబడులకు గేట్స్ సంసిద్ధత

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిని అభివృద్ధి పథంలో ముందంజన నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఆధునీక సాంకేతికత,కృతిమ మేధ రంగాల్లో రాష్ట్రాని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్లే దిశలో గేట్‌ఫౌండేషన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. మైక్రో సాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, సిఎం చంద్రబాబు ఢిల్లీలో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య దాదాపు 40 నిమిషాల పాటు పలు ఒప్పందాలపై చర్చ జరిగింది. బిల్ గేట్స్‌తో అద్భుతమైన సమావేశం జరిగిందని చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపామన్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం ఉపాధి కల్పన వంటి కీలక రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగాన్ని అన్వేషించామన్నారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ 2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. గేట్స్ ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం మన ప్రజలను శక్తివంతం చేయడంలో, లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పోస్ట్‌లో పేర్కొన్నారు. సాంకేతికతను వినియోగించుకోవడంలోనూ, ఆవిష్కరణలపై దృష్టిపెట్టడంలో గేట్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారని >>2



బుధవారం తెల్లవారుజామున ఫ్లోరిడా తీరానికి చేరిన సునీతా విలియమ్స్, మరో ముగ్గురు వ్యోమగాములు

# అవనికి చేరిన సునీత

### అంతరిక్షం నుంచి మొత్తం నాలుగురు వ్యోమగాములను తీసుకొచ్చిన స్పేస్‌ఎక్స్

### తొమ్మిది నెలలుగా రోదసిలోనే ఉన్న సునీత మిగిలిన ముగ్గురు

### తెల్లవారుజామున 3.27 గం.కు ఫ్లోరిడా సముద్ర జల్లాలో దిగిన వైనం

### వారిని హూస్టన్‌లోని స్పేస్ సెంటర్‌కు తరలించిన సిబ్బంది

**ఫ్లోరిడా, మార్చి 19:** అంతర్జాతీయ స్పేస్‌స్టేషన్‌లో తొమ్మిదినెలలపాటు గడిపిన భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్‌తోపాటు బుచ్ విల్మోర్ మరో ఇద్దరు వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరుకోగలిగారు. బుధవారం తెల్లవారుఝామున 3.27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలోని సముద్రజలాల్లో దిగారు. ఆమెతోపాటు ఇతర వ్యోమగాములు బుచ్‌విల్మోర్, నాసాకు చెందిన కమాండర్ నిక్ హేగ్, రష్యా వ్యోమగామి అలెగ్జాండర్ గుర్బునోవ్‌లు భూమికి చేరారు. భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 10.35 గంటలకకు ఐఎస్‌ఎస్‌నుంచి బయలుదేరిన నాసా స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ-9 డ్రాగన్‌ప్రీడమ్ క్యాప్సూల్ 17 గంటల పాటు ప్రయాణించి బుధవారం తెల్లవారు >>2

# టీచర్ల బదలీ చట్టం చరిత్రాత్మకం

### • అందరితో చర్చించి చట్టం చేశాం • పారదర్శకంగా ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా • విద్య, ఐటిశాఖల మంత్రి లోకేష్ • ఉపాధ్యాయ బదలీల క్రమబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం



బుధవారం శాసనసభలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధ్యాయ బదలీల చట్టం ఒక చరిత్రని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ బదలీల క్రమబద్ధీకరణ బిల్లు 2025 ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ బిల్లు ద్వారా కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించబోతోంది. ఉపాధ్యాయుల బదలీల విషయంలో సిఎం చంద్రబాబు పాలనలో పారదర్శకంగా వ్యవహరించడం జరిగింది. ఎపి ఎడ్యుకేషన్ యాక్ట్1982లో లీగల్ అథారిటీ ఆనాడు కల్పించడం జరిగింది. 1998లో ఆనాడు చంద్రబాబు నాయుడు జడ్పీ స్కూల్ అడ్మినిస్ట్రేషన్ మొత్తం జడ్పీ సిఇఓ నుంచి డిఇఓకు అప్పగించడం జరిగింది. 2012-15 మధ్య కూడా అనేక సంస్కరణలు తీసుకువచ్చాం. అనేక రెగ్యులేషన్స్ తీసుకురావడం జరిగింది. పాయింట్ బేస్ కోరింగ్ సిస్టమ్ ఆనాడు అమలు చేశాం. 2015లో వెబ్ బేస్డ్ ఆన్ లైన్ ట్రాన్స్ ఫర్ కౌన్సిలింగ్ సిస్టమ్ తీసుకురావడం జరిగింది. 2017లో గైడ్ లైన్స్ తీసుకువచ్చి కంపల్సరీ ట్రాన్స్ ఫర్స్ కూడా అమలుచేయడం జరిగింది. జిల్లా, మండల పరిషత్, మున్సిపల్ స్కూల్స్ విషయానికి వస్తే వారికి సొంత మార్గదర్శకాలు ఉన్నాయి. గతంలో అనేక కోర్టు కేసులు, కంటెమ్ట్ ఆఫ్ కోర్టు కూడా ఉన్నాయి. అందుకే ఏకీకృత చట్టం తీసుకురావాలని భావించాం.

గత ప్రభుత్వంలో అడ్డగోలుగా ఉపాధ్యాయ బదిలీలుగత ప్రభుత్వంలో అడ్డగోలుగా ఉపాధ్యాయ బదిలీలు చేశారు. ఒక పద్ధతిని పాటించకుండా ఇష్టారాజ్యంగా చేశారు. ఎన్నికల సమయంలో కూడా 1100 మంది ఉపాధ్యాయులను ఏకపక్షంగా ట్రాన్స్ ఫర్ చేశారు. కోర్టు జోక్యం చేసుకుని రద్దు చేయడం జరిగింది. కావాలని కొంతమందిపై రాజకీయ కక్షతో బదిలీలను నిలిపివేశారు. గడచిన ఐదేళ్లలో అనేక లిటిగేషన్స్ వచ్చాయి. అనేకసార్లు కోర్టులు కూడా జోక్యం చేసుకున్నాయి. ఒక యాక్ట్ తీసుకువచ్చి పారదర్శకంగా ఉపాధ్యాయ బదిలీలను చేపట్టాలనే లక్ష్యంతో పనిచేశాం. రాజకీయ జోక్యాన్ని నివారించాల్సిన అవసరం ఉంది. బోధన పైనే ఉపాధ్యాయులు దృష్టిపెట్టాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ఈ ఆన్ లైన్ ద్వారా ట్రాన్స పరెన్సీ, అకౌంటబులటీ కూడా తీసుకువస్తాం. గ్రీవెన్స్ రిడ్రెసెల్ మెకానిజం కూడా ఈ బిల్లులో పొందుపర్చడం జరిగింది. గైడ్ లైన్స్ ఎఫెక్టివ్‌గా రూపొందించాలనే లక్ష్యంతో ఉన్నాం. అందరితో చర్చించిన తర్వాతనే యాక్ట్‌ను తీసుకువచ్చాం. గతంలో గైడ్ లైన్స్ లీగల్‌గా బలహీనంగా ఉండేవి. ఈ యాక్ట్ ద్వారా బలంగా ఉంటాయి.

స్థిరత్వం ఏర్పడుతుంది. ఎన్ ఫోర్స్ బులిటీ నూటికి నూరుశాతం చేయవచ్చు. పారదర్శక విధానంతో ఉపాధ్యాయుల సీనియారిటీ, తదితర విషయాలు తెలుసుకోవచ్చు. గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్ష చట్టాలు ఈ కూటమి ప్రభుత్వం రూపొందించడం లేదు. ఒక సంస్కరణ తీసుకురావాలంటే అందరితో చర్చించడం జరుగుతోంది. ఇప్పటికే అనేక ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాం.వైఎస్సార్సీ సంఘంతోకూడా చర్చించాం. ట్రాన్స్ ఫర్ గైడ్ లైన్స్ కూడా అందుబాటులో ఉంచడం జరిగింది. జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకువచ్చి ఈ యాక్ట్ ను అమలుచేయాలని భావించాం. ప్రమోషన్స్ పారదర్శకంగా చేస్తాం. ఉపాధ్యాయుల నుంచి కూడా అభిప్రాయసేకరణ చేశాం. 7,735 సలహాలు వచ్చాయి. అవన్నీ పరిగణనలోకి తీసుకుని ముసాయి >>2



## వైఎస్సార్సీకి మరో షాక్ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనమండలిలో వైకాంగ్రెస్‌పార్టీకి మరో షాక్ తగిలింది.,ఆ పార్టీ సభ్యుడు మర్రి రాజశేఖర్ శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజును కలిసి రాజీనామా పత్రం అందజేశారు. స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేసారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని కోరారు. మర్రి రాజశేఖర్ పదవీ కాలం 2029వరకూ ఉంది. త్వరలో తెలుగుదేశం గూటికి మర్రి రాజశేఖర్ చేరనున్నట్లు సమాచారం. రాజీనామా ఉపసంహరించుకోవాలని ప్రతిపక్షనేత, ఎమ్మెల్సీ బొత్స సత్య నారాయణ కోరారు. చిలకలూరిపేట >>2

## నేటి సాయంత్రం తిరుమలకు సిఎం

**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కుటుంబంతో కలసి నేటి సాయంత్రం 6.30 గంటలకు తిరుమలకు వస్తున్నారు. మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు నారాభువనేశ్వరి, కుమారుడు, రాష్ట్రమంత్రి నారాలోకేశ్, కోడలు నారాబ్రాహ్మణి, మనవడు దేవాన్ష్‌తో కలిసి శుక్రవారం తమ కులదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకుంటారు. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంకు చేరుకుని 44లక్షల రూపాయలు విరాళాలందిస్తారు. ఆ రోజంతా దేవాన్ష్ పేరున భక్తులకు అన్నదానం చేస్తారు.. ఇందులో స్వయంగా సిఎం చంద్రబాబు కుటుంబం పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వితరణ చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు తిరుమల పద్మావతి అతిథిగృహంలో బసచేయనున్నారు. రేపు తిరుమలలోనే సిఎం టిటిడి అభివృద్ధిపై, తిరుమల విజన్ 2047పై సమావేశమవుతారు. మధ్యాహ్నం తిరుమల నుండి తిరుగు ప్రయాణం కానున్నారు.

## నేడు, రేపు వడగాడ్పులు

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా గురువారం 59 మండలాల్లో వేడిగాలులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ తెలిపింది. శ్రీకాకుళం జిల్లా 15, విజయనగరం20, పార్వతీపురం మన్యం 14, అల్లూరి సీతారామరాజు2, కాకినాడ3, తూర్పుగోదావరి5, మండలాల్లో(59) వడగాడ్పులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. శుక్రవారం 33 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. ఇవాళ అత్యధికంగా నంద్యాల జిల్లా చాగలమర్రిలో $42.3^{0}$, వైఎస్సార్ జిల్లా అట్లూరు ఖాజీపేటలో $41.2^{0}$, ప్రకాశం జిల్లా గొల్లవిడిపిలో $40.7^{0}$, కర్నూలులో $40.6^{0}$, అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపింది.



బుధవారం న్యూఢిల్లీలో ప్రధానితో భేటీ అయిన బిల్‌గేట్స్

## ప్రధాని మోడీతో బిల్‌గేట్స్ భేటీ

**న్యూఢిల్లీ, మార్చి 19:** మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకులు, భూరి విరాళాల దాత బిల్‌గేట్స్ బుధవారం ప్రధాని నరేంద్రమోడీ, ఇతర సీనియర్ నాయకులను కలుసుకున్నారు. ప్రధానిమోడీని కలిసిన బిల్‌గేట్స్ అనేక అంశాల్లో భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్నదని ప్రశంసించారు. టెక్నాలజీ, హెల్త్‌కేర్, సుస్థిర అభివృద్ధి, భవిష్యత్ వృద్ధి రంగాల్లో భారత్ వేగంగా దూసుకుపోతున్నదని అన్నారు. భారత్ అభివృద్ధిపై ప్రధానిమోడీతో అర్థవంతమైన చర్చలో పాల్గొన్నానని, వికసిత్ భారత్ లక్ష్యసాధన దిశగా ఆరోగ్యం, వ్యవసాయం, కృత్రిమమేధ ఇతర రంగాల్లో మంచి ప్రభావం కనిపిస్తున్న దని అన్నారు. ప్రధానిమోడీ కూడా బిల్‌గేట్స్‌తో జరిగిన భేటీలో ఎన్నో మంచి విషయాలు చర్చకువచ్చాయన్నారు. టెక్నాలజీ, సృజనాత్మక ఒరవడి సుస్తిరవృద్ధి వంటివి భావితరాలకు మంచి జీవనశైలి అందించేందుకు గేట్స్ సూచనలుఉపకరిస్తాయన్నారు. తన పర్య >>2



# ‘తొక్కిసలాట’లో అసలు బాధ్యులెవరు?

### రెండు రోజుల్లో మరికొందరు రెవెన్యూ, పోలీసు అధికారులు విచారణ కమిషన్ ముందుకు

**తిరుపతి,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నగరంలో గత జనవరిలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ప్రారంభానికి ముందే చోటుచేసుకున్న తొక్కిసలాట విషాదఘటనకు బాధ్యులైన వారిని విచారణ చేసేందుకు న్యాయ కమిషన్ సిద్ధమవుతోంది. గత రెండు రోజులుగా టిటిడి ఇఒ శ్యామలరావు, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధనరాజు, అదనపు ఎస్పీ రవిమనోహరచారి విచారణ కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి, కమిషన్ ఛైర్మన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి ఎదుట హాజరై తమతమ వైపు నుండి సమాధానాలు వెల్లడించారు. జనవరి 8,9 తేదీల్లో రెండురోజులు తిరుపతి బైరాగిపట్టెడ పద్మావతి పార్కు వద్ద, రామానాయుడు పాఠశాల వద్ద ఆరోజు భద్రతకు వచ్చిన సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, టిటిడి విజిలెన్స్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందిఎవరు, ఎక్కడ నుండి బందోబస్తుకు వచ్చారు, ఆ రోజు ఇక్కడ జరిగిన ఘటన ఉదంతాలను జస్టిస్ సత్యనారాయణ మూర్తి టిటిడి ఇఒ, జిల్లా ఎస్పీ నుండి సేకరించారు. ఆ సమాచారంతో రానున్న రెండురోజుల్లో పలువురు సిఐలు, ఎస్ఐలను విచారణ చేయనున్నారు. ఇప్పటికే ఈ ఘటనలో గత టిటిడి సివిఎస్ఓ శ్రీధర్, పూర్వ టిటిడి జెఇఓ గౌతమి, గత జిల్లా ఎస్పీ సుబ్బరాయుడుతోబాటు సస్పెన్షన్‌కు గురైన డిఎస్పీ రమణకుమార్, ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డిలను కమిషన్ ఎదుట హాజరు కావాలని తాఖీదులు పంపారు. నేడు గురువారం కొందరు కమిషన్‌ఎదుట హాజరుకానున్నారు. తొక్కిసలాట ఘటనపై న్యాయకమిషన్ చేపట్టిన తుది విడత విచారణ శనివారం వరకు పలు కోణాల్లో, పలువురిని విచారణ చేయనుంది.

ఘటనపై త్వరలోనే విచారణ ముగించి నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తే తదుపరి ఇంకొందరు టిటిడి, పోలీసు,రెవెన్యూ, విజిలెన్స్ ఉద్యోగులపై వేటు పడే సూచనలు ఉన్నాయి. గత జనవరి 8వతేదీ రాత్రి తిరుపతిలో ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లు జారీకోసం భారీగా భక్తులు రావడం, సకాలంలో సరైన సౌకర్యాలు, భద్రత, రద్దీ నియంత్రణలో వైఫల్యం చెందడంతో ఆరుగురు మృతిచెందారు. 51మంది భక్తులు క్షతగాత్రులయ్యారు. ఈ ఘటనపై న్యాయవిచారణకు ప్రభుత్వం ఆదేశించడంతో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, తొక్కిసలాటఘటన న్యాయవిచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి >>2

# ల్యాబ్ నుంచి మాలిక్యూల్ చోరీ




### పైడి భీమవరం రెడ్డీస్ ల్యాబ్‌లో ఘటన

### సుమారు రూ. 8 కోట్లు విలువచేసే పౌడర్ మాయం

### దొంగిలించిన వ్యక్తికోసం యంత్రాంగం గాలింపు

### పది రోజులుగా లభించని ఇంటి దొంగల ఆచూకీ

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), మార్చి 19ప్రభాతవార్త :** టైపు-2 మధుమేహం ఉన్నవారి జీవితాలను మార్చే అత్యంత అరుదైన మాలిక్యూల్‌ను శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలంలోని పారిశ్రామికవాడ పైడిభీమవరం డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ నుంచి గుర్తు తెలియని వ్యక్తులు పది రోజుల క్రితం దొంగిలించారు. దీనిపై డాక్టర్ రెడ్డీస్ యాజమాన్యం డ్రగ్ అథారిటీస్‌కు పిర్యాదు చేయడంతో ఒకవైపు పోలీసులు, >>2



బుధవారం న్యూఢిల్లీ వీధుల్లో చిన్నారులతో కలిసి క్రికెట్ ఆడుతున్న న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సాన్ -‘2’లో

# ఎస్ఐపై సస్పెన్షన్ వేటు

### అమెరికాకు వెళ్లకుండా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను ఇరికించిన కేసు

**చిత్తూరు, మార్చి 19 ప్రభాతవార్త:** ఇది వరకు సోమల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తించి భారీగా అక్రమాలకు పాల్పడిన ఎస్ఐ నరసింహులుపై సస్పెన్షన్ వేటు పడింది. సస్పెన్షన్ వేటు పడిన నరసింహులు ప్రస్తుతం కర్నూలు జిల్లా అస్పరి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్ఐ నరసింహులు ప్రభుత్వ పెద్దల అండతో రెచ్చిపోయాడు. గత ప్రభుత్వంలో కమ్మపల్లి గ్రామంలో ఘర్షణలు జరిగాయి. ఒక వర్గం వారి నుండి 7 లక్షలరూపాయలు తీసుకుని ఈఘర్షణల్లో ఎలాంటి సంబంధం లేని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ యువరాజులు నాయుడును హత్యాయత్నం కేసులో ఇరికించాడు. కేసు నమోదు కావడంతో ఆయన అమెరికా వెళ్లే అవకాశం కోల్పోయాడు. ఈ విషయంపై యువరాజులు నాయుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వాస్తవం అని తేలింది. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో ఈ ఎస్ఐ వ్యవహారశైలిపై అనంతపురం డిఐజి షేముషి బాజ్‌పేయికి ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై స్పందించిన డిఐజి విచారణ అధికారిగా చౌడేపల్లి ఇన్స్‌పెక్టర్‌ను నియమించడంతో ఎస్ఐ నరసింహులుపై మరో రెండు అక్రమ వ్యవహారాలు వెలుగు చూశాయి.

తన స్టేషన్ పరిధిలోని ఓ మహిళ తనకు చెందిన 3 లక్షల రూపాయల వెదురు దొంగతనం జరిగిందని పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా అసలు దొంగతనమే జరుగలేదని అప్పటి ఎస్ఐ కేసు నమోదు చేయలేదని తేలింది. అలాగే భర్తభర్తలు గొడవపడిన వ్యవహారంలో తన భార్య కన్పించడం లేదని పోలీస్ స్టేషన్‌కు భర్త వచ్చి ఫిర్యాదు చేసిన మరుసటిరోజు భార్య వచ్చినప్పటికీ స్టేషన్‌కు మాములు ఇవ్వాల్సిందేనని వారి నుండి లంచంగా లక్ష రూపాయలను ఎస్ఐ నరసింహులు డిమాండ్ చేశారు. తాము అంత మొత్తం చెల్లించలేమని వేడుకుంటే ఆమె మెడలోని బంగారు చైనును తాకట్టు పెట్టించి 60 >>2

20-03pg2exHMNWJQE.qxd:20-03pg2exHMNWJQE.qxd 01/01/01 8:48 AM Page 1





బుధవారం గేట్ ఫౌండేషన్‌తో ఎపి ప్రభుత్వ ఒప్పంద సమావేశంలో సిఎం చంద్రబాబు

## ఢిల్లీ గల్లీల్లో న్యూజిలాండ్ ప్రధాని క్రికెట్!

**న్యూఢిల్లీ, మార్చి 19:** భారత్ పర్యటనలో ఉన్న న్యూజిలాండ్‌ప్రధాని క్రిస్టోఫర్ లక్సాన్ ఢిల్లీ వీధుల్లో చిన్నారులతో కలిసి క్రికెట్ ఆడారు. కివీస్ మాజీ ఆటగాడు రాస్‌టేలర్ కూడా వీరితో ఉన్నారు. ప్రధాని బ్యాటింగ్‌చేస్తుండగా టేలర్ కీపింగ్‌చేసి సందడిచేసారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను లక్సాన్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్‌చేసారు. భారత్ న్యూజిలాండ్‌ను దగ్గరచేయడంలో క్రికెట్‌ను మించింది మరోటిలేదని రాసుకొచ్చారు. ప్రధానిమోడీతో ద్వైపాక్షికంగా భేటీ అయిన సందర్భంగానే లక్సాన్ క్రికెట్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత్ గెలుపును మోడీ ప్రస్తావించలేదు. తానుకూడా భారత్‌లో న్యూజిలాండ్‌జట్టు టెస్టు విజయాలను పేర్కొనలేదు. దీన్ని మనం అలాగే పక్కనపెడదాం అంటూ క్రిస్టోఫర్ లక్సన్ సరదా వ్యాఖ్యలు చేయడంతో మోడీతో పాటు భేటీలో ఉన్న వారంతా నవ్వులు చిందించారు.

## ప్రధాని మోడీతో బిల్‌గేట్స్ భేటీ


>> టనలో బిల్‌గేట్స్ కేంద్ర ఆరోగ్యమంత్రి జెపినడ్డాను కూడా కలుసుకున్నారు. బిల్ మిలిండాగేట్స్ ఫౌండేషన్ ప్రజారోగ్య వ్యవస్థను పటిష్టంచేయడంలో తమ ఫౌండేషన్ భాగస్వామ్యంపైనా చర్చలుజరిపారు. ప్రసూతి ఆరోగ్యం, సార్వత్రిక వ్యాధినిరోధక కార్యాచరణ, పారిశుధ్యం వంటి అంశాలపై ఇరువురిమధ్య చర్చలుజరిగాయి. భవిష్యత్తులో కూడా భారత్‌లోని అన్ని వర్గాలప్రజలకు అందుబాటులో ఆరోగ్యం చేకూర్చేదిశగా భారత్‌తో కలిసి ఫౌండేషన్‌పనిచేస్తుందన్న ఆశాభావం వ్యక్తంచేసారు. ఆతర్వాత ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కూడా బిల్‌గేట్స్‌కలిసి కృత్రిమమేధ, ముందస్తు విశ్లేషణ అంచనాలు, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఉపాధిరంగాలపై చర్చలుజరిపారు. అంతకుముందు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌ను కూడా బిల్‌గేట్స్ కలిసారు. వ్యవసాయంలో ఆధునికీకరణపై గేట్స్‌ఫౌండేషన్, కేంద్ర వ్యవసాయశాఖలు కలిసి పనిచేస్తాయని చౌహాన్ ఈసందర్భంగా పేర్కొన్నారు. తన పర్యటనలోభాగంగా బిల్‌గేట్స్ బుధవారం పార్లమెంటును కూడా సందర్శించారు. బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న వేళ బిల్‌గేట్స్ పార్లమెంటుకు రావడంతో ఎంపిల్లో కూడా ఆనందం వ్యక్తం అయింది.

# ఎఐతో మరింత ప్రగతి

>> చెప్పారు. ఆరోగ్యం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇన్నోవేషన్‌పై పరస్పరం సహకరించుకోవడానికి గల అవకాశాలను ఇరువురం చర్చించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పురోగతిలో బీఎంజీఎఫ్ భాగస్వామి కావాలని... ఇందుకోసం ఎదురుచూస్తున్నట్టు తెలిపారు. బిల్ గేట్స్‌తో తొలిసారిగా 1995లో కలిశానన్నారు. అప్పుడు తమ మధ్య ఐటీ గురించి చర్చ జరిగిందని వెల్లడించారు. ఇప్పుడు 2025లో మరోసారి గేట్స్‌తో సమావేశమయ్యానని, అయితే ఈసారి తమ మధ్య ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అంశం చర్చకు వచ్చిందని చంద్రబాబు వివరించారు. ఎన్నో సంవత్సరాల తర్వాత బిల్ గేట్స్‌ను మళ్లీ కలవడం సంతోషం కలిగించిందని తెలిపారు. 1995లో తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉన్నప్పుడు బిల్‌గేట్స్‌ను కలిసి మైక్రోసాఫ్ట్ పెట్టడంతో హైదారాబాద్ రూపురేఖలు మారిపోయాయన్నారు. ఇప్పుడు తాను బిల్‌గేట్స్‌ను కృతిమ మేథ(ఎఐ) గురించి కలిసి సంప్రదింపులు చేస్తున్నానన్నారు. దక్షిణ భారత్‌లో గేట్స్ పౌండేషన్ కార్యకలపాలకు తాను ఇప్పుడు ఎపిని గేట్‌వేగా నిలపాలన్నారు. బిల్‌గేట్స్‌ను కలిసిన అంశంపై చంద్రబాబు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.ఇక వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మట్) హెడ్ రాబర్టో బోకాను సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మట్ సహకారం అందించాలని కోరామన్నారు. మైక్రో సాఫ్ట్ అధినేతబిల్ గేట్స్ చర్చలు సఫలీకృతమయ్యా యన్నారు. అందుకు అనుగుణంగా ఎపి, గేట్ ఫౌండేషన్‌తో ఒప్పందాలు జరిగాయన్నారు.ఇక ఈ సమావేశానికి ముందు మైక్రో సాఫ్ట్ అధినేత బిల్ గేట్స్‌ను సిఎం చంద్రబాబు సముచిత రీతిన సత్కరించారు. ఈ సమావేశంలో గేట్స్ ఫౌడేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఐటీ శాఖ సెక్రటరీ కాటంనేని భాస్కర్ గేట్స్ ఫౌడేషన్‌తో ఎంవోయులో పాల్గొన్నారు. సమావేశంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని, శ్రీనివాసవర్మ, ఎంపి శ్రీకృష్ణ దేవరాయులు, సిఎంవో అధికారులు పాల్గొన్నారు.

## టీచర్ల బదలీ చట్టం చరిత్రాత్మకం

>> దాను రూపొందించడం జరిగింది. పొరుగు రాష్ట్రాల్లో కూడా పరిశీలించడం జరిగింది. కర్ణాటక, ఉత్తరాఖండ్, అస్సాంలో ఈ టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ అమల్లో ఉంది. పారదర్శకంగా ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా తండాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుంచి మున్సిపాలిటీల వరకు విద్యార్థులకు సమర్థమైన ఉపాధ్యాయులను అందించాలి, మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ యాక్ట్‌ను రూపొందించడం జరిగింది. ఐటిడిఎ ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు అదనపు పాయింట్స్ ఇచ్చి ప్రోత్సహించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి సంస్కరణలు పూర్తిచేసి ఎగ్జిక్యూట్ చేస్తామన్నారు. ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్ట్ పారదర్శకంగా రూపొందిస్తున్నామన్నారు. డిఎస్సీ నోటిఫికేషన్ కూడా జారీచేస్తామన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో పారదర్శకత ముఖ్యం. గతంలో ఉపాధ్యాయుల నియామకాల్లో, బదిలీల్లో అవినీతి, అక్రమాలు జరిగాయి. మంత్రి నారా లోకేష్ తీసుకువచ్చిన చట్టం మంచి చట్టమని అన్నారు. బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని కోరారు. బిజెపి ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ.. ఉన్నత విలువలు, ఉన్నత విద్య అభ్యసించిన వ్యక్తికి విద్యాశాఖ అప్పగించడం ఏపీకి మంచిదని అన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. రాష్ట్ర ఉపాధ్యాయ బదిలీల క్రమబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.



బుధవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి అశ్వనీవైష్ణవ్‌తో భేటీ అయిన బిల్‌గేట్స్

# అవనికి చేరిన సునీత

>> జామున 3.27 గంటలకు ఫ్లోరిడా తీరానికి చేరువలో సముద్రజలాల్లో దిగింది. గంటకు 17 వేల మైళ్ల వేగంతో భూమివైపుగా ప్రయాణించిన ఈ డ్రాగన్ క్యాప్సుల్‌క్రమంగా తన వేగాన్ని తగ్గించుకుంటూ వచ్చింది. చివరినిమిషంలో గంటకు 116 మైళ్లకు చేరాక పారాచూట్లు తెరుచుకున్నాయి. నాలుగు పారాచూట్లసాయంతో వేగాన్ని మరింత తగ్గించుకుని క్యాప్సుల్ సురక్షితంగా సముద్ర జలాల్లో దిగింది. తర్వాత నాసా సిబ్బంది ఒక ప్రత్యేక పడవలో అక్కడికి చేరుకుని యంత్రాలసాయంతో ఒక నౌకపైకి తీసుకువచ్చి ఒడ్డుకు చేర్చారు. అనంతరం వ్యోమగాములను హూస్టన్‌లోని జాన్సన్‌స్పేస్‌సెంటర్‌కు తరలించారు. అక్కడే వారికి వైద్యపరీక్షలునిర్వహిస్తున్నారు. సుమారు తొమ్మిదినెలలపాటు జీరోగ్రావిటీలో గడిపిన ఈ వ్యోమగాములు ఇపుడు ఇక్కడ భూగురత్వాకర్షణశక్తికి తిరిగి సర్దుబాటు అయ్యేలా నిపుణులు వారికి తోడ్పాటు అందించనున్నారు. కేవలం 8 రోజులు యాత్రకోసం గత ఏడాదిజూన్5న ఐఎస్ఎస్‌కు వెళ్లిన సునీత విల్మోర్‌లు ఏకంగా 286 రోజులు అక్కడే గడపాల్సివచ్చింది. బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో వెళ్లిన సునీత విలియమ్స్ విల్‌మోర్‌లు స్టార్‌షిప్‌లో హీలియం లీకేజి కారణంగా సాంకేతికసమస్యలు తలెత్తాయి. దీనితో వ్యోమగాములు లేకుండానే స్టార్‌లైనర్‌బూమిని చేరింది. దీనితో వీరిద్దరూ 9 నెలలు అంతరిక్షకేంద్రంలోనే గడిపారు.

## ఒక్కోసీటుకు రూ.476 కోట్లు

### ఎలాన్‌మస్క్ స్పేస్‌ఎక్స్ క్యాప్సూల్ ఛార్జీలు

**వాషింగ్టన్, మార్చి 19:** అంతర్జాతీయ స్పేస్‌స్టేషన్‌నుంచి సురక్షితంగా నలుగురు వ్యోమగాములను తీసుకువచ్చిన ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ డ్రాగన్ వ్యోమనౌకలో ఒక్కోసీటుకు భారీ ఛార్జిలు వసూలుచేసింది. సునీత విలియమ్స్, బుచ్‌విల్మోర్‌తో పాటు మరో ఇద్దరు వ్యోమగాములపై అమెరికా ప్రభుత్వం ఒక్కొక్కరిపైనా సగటున 55 మిలియన్ డాలర్లు వసూలుచేసింది. అంటే భారతీయ కరెన్సీలో అక్షరాలా రూ.476 కోట్లు. ఎలాన్‌మస్క్ కంపెనీ దీన్నిబట్టి ఎంత సంపాదిస్తుందో అర్థంచేసుకోవచ్చు. కానీ ఈ ధరను కమర్షియల్‌క్రూ ప్రోగ్రామ్‌కింద స్పేస్ఎ క్స్, నాసామధ్య ఒప్పందంచేసుకుంది. నాసా 2014లో కమర్షియల్‌క్రూ ప్రోగ్రామ్‌కింద స్పేస్‌ఎక్స్‌కు 2.6 బిలియన్ డాలర్లకు ఒప్పందంచేసుకుంది. ఒక్కోమిషన్ సగటు ఖర్చు 400 మిలియన్ డాలర్లు. ప్రస్తుతం ఈఖర్చు భారీగా తగ్గింది. స్పేస్ ఎక్స్ రాకెట్ సాంకేతికతను మెరుగుపరుచుకుంది.

2019లో నాసా ఇన్‌స్పెక్టర్‌జనరల్ నివేదికప్రకారం ఒక్కో సీటుకు రూ.476 కోట్లు ఖర్చుగా పేర్కొంది. అయితే స్పేస్‌ఎక్స్ చాలా తక్కువ ఛార్జీలనే వసూలుచేస్తోంది. బోయింగ్‌స్టార్‌లైనర్ ఒక్కోసీటుకు 90 మిలియన్ డాలర్లు వసూలుచేస్తుంది. స్పేస్‌ఎక్స్‌డ్రాగన్ కాప్సుల్ నిర్మించినప్పటి నుంచి ఇప్పటికి 46సార్లు ప్రయోగించింది. డ్రాగన్‌క్రూ క్యాప్సుల్ ఐఎస్ఎస్‌కు 42సార్లు ప్రయాణించింది. క్రూలో ఏడుగురు వ్యోమగాముల సీట్లు ఉంటాయి. ప్రపంచంలోనే ఇది తొలి ప్రైవేటు స్పేస్ నౌక. వ్యోమగాములతోపాటు సరుకులను కూడా ఐఎస్ఎస్‌కు తీసుకెళుతుంది. మామూలుగా అయితే ఇద్దరునుంచి గరిష్టంగా నలుగురు వెళతారు. అత్యవసర పరిస్థితుల్లో ఏడుగురు వ్యోమగాములను కూడా తీసుకెళుతుంది.

## అసలు బాధ్యులెవరు?

>> ఎక్కడా కూడా లోటుపాట్లకు అవకాశం లేకుండా పలువురు ఉన్నతాధికారులను, ఇప్పుడు ఘటనకు కారణమైన బాధ్యుల్ని విచారణ చేయనున్నారు. తిరుపతి కలెక్టరేట్‌లోని ప్రత్యేక ఛాంబర్‌లో జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఎదుట బందోబస్తు పోలీసులు, విజిలెన్స్, రెవెన్యూ ఉద్యోగులు హాజరై తమకు తెలిసిన విషయాలను తెలియజేయనున్నారు. నేడు టిటిడి అధికారులను, కొందరు సిఐలను విచారణకు పిలిచి పలు ప్రశ్నలు సంధించి సమాదానాలు రాబట్టనున్నారు. ఈ వివరాలతో లోపాలు, తప్పిదాలు, నిర్లక్ష్యం ఎవరిది,ఎందుకు, ఎలా అనేది నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తారు. ఆ తరువాత ఈ ఘటనలో కొందరు సిఐలు, ఎస్ఐలు, పోలీసులపై ఇప్పుడు రానున్న రోజుల్లో వేటుపడనుందనేది ఆందోళన కలిగిస్తోంది. తిరుమలలో ఇప్పటికే కమిషన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి క్యాలైన్లు నిర్వహణ, కంపార్టుమెంట్లులో భక్తులను వదలిపెట్టే విధానం స్వయంగా గమనించారు. కొండపై భక్తుల భద్రతకు తీసుకుంటున్న విధానం తిరుపతిలో ఎందుకు అమలుచేయలేకపోయారనేది ఇప్పుడు తప్పిదాలకు ,నిర్లక్ష్యం తేటతెల్లమవుతోంది.

# ద్రవ్య మినిమయ బిల్లు ప్రవేశపెట్టడంపై
# మండలి ప్రతిపక్ష నేత అభ్యంతరం

**సచివాలయం,మార్చి 19,ప్రభాతవార్త :** శాసనసభలో ఆమోదం పొందినప్పటికీ ముందస్తు సమాచారం లేకుండా ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టడం పై మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తంచేశారు.బుధవారం శాసనమండలి చైర్మన్ కె.మోషేన్‌రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రశ్నోత్తరాల కార్యక్రమం ముగిసిన అనంతరం శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ బిల్లును ప్రవేశపెట్టారు.ఈ విషయంపై చైర్మన్ ఆమోదించాలి ్ందిగా సభకు తెలపడంతో మండలి ప్రతిపక్ష నేత బొత్స అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈరోజు బిజినెస్‌లో ఈ బిల్లు వ్యవహారం లేనప్పటికీ అత్యవసరంగా బిల్లును ప్రవేశపెట్టడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.అవసరమైతే రేపు బిల్లును సభలో ప్రవేశపెట్టుకోవచ్చని ఈ రోజు అజెండాలో ఉన్న అంశాలపై మాత్రమే చర్చించాలని సూచించారు.ఈ విషయంపై ఆర్థికశాఖమంత్రి కేశవ్‌మాట్లాడుతూ ప్రతిపక్షనేత వ్యవహారం సభను డిక్టేట్ చేసేలా ఉందని బిల్లులు ఏది ప్రవేశపెట్టాలనేది చైర్మన్‌కే ఉంటుందని తెలిపారు.దీనిపై మండల చైర్మన్ మాట్లాడుతూ బిఎస్సీలో చర్చించిన రోజే 19వ తేది ద్రవ్య మినిమయ బిల్లు ఆమోదానికి సభకు పంపనున్నట్లు అజెండాలో ఉందన్నారు.అందువల్ల సూచనలు మాత్రమే చేయాలని బిల్లును ప్రవేశపెట్టే వ్యవహారంలో అభ్యంతరం తెలపటం సరికాదని సూచించారు.సీనియర్ సభ్యులు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ ఈబిల్లు ఆమోదించడం ప్రతి ఒక్క సభ్యుని బాద్యతని లేదంటే జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి ఉండదని బిల్లు వ్యవహారంలో రాజకీయం సరికాదని ద్రవ్య మినిమయ బిల్లు శాసనసభలో ఆమోదం పొందిన తర్వాత పెద్దల సభకు వస్తుందని ఉదయం శాసనసభలో ఆమోదించబడిన అనంతరం మధ్యాహ్నం మండలికి బిల్లు పంపటం సరైందేనని ఈ బిల్లుపై సభలో చర్చించడం గతంలో కూడా ఎప్పుడు జరగలేదని ఇది సాంప్రదాయం కాదని కూడా అన్నారు.దీనిపై ప్రతిపక్ష నేత అభ్యంతరం వ్యక్తంచేయడం సమంజసం కాదని ఇది కావాలని రాజకీయం చేయడమేనని తెలిపారు.దీంతో ప్రతిపక్ష నేత సత్యనారాయణ మాటా ్లడుతూ కనీసం బిల్లుపై చర్చించే అవకాశం కూడా లేకుండా బిల్లును ఆమోదించుకునే సంస్కృతికి మేము వ్యతిరేకంగా ఉన్నామని అందుకే సభ నుండి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించి సభ్యులు వెళ్లిపోయారు అనంతరం చైర్మన్ ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన బిల్లును అలాంటి అభ్యంతరం లేనందున ఆమోదిస్తున్నట్లు తెలిపి సభను రేపటికి వాయిదా వేశారు.

## ఎస్ఐపై సస్పెన్షన్ వేటు

>> వేల రూపాయలు ఎస్ఐ లంచంగా తీసుకున్నాడు. ఈ వ్యవహారం బయ టికి పొక్కడం, తాకట్టు పెట్టుకున్న వ్యక్తి ఫోన్ నుండి ఎస్ఐ ఫోన్‌కు ఫోన్‌పే ద్వారా డబ్బులు రావడంతో ఈ విషయం పెద్దది అవుతుందని భావించిన ఎస్ఐ వారికి వారి నుండి తీసుకున్న డబ్బును తిరిగి చెల్లించి వేసినట్లు తెలిసింది. గత ప్రభుత్వంలో పెద్దల అండతో ప్రత్యర్థి పార్టీలకు చెందిన నేతలపై ఇక్కడ విధులు నిర్వర్తించిన ఎస్ఐ ఏకపక్షంగా కేసులు నమోదు చేయడంతో ప్రస్తుతం ఈ కేసులు తప్పుడు కేసులని పోలీసు ఉన్నత అధికారులకు ఫిర్యాదులు వెళ్ళడంతో ఈ వ్యవహారాలపై విచారించిన విచారణ అధికారులు నిజాలు నిగ్గుతేలడంతో ఎస్ఐ నరసింహులుపై సస్పెన్షన్ వేటు వేశారు.

## రాజీనామా

>> ఇన్చార్జిగా విడదల మాజీ మంత్రి రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. రజనీని వైఎస్సార్సీ ఇంచార్జిగా నియమించిన నాటినుంచి రాజశేఖర్ వైఎస్సార్సీకి దూరంగా ఉంటున్నారు. మర్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నారని తెలిసిన వెంటనే వైఎస్సార్సీ నేతలు లాబీలో ఆయనతో మాట్లాడేందుకు ప్రయత్నించారు. తానునిర్ణయం తీసుకున్నానని రాజశేఖర్ తేల్చి చెప్పారు. వైఎస్సార్సీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు మర్రి తెలిపారు. ఇప్పటివరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైఎస్సార్సీకి రాజీనామా చేసారు. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ ఇప్పటికే రాజీనామా చేయగా మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైఎస్సార్సీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య5కు పెరిగింది. మర్రి రాజశేఖర్ బాటలో మరికొందరు వైఎస్సార్సీ ఎమ్మెల్సీలు ఉన్నట్లు తెలుస్తోంది. నెక్స్ట్ ఎవరంటూ మండలి లాబీలో విస్తృత చర్చ జరుగుతోంది.

### వారం - వర్జ్యం

తేది : 20-03-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి రా.2.47
అనూరాధ రా.11.31
వర్జ్యం తె.5.38-7.23
దు.ఉ.10.23-11.11, 2) మ.3.13-4.01
శుభసమయం : ఉ.8.00-8.40, సా.6.00-6.35
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన సమర్థవంతంగా ఎదురుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కర్కాటకం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమై ఊరట చెందుతారు. నూతన వస్తు, వస్త్రా కొనుగోలు.

**సింహం:** నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ఆర్థిక లావాదేవీలు ఆశాజనకంగా వుంటాయి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ధనవ్యయం పెరుగుతాయి.

**తుల :** దూరప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. వస్తు లాభాలు పొందుతారు.

**వృశ్చికం**ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. శ్రమకు తగిన ఫలితం అనుమానమే.

**ధనుస్సు:** అనుకోని ఖర్చులు ఎదురైన పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**మకరం:** కీలక నిర్ణయాలలో జాప్యం జరిగిన నిదానంగా తీసుకుంటారు. సోదరుల నుండి సాయం అందుతుంది.

**కుంభం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. రుణబాధలు తీరి ఊరట చెందుతారు.

**మీనం:**వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లాలో మరో లైంగిక ఘోరకలి చోటు చేసుకుంది. కొంతమంది యువకులు ఓ బాలికను నమ్మించి వరుసగా నాలుగు రోజులు సామూహిక అత్యాచారానికి పాల్పడారు. బంధువుల ఇంటికి వచ్చి ఒంటరిగా బయటకు వచ్చిన ఒక బాలికపై ఏడుగురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు.దాదాపు నాలుగు రోజులపాటు ఆమెను నిర్బంధించి, అఘాయిత్యానికి పాల్పడిన తర్వాత తీసుకొచ్చి నడిరోడ్డుపై వదిలేశారు. ఈ దారుణం కృష్ణా జిల్లా గన్నవరం మండలంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఈ నెల 9న ఎన్టీఆర్ జిల్లాకు చెందిన బాలిక (14) పక్కింటి మహిళతో కలిసి కృష్ణా జిల్లాకు వచ్చింది. ఈ నెల 13న అక్కడ ఒక వివాదం తలెత్తడంతో మనస్తాపానికి గురైన ఆ బాలిక ఇంటి నుంచి బయటకు వచ్చేసింది.

ఊరి చివరికి వెళ్లిన బాలికను స్థానికంగా మద్యం సేవిస్తున్న ఓ బాలుడు (15), రజాక్ అనే మరో యువకుడు గమనించి వివరాలు అడిగారు. బాలిక స్వగ్రామానికి పంపిస్తామంటూ నమ్మించి బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత జితేంద్ర, హర్షవర్ధన్ (సిద్ధూ) అనే మరో ఇద్దరి యువకులకు బాలికను అప్పగించగా వారిద్దరూ అత్యాచారానికి పాల్పడి అనిల్ కుమార్‌కు అనే యువకుడికి అప్పగించాడు. అతను బాలికను తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. అనంతరం నిందితులు బాలికను ఆటోలో సోమవారం రాత్రి మాచవరం పరిసరాల్లో దింపి వెళ్లారు.

గమనించిన ఓ ఆటో డ్రైవర్ బాలికను ఎక్కడకు వెళ్లాలనగా విజయవాడ అని చెప్పడంతో అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లాడు. అప్పటికే బాలిక అదృశ్యంపై సమాచారం ఉన్న పోలీసులు ఆత్కూరు స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుల వివరాలు తీసిన పోలీసులు కనుక్కున్నారు. బాలిక నుంచి వివరాలు సేకరించిన పోలీసులు వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితులు ఆ బాలికను ఈ నెల 13వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు ఎక్కడెక్కడికి తీసుకెళ్లారు అనే ఇతర వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. యువకులు బాలికను ఉంచిన ప్రదేశాలను జిల్లా ఎస్పీ గంగాధరరావుతో పాటు పోలీసు ఉన్నతాధికారులు పరిశీలించారు. కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ల్యాబ్ నుంచి మాలిక్యూల్ చోరీ

>> మరోవైపు రెవెన్యూ యంత్రాంగం తీవ్రంగా మాలిక్యూల్ దొంగిలించిన వారి కోసం గాలిస్తున్నారు. దేశంలో మొదటిసారిగా ఇటువంటి మాలిక్యూల్‌ను కనిపెట్టిన రెడ్డీస్‌నుంచి ఈ పౌడర్ మాయమైందంటే దీని వెనుక ఖచ్చితంగా జాతీయ లేదా అంతర్జాతీయ కుట్ర ఉంటుందనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. రెడ్డీస్ ల్యాబొరేటరీస్ నుంచి మాలిక్యూల్‌ను దొంగిలించిన వ్యక్తికి ఇది ఎంత విలువైనదో తెలియకపోవచ్చునని కేవలం డబ్బు కోసం, వేరేవారికి లబ్ధి చేకూర్చడం కోసం ఈ పని చేసుంటారని భావిస్తున్నారు. స్థానిక పోలీసులు పదిరోజులుగా దీని జాడ కనిపెట్టలేకపోతున్నారు. రూ.8కోట్లు విలువ చేసే మాలిక్యూల్ మార్కెట్‌లో దొరికే ఖైనీ ప్యాకెట్ సైజ్‌లో ఉంటుంది. దొంగలించబడ్డ మాలిక్యూల్ ఇప్పటికే రాష్ట్రం లేదా దేశం దాటేసి ఉంటుందని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆస్ట్రేలియా, సౌత్‌ఆఫ్రికా వంటి దేశాల్లో టైప్-2 మధుమేహం ఉన్నవారికి సైమాగ్లుడైట్ ఇంజక్షన్ లేదా మాత్రలు అందుబాటులో ఉన్నాయి. అయితే దీన్ని మన దేశంలో డెవలప్ చేయాలని అనేక ఫార్మా కంపెనీలు ప్రయత్నించి విఫలమయ్యాయి. రెడ్డీస్ ల్యాబొరేటరీస్‌లో ఉన్న అధునాతన పరిజ్ఞానం, టెక్నాలజీ వల్ల ఈ బయోసిమిలర్ మెడిసిన్‌లో ప్రయోగాన్ని విజయవంతం చేశారు. ఈ మందు మార్కెట్‌లో అందుబాటులోకి వస్తే మధుమేహం వల్ల దెబ్బతిన్న గ్రంథులు, టిష్యూష్‌ను రిపేర్ చేసే అవకాశం ఉంటుంది. ఇంతవరకు మార్కెట్‌లో ఉన్న మధుమేహపు మందులు ఒంట్లో షుగర్ లెవెల్స్‌ను తగ్గించడానికి మినహా దీనివలన పాడైన టిష్యూలను, బలహీనపడిన గుండె, కిడ్నీ వంటి ఆర్గాన్స్‌ను మెరుగుపర్చడానికి ఉపయోగపడవు. కాని ఇప్పుడు డాక్టర్ రెడ్డీస్ తయారుచేసిన ఈ మాలిక్యూల్ పెప్‌టైడ్ తరహాకు చెందినది. ఇది ప్రస్తుతం పౌడర్ రూపంలో ఉంది. ఖైనీ ప్యాకెట్ పరిమాణంలో ఉన్న ఈ పౌడర్ మార్కెట్‌లో దాదాపు రూ.8కోట్లు విలువ చేస్తుందని అంచనా. అంతకుమించి ఇది టాబ్లెట్ లేదా ఇంక్షన్ రూపంలో ఎంతోమందికి ఉపయోగపడుతోంది.

డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ సొంత ఫార్ములా తయారు చేయడం కోసం కొన్ని కోట్ల రూపాయలను వెచ్చించింది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య దీన్ని ఉంచినా దొంగిలించగలిగారంటే ఇది ఖచ్చితంగా ఇంటిదొంగ పనే అయి ఉంటుందని అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. దీన్ని దాచిన లాకర్‌ను బయోమెట్రిక్, సిసి కెమెరాలు, డబుల్ అండ్ లాక్ ఉన్నప్పటికీ ఈ ఫార్ములా దొంగలించబడిందంటే దీనిలో పెద్దస్థాయి కుట్రే ఉందన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ప్రైవేటుగా దేశంలో అనేక ల్యాబొరేటరీస్‌లు నడుస్తున్నాయి. డాక్టర్ రెడ్డీస్ లాంటి సంస్థలతో పాటు అనేక ఫార్మా కంపెనీలు తయారుచేసిన పార్ములాను టాబ్లెట్ గానో, ఇంజక్షన్ సీసాల్లోను నింపి ఇవ్వడానికి ఇవి పని చేస్తుంటాయి.

ఇప్పుడు ఈ ఫార్ములాకు సంబంధించిన మొత్తం రికార్డును తానే తయారు చేశానని ఈ పెప్‌టైడ్ మాలిక్యూలిలో ఏది ఎంత కలిపితే మెడిసిన్ అవుతుందో తెలిసిన వ్యక్తి దీని బయటకు దాటించి ఉంటారని భావిస్తున్నారు. గత కొద్ది రోజులుగా జెఆర్‌పురం పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం మాలిక్యూల్‌ను దొంగించిన వ్యక్తికి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతోంది.

# కొనసాగుతున్న ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిల ఆటలపోటీలు



పోటీల్లో విజయ సూచన చేస్తున్న మహిళా ఎమ్మెల్యేలు

**విజయవాడ,మార్చి19,ప్రభతవార్తప్రతినిధి:** ఎపి ఎంఎల్ఎలు,ఎంఎల్‌సీల ఆటలపోటీలు మంగళవారం రెండవరోజు కొనసాగాయి.విజయవాడ ఇందిరా గాంధీ క్రీడా మైదానం, దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరుగుతున్నాయి.అధికారిక కార్యక్రమాలు, సమావేశాలు, పర్యటనలు, పార్టీ నేతలు, కార్యకర్తలతో తీరిక లేకుండా గడిపే ప్రజాప్రతినిధులు 20, 30 ఏళ్ల వెనక్కి వెళ్లి క్రీడా పోటీల్లో హుషారుగా పాల్గొన్నారు. రెండోరోజు ప్రారంభమైన క్రీడా పోటీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రెట్టింపు ఉత్సాహంతో ఆడారు. ఈ ఆహ్లాద వాతావరణానికి విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం వేదికైంది. సభ్యులకు బ్యాడ్మింటన్, త్రోబాల్, క్యారమ్స్, టెన్నికాయిట్, షాట్‌పుట్, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, టెన్నిస్, టగ్ ఆఫ్ వార్, పరుగుపందెం పోటీలు నిర్వహించారు. మొదటగా పరుగుపందెం నిర్వహించారు. ఈ పోటీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చిన్నారుల వలే పరుగులు తీశారు. సభాపతి అయ్యన్నపాత్రుడు కామెంటేటర్ అవతారమెత్తి అందర్నీ ఆటపట్టించారు. వంద కిలోల బరువున్న ప్రజాప్రతినిధుల రన్నింగ్ రేస్‌లో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ విజేతగా నిలిచారు. అనంతరం షాట్‌పుట్ పోటీలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నువ్వా నేనా అంటూ పోటీపడ్డారు. క్రికెట్ పోటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు టీంతో స్పీకర్ అయ్యన్న జట్టు తలపడింది.ఇక మీడియా,శాసనసభ్యుల నడుమ స్నేహపూర్వకంగా క్రికెట్ మ్యాచ్ జరిగింది.వంద మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్, షటిల్ బ్యాడ్మింటెన్, టెన్నీ కాయిట్ తదితర పోటీలు జరిగాయి. ఈ క్రీడా పోటీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు సవిత, అనిత తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. .. మంత్రి సవిత స్టేడియంలో ఉత్సాహంగా కలియ తిరుగుతూ క్రీడా పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులను ఉత్తేజపరిచారు. మంత్రి సవిత కూడా షటిల్ బ్యాడ్మింటెన్, టెన్నీ కాయిట్, మ్యూజిక్ చైర్ లో పాల్గొని సత్తా చాటారు.షటిల్ బ్యాడ్మింటెన్ మిక్సడ్ డబుల్స్ ఫైనల్స్ లో ఎమ్మెల్యేలు అఖిలప్రియ, జయనాగేశ్వరరెడ్డి జోడితో మంత్రి టీజీ భరత్ తో కలిసి మంత్రి సవిత బరిలోకి దిగారు. అద్భుతమైన షాట్ లు, వ్యాలీలతో ఫైనల్స్ లో మంత్రి సవిత టీమ్ విజయం సాధించి విన్నర్ గా నిలిచింది. .. మహిళా సింగిల్స్ లో జరిగిన షటిల్ బ్యాడ్మింటెన్ లో కూడా మంత్రి సవిత అద్భుతమైన విజయం సాధించారు. ప్రత్యర్థి, ఎమ్మెల్యే పల్లె సింధూరెడ్డిపై మంత్రి సవిత విజయం సాధించి, మహిళా సింగిల్స్ లో విన్నర్ గా నిలిచారు. మ్యూజికల్ చైర్స్ క్రీడలోనూ మంత్రి సవిత సత్తా చాటారు. ఈ పోటీలో రన్నరప్ నిలిచారు. టెన్నీకాయిట్ లోనూ మంత్రి సవిత అద్భుతమైన ప్రతిభ చాటారు.

20-03Pg3exHMNWJQERLC.qxd:20-03Pg3exHMNWJQERLC.qxd 01/01/01 8:42 AM Page 1



## హెల్మెట్ ధరించకుంటే రూ.1000 జరిమానా: హోంమంత్రి అనిత

**విజయవాడ మార్చి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వాహన చోదకులకు శిరస్త్రాణం అమలు జరిమానాలపై ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఆసక్తికర చర్చ జరిగింది. హెల్మెట్లు లేనివారి నుంచి రూ.1000 జరిమానా వసూలు చేయడం పట్ల ప్రజల్లో అసంతృప్తి ఉందని తెలుగుదేశం పార్టీ సభ్యులు తెలిపారు. దీనిపై హోంమంత్రి అనిత సమాధానమిచ్చారు. 2020 లో కేంద్రం చేసిన చట్టం సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారమే రాష్ట్రంలో జరిమానా వసూలు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొన్నిచోట్ల మాత్రమే ప్రయోగాత్మకంగా దీన్ని అమలు చేస్తున్నట్టు చెప్పారు. ప్రజల ప్రాణాలు కాపాడాలన్నదే ప్రభుత్వం పోలీసుల ఉద్దేశమని అనిత స్పష్టం చేశారు. చట్టపరంగా కఠినంగా వ్యవహరించకుంటే రోడ్డు ప్రమాదాలను ఏ విధంగా అరికట్టగలమన్నారు.

## దేవరతిప్ప ప్రాంతంలో అక్రమంగా ఖనిజం తవ్వకాలు

**- రెండు జెసిబిలను పట్టుకున్న అధికారులు**



**సైదాపురం, (నెల్లూరు) మార్చి 19, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలో మైనింగ్ మాఫియా రెచ్చిపోతూ ఎక్కడపడితే అక్కడ ప్రభుత్వ భూముల్లో యధేచ్ఛగా తెల్లరాయి తవ్వకాలు, ఖనిజం రవాణా నిర్వహిస్తున్నారు. వీళ్ళని అడిగే వారు ఆపేవారు లేకపోవడంతో సాక్షాత్తు రెవెన్యూ కార్యాలయం కూతవేటు దూరంలో ఉన్న దేవరతిప్ప ప్రాంతంలో అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో దేవరతిప్ప ప్రాంతంలో మంగళవారం రాత్రి కొంత మంది వ్యక్తులు జేసీబీలతో తెల్లరాయి వెలికితీస్తుండగా బుధవారం తెల్లవారుజామున రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి రెండు జేసీబీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై కాంతికుమార్ మాట్లాడుతూ దేవరతిప్ప ప్రాంతంలో కొంత మంది వ్యక్తులు ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో జేసీబీ సహాయంతో అక్రమంగా ఖనిజం వెలికి తీస్తున్నారన్న సమాచారం రావడంతో రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగిందని, ఈ దాడుల్లో రెండు జేసీబీలను పట్టుకుని, తురక రాముతో పాటు మరో ఐదు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. అదుపులోకి తీసుకున్న ముద్దాయిలపై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మండలంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగాతెల్లరాయి తవ్వకాలు, ఖనిజ రవాణా నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## సిఎం పర్యటన వేళ భద్రతపై తిరుపతి ఎస్పీ తనిఖీలు

**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కుటుంబంతో కలిసి నేడు తిరుమలకు రానుండటంతో భద్రతపరంగా చర్యలు తీసుకుంటున్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఎవరికి కేటాయించిన చోట్ల జాగరూకతతో వ్యవహరించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. తిరుమల,తిరుపతిలో ముఖ్యమంత్రి భద్రత, బసచేసే చోట్ల ,ఆలయం వద్ద భద్రత విషయాలపై బుధవారం సాయంత్రం తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తనిఖీలు చేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, విఎస్ఓ అల్లంసురేంద్రతో కలసి పలు సూచనలు చేశారు.

## విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల సిఎంపి కోసం కేంద్రం

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల సీఎంపీ కోసం కేంద్రం బుధవారం నిధులు మంజూరు చేసింది. ఈ రెండు మెట్రో ప్రాజెక్టులకు ఇచ్చిన మొబిలిటీ ప్లాన్ గడువు ఐదేళ్లు దాటి పోయింది. ఈ నేపథ్యంలో తిరిగి మరోసారి ఈ ప్లాన్ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సెంట్రల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం కోరింది.

కేంద్రం సూచనలతో సీఎంపీ కోసం కన్సల్టెన్సీ సంస్థను టెండర్ల ద్వారా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎంపిక చేసింది.

ఈ రెండు నగరాల్లో సమగ్ర మొబిలిటీ ప్లాన్ రూప కల్పన కోసం సిస్ట్ర ఎంవీఏ సంస్థను ఎంపిక చేసింది. విశాఖపట్నంలో రూ. 84.47 లక్షలు, విజయవాడలో రూ. 81.68 లక్షలతో ప్లాన్‌ను సంస్థ రూపొందించనుంది. ఆయా పనుల కోసం ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు సెంట్రల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం నిధులు మంజూరు చేసింది.

# పాఠశాలకు తాళం



**- బిల్డింగ్‌కు బకాయిలు చెల్లించని యాజమాన్యం**
**- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు**

**కోవూరు, (నెల్లూరు)మార్చి 19 ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ప్రముఖంగా పేరుగాంచిన శ్రీ చైతన్య విద్యా సంస్థలకు సంబంధించి కోవూరులో ఉన్న శ్రీ చైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు బుధవారం బిల్డింగ్ యజమాని తనకు రూ. రూ. 36 లక్షల బకాయిలు ఉన్నాయనే నేపథ్యంలో దీనిని దృష్టిలో పెట్టుకుని పాఠశాలకు తాళం వేశారు. దీంతో బుధవారం పాఠశాలకు వచ్చిన చిన్నారులు ఇంటికి పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రస్థాయిలో ఆందోళన చెందుతున్నారు. తమ దగ్గర క్రమం తప్పకుండా ఫీజులు తీసుకుంటున్న యాజమాన్యం బిల్డింగ్ యజమానికి ఎందుకు నిధులు చెల్లించడం లేదో తమకు అర్థం కావడం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. బుధవారం పాఠశాలకు తాళం వేసే సమయంలో ఆ ప్రాంతంలో ప్రిన్సిపాల్ గానీ, డీన్ కానీ లేకపోవడం గమనార్హం. ఈ పాఠశాల ఉద్యోగులు మాత్రం తల్లిదండ్రులకు ఆడిటింగ్ జరుగుతుంది.. దీంతో ఈ రోజు పాఠశాలకు సెలవు ఇచ్చామని చెప్పడం కొసమెరుపు.. గత రెండు సంవత్సరాలుగా శ్రీ చైతన్య యాజమాన్యంకు చెబుతున్నా వారు మాత్రం రెంట్ విషయంలో జాప్యం చేస్తున్నారని బిల్డింగ్ యజమాని వినీత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ. 36 లక్షల మేర ఈ రెంట్‌కు సంబంధించి బకాయిలు రావాల్సి ఉందని, విధి లేని పరిస్థితిలో మాత్రమే తాళాలు వేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ పాఠశాల ప్రాంతానికి చేరుకుని అక్కడ నుంచి శ్రీ చైతన్య ఉద్యోగులతో మాట్లాడారు. ఎన్ని సార్లు ఫోన్ చేసినా ప్రిన్సిపాల్ గానీ, డీన్ గానీ సకాలంలో అందుబాటులోకి రాకపోవడం గమనార్హం. తొలిసారిగా ఒక ప్రముఖ గుర్తింపు పొందిన ఈ పాఠశాలకు బిల్డింగ్ యాజమాని తాళాలు వేసిన సంఘటన కోవూరు పరిసరాల్లో దావాణంలా వ్యాపించింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తాము వేలకు వేలు ఫీజులు చెల్లించామని, తాళాలు వేస్తే తమ పరిస్థితి ఏమిటని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న సమయంలో ఈ పరిస్థితి జరగడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అసలు పాఠశాల తెరుస్తారా లేదా అనే డోలాయమానంలో కూడా తల్లిదండ్రులు ఉండడం గమనార్హం.

# హత్య సినిమా పై ఎస్పీకి ఫిర్యాదు

## ప్రాణ హాని ఉంది, రక్షణ కల్పించండి

## వివేకా హత్య కేసులో ఏ2 వై సునీల్ యాదవ్

**పులివెందుల,మార్చి19,ప్రభాతవార్త :** తన కుటుంబం గురించి వక్రీకరిస్తూ " హత్య" సినీమా తీశారని, వెంటనే ఆ సినీమాను నిలుపుదల చేయాలని, తనకు ప్రాణహాని వుందని రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ను కలసి విజ్ఞప్తి చేసినట్లు మాజీమంత్రి వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఏ 2 గా వున్న వై సునీల్ యాదవ్ తెలిపారు.బుధవారం సునీల్ యాదవ్ జిల్లా ఎస్పీని కలిశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "హత్య " సినీమాలో నా పైన , నా తల్లి పైన వారు కావాల్సిన విధంగా చిత్రీకరించు కున్నారని ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి ఆ సినీమాను ఆపివేయాలని కోరామన్నారు. హత్య చేసింది నలుగురే అంటున్నారని, నలుగురే అయినప్పుడు అది నిజం అయినప్పుడు 8 మంది అని ఫేస్ బుక్, వాట్సాప్ లలో ఎందుకు పెడుతున్నారు నలుగురే అని వ్రాసుకోవచ్చు కదా అన్నారు. హత్య చేసింది నలుగురే అని ఈ విధంగా చేస్తే మేము సొసైటీలో ఎలా తిరగాలన్నారు. 39 నెలలు జైలులో వుండి బయటకు వచ్చి ఈ విధంగా నరకం అనుభవిస్తుంటే తమ మనోభావాలు దెబ్బతీసే విధంగా తిరిగి హత్య సినిమా చిత్రీకరించడం సరికాదన్నారు వివేకా హత్యకు సంబంధించి నాకు తెలిసిన విషయాలు ఎస్పీకి తెలిపామన్నారు. ఎస్పీ రెఫర్ చేస్తామని చేప్పార న్నారు. ప్రాణహాని వుందని రక్షణ కల్పించాలని కోరడంతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. తనకు గన్మెన్ సౌకర్యం లేదని, రెండు రోజుల క్రితం ఇంటి వద్ద పికెట్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కేసుకు సంబందించి తాను చేస్తున్న లీగల్ ఫైట్ కొందరికి నచ్చడం లేదన్నారు. అందరి లాగా సైలెంట్ గా కూర్చోలేన ని, నా లీగల్ ఫైట్ నేనే చేసుకుంటు అన్నారు. ఆ వ్యక్తుల పేర్లు ఎస్పీకి తెలిపామన్నారు. బయట వ్యక్తులు కొందరు తనను



ఎస్పీ ని కలవడానికి వెళ్తున్న సునీల్ యాదవ్

ఇబ్బంది పెడుతున్నారన్నారు. కొంత మంది వ్యక్తుల వల్ల తనకు ప్రాణహామీ వుందని, ఏమి జరిగినా వారే బాద్యులు అవుతారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కొందరు వ్యక్తుల మాటలు వినలేదని జైలులో ఇబ్బందులు పడ్డానన్నారు.ఎవరు నీకు ఇబ్బందులు పెట్టింది అని విలేకరులు ప్రశ్నించగా గత ప్రభుత్వంలో ఇబ్బంది పెట్టారన్నారు. నాలుగు సంవత్సరాలు జైలులో వున్నప్పుడు నోరు విప్పలేదని ఇప్పుడు నోరు విప్పడంతో కేసులో వున్న వారికి నచ్చడం లేదన్నారు. నేను బయటకు వచ్చి చెప్పడం సరికాదని అంటున్నారని కానీ చెప్పడం నేను కరెక్టే అని అనుకుంటు న్నానన్నారు. మాలాంటి సామాన్య కుటుంబాలు పెద్ద కేసులో ఇరుకున్నప్పుడు మా పోరాటం మేము చేసుకోవడం తప్పు లేదన్నారు. కేసు త్వరలో తేలుతుందన్నారు. మళ్ళీ విచారణ మొదలైంద న్నారు.న్యాయస్థాన పరిధిలో దీన్ని హత్య అంటరాని అన్నారు.ఇంకొకటి, మీ దగ్గర డబ్బు వుండవచ్చు, రేపు వుంటుందో లేదో తెలియదని, నేను బ్రతికి వుంటానో లేదో కూడా తెలియద న్నారు. నా గురించి ఏమైనా వ్రాసుకో వచ్చు కాని నా తల్లి పై వ్రాయడం సరికాదన్నారు. జైలులో బెదిరింపులు, బయట బెదిరింపులకు సంబంధించిన వివరాలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామని.

రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామ న్నారన్నారు. ఈ కేసు ముందే మీరే పసిగడుతారని విలేకరులను ఉద్దేశించి సునీల్ యాదవ్ అన్నారు.

మీ పరంగా చెప్పుకోలేక పోవచ్చన్నారు. ఈ కేసులో అప్రూవర్ షేక్ దస్తగిరి గురించి నేను మాట్లాడలేను, ఆయన న్యాయస్థానం పరిధిలో వున్న వ్యక్తి అన్నారు. తాను న్యాయ స్థాన బిక్షతో బయటకు వచ్చిన వ్యక్తి అని వారి గురించి నేను ఏమి మాట్లాడలేనన్నారు. ఈ కేసులో నేను బయటకు రాలేక నేను, నా ఫ్యామిలీ చాలా ఇబ్బంది పడ్డామన్నారు.

## విద్యా విధానాన్ని కాషాయీకరణ చేశారు :వైఎస్సార్సీఎమ్మెల్సీ

## ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి లోకేష్

**విజయవాడ మార్చి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పాఠశాలల హేతుబద్ధీకరణపై శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో త్రీవ స్థాయి చర్చ జరిగింది.అధికారపార్టీ,విపక్షాల నడుమ అనుహ్య వాగ్వాదం చోటు చేసుకుంది.కొత్త విద్యా విధానాన్ని కాషాయీకరణ చేశారంటూ వైకాపా ఎమ్మెల్సీ రవీంద్రబాబు ఆరోపించారు. సిలబస్‌ను భాజపా కాషాయీకరణ చేసిందన్నారు. హిందూ మతం, హిందూ దేవుళ్ల అంటూ పలు అంశాలు పెట్టారన్నారు. రవీంద్రబాబు ఆరోపణలపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరాధార ఆరోపణలు ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాషాయీకరణ ప్రకారం సిలబస్ మార్పు చేశారనడం సరికాదని పేర్కొన్నారు. అనవసర ఆరోపణలతో సభను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. విద్యలోకి రాజకీయాలు, మతాన్ని తీసుకొచ్చి వివాదా స్పదం చేయవద్దు . రాష్ట్రంలో 7-8 వేల స్కూళ్ల లో వన్ క్లాస్ వన్ టీచర్ విధానం తెస్తాం. హిందీ తప్పనిసరిగా నేర్చుకోవాలని కేంద్రం ఎక్క డా చెప్పలేదు. మాతృభాషను ప్రోత్స హించండి. కాపాడాలని కేంద్రం తెలిపింది అని లోకేశ్ చెప్పారు. వైకాపా సభ్యుడి మాటలు తప్పుగా ఉంటే వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొల గించాలని బొత్స సత్యనారాయణ కోరారు. దీన్ని మంత్రి లోకేశ్ స్వాగతించారు. వైకాపా తీరులో ప్రభుత్వ పాఠశాలల్లో 12 లక్షల మంది విద్యార్థుల సంఖ్య తగ్గిందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. సౌకర్యాలు లేక విద్యార్థులు ప్రైవేటు విద్యాసంస్థల్లో చేరారన్నారు. పాఠశాలల్లో సదుపాయాలపై శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధాన మిచ్చారు. గత ప్రభుత్వంలో ఐబీ రిపోర్టు కోసం రూ.5 కోట్లు ఖర్చు పెట్టారు. ఎక్కడ అమలు చేశారో చెప్పాలి. అప్పట్లో టోఫెల్‌కు రూ.60 కోట్లు ఖర్చు పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యా శాఖలో సంస్కరణలు చేపట్టాం. టీచర్ల రాజకీయ నాయకుల ప్రమేయం ఉండకూడదు. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్టును తీసుకొస్తున్నాం. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు మాత్రమే చెప్పాలన్నది మా విధానం. వారిపై యాప్‌ల భారాన్ని తగ్గించి అన్ని వివరాలతో ఒకే యాప్ తీసుకొస్తున్నాం.

## వ్యోమగామి సునీతా విలియమ్స్‌కి దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శుభాకాంక్షలు

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** భూమిపైకి విజయవంతంగా చేరిన సందర్భంగా నాసా ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్. బుచ్ విల్మోర్ అంతర్జాతీయ అంత రిక్ష కేంద్రం నుంచి భూమికి సురక్షితంగా తిరిగి చేరడం భారతీయులందరికీ గర్వ కారణమని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. వారి శుభాకాంక్ష లుతెలి పారు. దాదాపు 9 నెలల పాటు అంతరిక్షంలో గడిపిన వీరు, స్పేస్ ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా సురక్షితంగా భూమికి వచ్చారు .ఈ సందర్భంగా మీడియాతో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనా రాయణ రెడ్డి మాట్లాడుతూ: "సునీతా విలియ మ్స్ గారి అంకితభావం, శాస్త్రీయ పరిశోధనల్లో ఆమె అందించిన విశేష సేవలు విశేషమైనవి. భారత సంతతికి చెందిన వ్యోమగామిగా అంతరిక్ష అన్వే షణలో ఆమె చేసిన కృషి య ువ త కు ఆద ర్శం.

## 23న రాయలసీమ మాలల సింహగర్జన: మాలల జెపిసి

**తిరుపతి విద్య మార్చి 19 ప్రభాత వార్త** ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ ను వ్యతిరేకిస్తూ ఈనెల 23న తిరుపతి కేంద్రంగా నిర్వహిస్తున్న రాయలసీమ మాలల సింహగర్జనను రాయల సీమ లోని మాలలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని రాయలసీమ మాలల జేపీసీ గౌరవ అధ్యక్షులు అశోక రత్న,అధ్యక్షులు సుదర్శన్ పిలుపుని చ్చారు. స్థానిక బాలాజీ కాలనీలోని అంబేద్కర్ భవన్లో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పులేవన్న విడ్డూరంగా ఉందన్నారు. సమాజం లో వివక్షతను రూపు మాపేందుకు, అణగారిన, వెనుకబడిన వర్గాలను ఉన్నత వర్గాలకు సమానంగా తీసుకొచ్చి ,సమ సమాజ స్థాపన చేయాలని అంబేద్కర్ భావించార న్నారు .అందులో భాగం గానే రిజర్వేషన్లు తీసుకొచ్చారని గుర్తు చేశారు.ఈ రిజర్వేషన్లు ఎత్తేసేందుకు పాలకొల్లు కుట్ర పన్నుతున్నారని, ఐక్యంగా ఉన్న ఎస్సీలను మాల మాదిగల పేరుతో విడగొట్టి,ఎస్సీ వర్గీకరణ ముందుకు తెచ్చారని విమర్శిం చారు.ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పాటుచేసిన కమిషన్ 2011 జనాభా లెక్కలు ప్రతిపాదికన ముందుకెళ్లడం విడ్డూరంగా ఉంద న్నారు. వర్గీకరణ నిలుపుదల చేయాల ని కోరుతూ హలో మాల చలో తిరుపతి నినాదంతో ఈనెల 23వ తేదీన తిరుపతిలో రాయలసీమ మాల ల సింహగర్జనను నిర్వహిస్తు న్నామ న్నారు. తిరుపతి నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో సాయంత్రం మూడు గంటలకు జరిగే సభకు రాయలసీమ వ్యాప్తంగా ఉన్న మాలను అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# తిరుమల సమాచారం

## సిఎం పర్యటనకు ముందే అన్నప్రసాదం నాణ్యత తనిఖీలు

**- భక్తులను పలకరించి అభిప్రాయం సేకరించిన అదనపు ఇఒ చౌదరి**



**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసులవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా, శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాల నాణ్యతపై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆకస్మిక తనిఖీలు చేశారు. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబం అన్నప్రసాదానికి ఒకరోజు విరాళాలిచ్చి స్వయంగా భక్తులకు వడ్డించనున్న నేపథ్యంలో బుధవారం ఉదయం అదనపు ఇఒ చౌదరి అధికారులతో కలసి తనిఖీ చేపట్టారు. మాతృశ్రీతరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో రోజుకు లక్షమందినుండి 1.20లక్షలమంది వరకు భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు. గత కొద్దిరోజులుగా అదనంగా మసాలవడ కూడా భక్తులకు అందిస్తున్నారు. అన్నప్రసాదాల నాణ్యత,రుచి కూడా పెరగడంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఉదయం అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, డిప్యూటీ ఇఒ వేణుగోపాల్, విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్ర, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి జిఎల్ఎన్ శాస్త్రి, ఉద్యానవనవిభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులుతో కలసి అదనపు ఇఒ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో వంట గదులు, పాత్రలు, నిల్వ ఉన్న కూరగాయలు, భక్తులకు వడ్డించిన అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న వారితో స్వయంగా పలకరించి అభిప్రాయాలు సేకరించారు. అన్నప్రసాదం చాలా నాణ్యత, రుచికకరంగా ఉన్నాయని సంతృప్తి చెందారు. ముఖ్యమంత్రి కుటుంబం రేపు అన్నప్రసాదం భవనం రానుండటంతో తీసుకోవాల్సిన విషయాలు, భద్రత, ఏర్పాట్లుపై చౌదరి సూచనలు చేశారు.

## వేసవిసెలవులకు ముందే అలిపిరిలో బారులు తీరిన వాహనాలు

**- తనిఖీ కోసం చాలా సమయం నిరీక్షణ**

**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశం



నలుమూలల నుండి భక్తులు భారీగా తిరుమలకు వస్తుండటంతో తిరుపతి అలిపిరిలో తనిఖీలు ఆలస్యమవుతున్నాయి. తిరుమలకు ప్రవేశించడానికి ప్రధాన ప్రవేశద్వారమైన అలిపిరి తనిఖీకేంద్రం వద్ద వాహనాలు ఆగి నిశితంగా తనిఖీలు చేసిన తరువాత కొండపైకి అనుమతినిస్తారు. ఇక్కడ సొంత వాహనాల్లో, ట్యాక్సీల్లో చేరుకున్న భక్తులు తమ వాహనాలను ఆపి తనిఖీ చేసుకోవాలి. ఇలా సాధారణ రోజుల్లోకూడా అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు బారులుతీరుతున్నాయి . బుధవారం ఉదయం భారీగా కిలోమీటరుదూరం వరకు వాహనాలు ఆగిపోయాయి. మొత్తం 12 లేన్లద్వారా ఈ తనిఖీలు చేస్తున్నా తనిఖీ సిబ్బంది క్షుణ్ణంగా భక్తుల లగేజీలు,వాహనాలను పరిశీలించి పంపుతుండటంతో ఆలస్యమవుతోంది. రోజుకు సరాసరి 30వేల వరకు వాహనాలు తిరుమలకు వస్తున్నాయి. తెల్లవారుజామున 3గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు తిరుమల ఘాట్‌లో వాహనాలు అనుమతిస్తున్నారు. ఉదచం బయటిప్రాంతాలనుండి రైళ్ళలో, విమానాల్లో తిరుపతికి చేరుకుంటున్న భక్తులేగాక సొంత వాహనాల్లో తమతమ ప్రాంతాలనుండి వచ్చే భక్తులు కూడా ఉదయం వేళ అలిపిరికి చేరుకుంటారు.దీనివల్ల వాహనాలు సంఖ్య పెరిగిన బారులు తీరుతున్నాయి. అలిపిరి ఏవిఎస్ఒ ప్రభు స్వయంగా పర్యవేక్షిస్తూ భద్రత సిబ్బంది నిశిత తనిఖీలు చేసేలా చూస్తున్నారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి: ప్రముఖులు

**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వం ^స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జర గాలని, ప్రజలు సంతో షంగా ఉండా లని స్వామి వారిని ప్రముఖులు వేడు కున్నారు. బుధ వారం ఉద యం ఇండియన్ మైకేల్ జాక్స న్, సినీన టుడు ప్రభుదేవ, ఐటిసి డైరెక్టర్ సతీ ష్‌కుమార్ వేర్వే రుగా ఆల యం లోనికి చేరుకు న్నారు. ఉద యం విఐపి బ్రేక్ దర్శనంలో వేంక టేశ్వర స్వామిని దర్శి ంచుకున్నారు. టిటిడి ఆలయ అధి కారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్ర సాదాలు అందజేశారు.


**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
**Lenin Centre, Governorpet, Vijayawada-520002 (A.P.)**
**E-PROCUREMENT SHORT TENDER NOTICE**
NIT No. 41/ MAU61-USIOHB(OTH)/274/2024-CETT Dt.18.03.2025.
Name of Work: "Providing Glass Partition and office furniture to the Peshi of Hon'ble Minister for MSME, SERP, NRI Empowerment & Relations, Room No.194, Block No-5, in A.P Secretariat, Velagapudi"- **Estimate Cost Rs.3,80,000/-**. The bid can be downloaded on AP e-procurement portal **from 20.03.2025 to 24.03.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **24.03.2025 up to 15.00 Hrs,** Technical bid opening **24.03.2025 @16.00Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**
Sd/- Commissioner, APCRDA , Vijayawada

**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
NFL A Navratna Company
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం, #3-6-666, బర్వాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. తెలంగాణ రాష్ట్రం, ఫోన్ నెం.040-29701389, మొబైల్: 7842287168
**టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (ఇ-టెండర్)**
**హ్యాండ్లింగ్ మరియు రవాణా కాంట్రాక్టర్‌ల యొక్క నియామకం కొరకు**
M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL) అత్యంత ముఖ్యమైన CPSU, దిగువ పేర్కొన్న రేక్ పాయింట్స్ వద్ద 2 సంవత్సరాల కాలానికి NFL ఎరువుల రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు రవాణా కాంట్రాక్టర్ నియామకం ఉద్దేశిస్తోంది. ఒక్కొక్క రేక్ పాయింట్ కొరకు టెండర్ వివరాలు వెబ్‌సైట్: www.nationalfertilizers.com మరియు URL: https://gem.gov.in/ నుండి వీక్షించి మరియు డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్ పాయింట్‌లు | చివరి తేది |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | చీరాల, ఒంగోలు, సాతులూర్, ప్రసన్నాయ్యనపల్లి, కర్నూలు, నంద్యాల మరియు ఆదోని | 10.04.2025 |

ఇ-టెండర్‌లు మాత్రమే అంగీకరించబడతాయి. టెండర్‌కు సవరణ / చేర్పు ఏవైనా పై వెబ్‌సైట్‌లలో మాత్రమే ప్రదర్శింపబడతాయి.
జోనల్ మేనేజర్

**pnb Housing Finance Limited**
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com
బ్రాంచి కార్యాలయం : సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్, అల్లెన్ సొల్లీ షోరూమ్ పైన, విశాఖపట్నం-530003
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL" గా ఇటుపై రిఫరు చేయబడును) డిమాండు నోటీసును బ్రాంచి కార్యాలయం : సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్, అల్లెన్ సొల్లీ షోరూమ్ పైన, విశాఖపట్నం-530003 వద్ద ఉన్న మా విశాఖపట్నం కార్యాలయంచే జారీ చేయబడింది. [illegible] PNBHFL [illegible] 13(13) క్రింద [illegible]

| ఋణ అకౌంట్ సంఖ్య(లు) బ్రాంచ్ | ఋణగ్రహీత & సహఋణగ్రహీత పేరు/చిరునామా | హామీదారు పేరు/ చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి(లు) | డిమాండు నోటీసు తేది | డిమాండు మొత్తం |
|---|---|---|---|---|---|
| HOU/ VSKP/ 0219/ 645667 & NHL/ VSKP/ 0219/ 645745 B.O.: విశాఖపట్నం | శ్రీ దాసరి శ్రీనివాస్ S/o దాసరి వెంకటరావు, ఫ్లాట్ నం.52 85 32 04 APSRTC మజ్దూర్ కాలనీ, హైవే రోడ్, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్-533101, శ్రీమతి దాసరి లక్ష్మి W/o దాసరి శ్రీనివాస్, ఫ్లాట్ నం.52 85 32 04, APSRTC మజ్దూర్ కాలనీ, హైవే రోడ్, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్-533101, M/s. ది హిందుస్తాన్ దాబా అండ్ రెస్టారెంట్ దాని సంపూర్ణ ప్రొప్రైటర్ దాసరి శ్రీనివాస్‌చే ప్రాతినిధ్యం 85 33 2 లోలుగు నగర్, జె.ఎన్.రోడ్, కార్పొర్ హైవే, రాజమండ్రి, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్-533101 | NA | తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, రాజమండ్రి రూరల్, పిడింగొయ్యి పంచాయతీ, ప్రస్తుతం రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని RS నం.398 & 399, "APSRTC మజ్దూర్ కాలనీ" పేరిటగా రాజమండ్రి APSRTC మజ్దూర్ సహకార బిల్డింగ్ సొసైటీచే లేఅవుట్ ప్లాట్‌గా ఏర్పాటైన భూమి, ప్లాట్ నం.52, 150 చ.గజాల యొక్క స్థలం విస్తీర్ణం మరియు ఇ.నం.85-32-4 కలిగి ఉన్న RCC పైకప్పుతో (G+2) బిల్డింగ్, సరిహద్దులు: తూర్పు: 33 అ' వెడల్పు లేఅవుట్ రోడ్, దక్షిణం: 25 అ' వెడల్పు లేఅవుట్ రోడ్, పడమర: ఫ్లాట్ నం.49లో స్థలం, ఉత్తరం: ఫ్లాట్ నం.51లో స్థలం. పై సరిహద్దుల మధ్యలో 150 చ.గజాలు లేదా 125.419 చ.మీటర్ల యొక్క విస్తీర్ణ స్థలం, RCC పైకప్పు (G+2)తోపాటు ఇ.నం.85-32-4 కలిగి ఉన్న బిల్డింగ్ అన్ని సాధారణ మరియు ఈజ్‌మెంటరీ హక్కులు వగైరాతో కలిపి. | 28-ఫిబ్రవరి 2025 | రూ.78,02,451.82 (రూపాయలు డెబ్బై-ఎనిమిది లక్షల రెండు వేల నాలుగు వందల యాభై ఒక్కటి మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే) 28-02-2024 నాటికి బకాయి |

ప్రదేశం : విశాఖపట్నం, తేది: 19.03.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మీ ఆలోచనలు సదాచారమార్గం నుంచి మిమ్మల్ని దూరం చేసే సంకేతాలను ఇస్తున్నాయంటే దురదృష్టం మీకై కాచుకు కూర్చుంది అని భావించండి.

-తిరుక్కురళ్

# పుడమి సునీతం!

నవమాసాలకు పైగా రోదసిలో గడపిన వ్యోమగాములు సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్ బృందం భారత కాలమాన ప్రకారం బుధవారం తెల్లవారు ఝామున 3.27 నిమిషాలకు ఈ భూమ్మీదకు అడుగిడి వారికోసం వీక్షిస్తున్న యావత్ ప్రపంచానికి 'హాయ్' చెప్పారు.వారి రాకతో ఒక్కసారిగా పుడమి పులకించిపోయింది. ప్రపంచంలో జయ జయధ్వానాలతో ఆమెకు స్వాగతం పలికింది. సాంకేతికరంగాల్లో ఆవిష్కరణల కోసం నాసా, ఇస్రో వంటి అంతరిక్ష పరిశోధన సంస్థలు చేస్తున్న కృషి సర్వదా ప్రశంసనీయం. యూరి గగారిన్ నాటినుంచి కల్పనా చావ్లా, నేటి సునీత విలియమ్స్, బుచ్‌విల్ మోర్‌లు ఎంతో సాహసోపేత యాత్రలో ప్రాణాలు అర్పించేందుకు కూడా సిద్ధమై ముందుకు రావడం విశేషం. కల్పనాచావ్లా తర్వాత అంతే ఉత్సాహంతో రోదసిలోకి అడుగిడిన రెండో మహిళ సునీత విలియమ్స్. అంతరిక్షంలోనే కాదు సముద్ర గర్భంలోను అలుపుసొలుపూ లేకుండా పరిశోధనలు జరిపిన నావికాదళ అధికారిణిగాకూడా సునీతకు మంచి గుర్తింపు ఉంది. దృఢసంకల్పం, ఆత్మవిశ్వాసం ఉంటేనే తప్ప ఇలాంటి ప్రయోగాల్లో పాల్గొనడం ఎవరికీ సాధ్యం కాదు. అందుకే అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మహిళా వ్యోమగామిగా ఆమెను ఆబాల గోపాలం కీర్తిస్తున్నారు. గగనయాన పరిశోధనల్లో మమేకమై మహిళా లోకానికి ఘనకీర్తి తెచ్చిపెట్టిన కల్పనాచావ్లా, సునీత విలియమ్స్ ఇద్దరూ ప్రపంచ కీర్తిసిగలో కలికితురాయిగా భాసిల్లుతున్నారు. 2024 జూన్ 5న కేవలం ఎనిమిది రోజుల పరిశోధనాయాత్రకు బయలు దేరిన సునీత విలియమ్స్ క్రూ తమ వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా తొమ్మిది నెలలకు పైగా అంతరిక్షంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఎలాంటి జంకు గొంకు లేకుండా అక్కడ సమాచారాన్ని చేరవేస్తూ, అంతరిక్ష పరిశోధన కేంద్రం సూచనలు పాటిస్తూ నిబ్బరంగా ఆపరేషన్ సక్సెస్ చేయగలిగింది. అంతరిక్షంలో వాతావరణ పరిస్థితులను తట్టుకొని అనారోగ్యాన్ని కూడా లెక్కచేయక ఉన్నారంటే ఆమె ఆత్మస్థైర్యం మెచ్చుకోదగినదే. ఆది నుంచి ఆమెది సాహసో పేత ప్రయాణమే! సునీత, విల్మోర్‌లతో పాటు భూమిపైకి చేరుకున్న ఆస్ట్రోనాట్‌లు నిక్ హేక్, గోర్బునోవ్‌లు అంతరిక్షం నుండి 17 గంటల ప్రయాణం తర్వాత భూమ్మీద కాలెట్టారు. అనంతరం జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించారు. వారు ఎవరూ నడిచే స్థితిలోలేరు. వారు భూమికి తిరిగి వచ్చాక గురుత్వాకర్షణ శక్తికి తిరిగివారు నిలుచోలేరు. కనీసం ఆరు వారాలు పడుతుందని వైద్యశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. సునీత భారతీయ సంతతికి చెందినవారు కావడంతో ఆ సేతు హిమాచల పర్యంతం ఆమె క్షేమంగా రావాలని కోరుకున్నారు. ఆమె నేల మీద పాదంమోపాక గుజరాత్‌లోని మొహసనా జిల్లాలోని ఆమె పూర్వీకులు ఉండే ఝులసన్ వాసులు కరతాళ ధ్వనులతో కేరింతలు కొట్టారు.ప్రవచనకర్తలు సైతం ఆమెలోని ఆధ్యాత్మిక భావనలే సునీతను అంతరి క్షయానంలో అత్యున్నత శిఖరాలు అందుకునేటట్లు చేస్తాయని ప్రశంసిస్తున్నారు. నిరంతర కక్ష్యలో పరిభ్రమించే ఐఎస్ఎస్‌లో వ్యోమగాములు కాలక్షేపం చేసారు. మొత్తం17 వేల మైళ్ల వేగంతో వ్యోమనౌక భూమి దిశగా ప్రయాణించింది. డ్రాగన్ కాప్సూల్ భూ వాతావరణంలోకి ప్రవేశించాక ఉత్కంఠ బయలుదేరింది. ఏమైతేనేం వారుగమ్యాన్ని చేరుకోగలగడం ఆనంద దాయకం. భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదు రుచూపుల తర్వాత పుడమికి తిరిగి రావడం భారతీయులందరికీ గర్వకారణం. ఈ మాటలన్నది ఎవరో కాదుమన ప్రధాని నరేంద్ర మోడీ.అంతరిక్షానికి వెళ్లినవెంటనే తిరిగి వచ్చిన అంతరిక్ష పరిశోధకుల కన్నా సునీత విలియమ్స్ బృందం దాదాపు 9 నెలల పాటు అక్కడే ఉండి ఆరోగ్యంగా తిరిగిరావడం ఎంతో విశేషం. ఇలాంటి రోదసి యాత్రలు ఇంతక్రితం జరిగినా వాటికి, వీటికి ఎంతో తేడాఉంది. గతంలో కల్పనాచావ్లా రోదసియాత్రకు వెళ్లి వచ్చినా ఆమె ఇప్పుడు మనతో లేరు. అదొక విషాద చరిత్ర. ఈసారి ఇంకొక ముందడుగు పడింది.' మీ కోసం భారత్ ఎదురుచూస్తోందని భారత ప్రధాని నరేంద్రమోడీ అభిలషించారు.ఆ మేరకు సునీతకు లేఖ రాశారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. మీరు ఎంత దూరంలో ఉన్నా మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. తన కుమార్తెలకు ఆతిధ్యం ఇవ్వాలని భారత్ ఉవ్విళ్ళూరుతోందని ప్రధాని మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టుచేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తం చేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అమెరికా అధ్యక్షుడు ఎన్నికల్లో అంతరిక్షం నుండి ఓటు వేసిన తొలి మహిళగా సునీత రికార్డుల్లోకెక్కారు. ఆమె 9స్పేస్ వాక్స్‌లో సుదీర్ఘ సమయం 62 గంటల పాటు స్పేస్ వాక్ లో పాల్గొన్న మహిళగా చరిత్ర సృష్టించారు. రోదసి కేంద్రంలో ఆమె ఎక్కువ సేపు వ్యాయామానికి కేటాయించారు. స్పేస్‌లో ఉన్న కాలంలో వారు 150 ప్రయోగాలను చేపట్టారు. యునైటెడ్ నేషన్స్ నావల్ అకాడమీ నుంచి 1987లో ఫిజికల్ సైన్స్‌లో డిగ్రీని పొందారు. 1998లో తొలిసారి సునీతాను వ్యోమగామిగా నాసా ఎంపికచేసింది. ఈఅంతరిక్ష ప్రయాణానికి ముందు, ఆమె రెండు స్పేస్ మిషన్లను చేపట్టారు.క్రూడ్రాగన్ క్యాప్స్యూలక్షను నింగిలోకి పంపి, వ్యోమగాములను తిరిగి తీసుకొచ్చేందుకు అమెరికా 140 మిలియన్ డాలర్లను వెచ్చించింది. ఎంత ఖర్చు చేసినా అంతరిక్ష పరిశోధనా ఫలితాల విలువ అనంతం!

పొగిడేవారు లేనప్పుడు కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

ఒక విషయం మనకు క్షుణ్ణంగా తెలిసినప్పుడే దాన్ని ఇతరులకు బోధ చేయాలి.



ట్రైయోన్ ఎడ్వర్డ్

## ప్రజావాక్కు



### స్వేచ్ఛాపూరిత సంబంధాలు అవసరం

దేశంలో సమాఖ్య వాద స్ఫూర్తి చౌరస్తాలో నిలబడింది, ఎందుకని హిందీని బలవంతంగా రుద్దడం మూలంగానే కదూ ఇంకోవైపు రాష్ట్రాలు కొన్ని లక్ష్యాలను చేరితేనే నిధులు విడుదల చేస్తామనిచెప్పడం. ఆధిపత్య భావజాలానికి ప్రతీక మరోవైపు పథకాల రూపకల్పనలో రాష్ట్రాలకు స్వేచ్ఛ అవసరం.ఉదాహరణకు ఉపాధి హామీ పథకమే తీసుకుందాం తెలంగాణ రాష్ట్రఅవసరాలకు అనుగుణంగా మార్పులు చేసుకునే వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఉంది. భూపరివేష్టిత రాష్ట్రాలలో ఎక్కువగా ఎర్ర నేలలు ఉండడం సహజం. వాటిలో ఎక్కువగా పండ్లు కూరగాయలుపండే అవకాశం ఉంటుంది.కావున ఎక్కువ మొత్తంలో వాటిని స్పెషల్ క్యాటగిరి కింద ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ విధమైన స్వేచ్ఛ కల్పించడం మూలంగా రాష్ట్రాలు దిగుమతి చేసుకోవాల్సిన అవసరం లేదు. పైపెచ్చు ఎగుమతి కర్మాగారాలుగా మారే అవకాశం ఉంటుంది. తద్వారా స్వయం సమృద్ధి సాధించే అవకాశం ఉంటుంది. ఈ రకమైన స్వేచ్ఛ పూరిత సంబంధాలు అవసరం.

-భారత అవినాష్, జనగామ

### అదనపు పనికి అదనపు వేతనం

ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలలో స్టేట్ సిలబస్‌కు మార్చి 19కి వార్షిక పరీక్షలు అయిపోతున్నాయి. సీబీఎస్ఈ సిలబస్‌కు రాష్ట్రంలో ఏప్రిల్2వ తేదీన వార్షికపరీక్షలు అయిపోతున్నాయి. కళాశాలలకు మార్చి 29 చివరి పని దినంగా ఆదేశాలు జారీచేయడం జరిగింది. కానీ ప్రిన్సిపాల్ మాత్రం ఏప్రిల్ 24వ తేదీ వరకు తప్పనిసరిగా డ్యూటీలకు హాజరు కావాలంటున్నారు. సెలవులలో డ్యూటీలు చేస్తేలెక్చరర్స్ కు ఏప్రిల్ నెలలో 25 రోజులు అదనపు వేతనాలు ఇవ్వాలి.

-రాపాక రవీందర్, జనగాం

### మంచి నీటిని అందించాలి

ఎండాకాలం ప్రారంభమైంది. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహారమైన భోజనాన్ని అందించడంతోపాటు వారికి సురక్షితమైన మంచి నీటిని కూడా అందుబాటులో ఉంచాలి. అలాగే విద్యార్థులు అందరూ ప్రతి గంటకు ఒకసారి మంచి నీటి తాగేందుకు వారికి సమయాన్ని కేటాయించాలి.

-కె.రామారావు, హైదరాబాద్

### మొక్కుబడిగా ప్రజావాణి

ప్రతి సోమవారం రోజున ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి దరఖాస్తుల కార్యక్రమం మొక్కుబడిగా నిర్వహించడం తప్ప పరిష్కారం ప్రజలకు దొరుకడం లేదు. సమస్యలపై అధికారులు చొరువ తీసుకొనేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని పరిష్కారం చూపించాలి. ప్రభుత్వ అధికారులు పౌరసేవలను సరియైన సమయం అమలు చేసేవిధంగా సూచనలు చెయ్యాలి.సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం ఇవ్వాలి.పౌరులు పైన తెల్పిన వాటి గురించి ప్రశ్నించిన్నప్పుడు మా విధులకు ఆటంకం కల్పిస్తున్నారని అల్లరి చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిసేస్తూ పనులను చేయటం లేదు. పరోక్షంగా అవినీతికి పాల్పడుతున్నారని తీరా దొరికితే అట్లావి మా వద్ద జరుగవు అని నీతిమాటలతో ప్రజాసమస్యలు నిరుగారుస్తున్నారు. సమస్య పెండింగ్ లేకుండా పరిష్కారం చూపాలి.

-సింగు. లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్

### పెరుగుతున్న అపరిష్కృత కేసులు

ఏపి రాష్ట్ర హైకోర్టు, ఏఎన్‌యు నిర్వహించిన కార్యకలాపాల వివరాల ప్రకారం దేశంలో అపరిష్కృత కేసుల సంఖ్య ఐదు కోట్లకు దాటడం ఆందోళన కలిగిస్తుంది. సమాజంలో వ్యక్తుల మధ్య సంఘీభావం పూర్తిగాకొరవడటం, ప్రతీకార ధోరణి, ఆధిపత్య ధోరణి, అమానుష చర్యలు చాలావరకు కేసుల పెరుగుదలకు కారణం. గ్రామ స్థాయిలోనే పెద్దల సమక్షంలో వివాదం తేల్చుకోవచ్చు.పంతాలు, పట్టింపులు ఎక్కువై పై స్థాయికి వెళ్తున్నారు.ధనం,కాలం, శ్రమ పూర్తిగా ఇరుపక్షాలకు నష్టమే. వివాదం లేకుండా ప్రవర్తించడం సమస్యను జటిలం చేస్తుంది. న్యాయ శాస్త్రపరిధిలోతీర్పుకు సమయం తప్పదు.న్యాయ శాస్త్ర నిపుణులు ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాలకు కృషి ఎంతో విలువైనది.న్యాయ విద్యార్థుల క్రమశిక్షణ, సహనం అలవాటైతే ఉత్తమ ఫలితాలు,విజయం సాధ్యమే .

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

### జ్ఞానానికి ప్రాధాన్యతనిద్దాం

పాఠశాలల్లో విద్యార్థులకి కులమత బేధాలను చూపవద్దు. విద్య అందరి హక్కు జ్ఞానానికి ప్రాధాన్యత ఇవ్వాలి అంటూనే ఉద్యోగాల్లో మాత్రం కులం కండిషన్స్ పెట్టడం ఎందుకు? జ్ఞానాన్ని దృష్టిలో ఉంచకోకుండా కేటగిరీ బట్టి ఉద్యోగలిస్తున్న రోజులివి. జ్ఞానానికి ప్రాముఖ్యంఇచ్చి అసమానత్వాన్ని నిర్మూలించినప్పుడే విద్యార్థుల చదువుకి తగ్గ ప్రతిఫలం లభిస్తుంది.

-కాల్వనిఖిత, సిద్ధిపేట

# ప్రమాదంలోకి నెట్టివేస్తున్న 'కార్చిచ్చు'

**అడవులలో మంటలు ఏదో ఒక రాష్ట్రానికో, దేశానికో పరిమితమైనవి కాకుండా విశ్వవ్యాప్త మైనవిగా గుర్తించబడిన నేపథ్యంలో వీటి నివారణ కోసం అంతర్జాతీయ స్థాయిలో మేధో మదనం జరిగి సరైన ప్రణాళికల రూపకల్పన జరగాల్సిన అవసరమెంతైనావుంది. ఈ నేపథ్యంలో ఈఏడాది జనవరిలో అమెరికా లాంటి అగ్రరాజ్యంలో టెక్సాస్, కాలిఫోర్నియా నగరాల్లో అమెరికా చరిత్రలో ఎప్పుడూ కనీవిని ఎరగని కార్చిచ్చు ప్రపంచ సినీ పరిశ్రమకే గుండెకాయ లాంటి అత్యంతసంపన్న ప్రాంతమైన హాలీవుడ్‌ని కాల్చి బూడిద చేసిన వైనం గమనార్హం.**



డాక్టర్ నీలం సంపత్

పంచభూతాల్లో ఒకటైన భూమి సకల చరాచర జీవకోటికి మూలాధారమనే సార్వజనీన సత్యం లోక విదితమే.విఖ్యాత తత్వవేత్త కార్ల్‌మార్క్స్ మాటల్లో ప్రకృతిలో భాగంగానే మనిషి మనుగడ సాగిస్తున్నాడు. కాబట్టి ప్రకృతి మనిషి దేహమే. మానవ జాతి అంతరించిపోకుండా వుండాలంటే మనిషి ప్రకృతితో నిరంతరం సంభాషిస్తూ వుండాలి. సజీవ సంబంధాన్ని కలిగి వుండాలి. మనిషి భౌతిక లేదా మానసిక జీవితం ప్రకృతితో ముడిపడి వుంటుందని అంటున్నామంటే ప్రకృతి తనతో తాను ముడిపడివుంటుందని అర్థం. ఎందుకంటే మనిషి ప్రకృతిలో భాగమే.ఆ ప్రకృతికి గుండెకాయ లాంటివే అడవులనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు.నిజానికి అడవి అంటే ఆకాశాన్ని చుంబించే ఎత్తైన చెట్ల సమాహారమే కాదు మానవాళి అనారోగ్యాన్ని కూకటి వేళ్ళతో పెకిలించే అనేక ఔషధ మూలికలకు ఆలవాలమైన అమూల్యమైన ఓ దివ్యమైన ఔషధ వనం కూడానని చెప్పక తప్పదు.పర్యావరణ సంతులనానికి ప్రాణంపోసే ఎకోసిస్టమ్‌కి ఊపిరిలూదే వృక్ష,జంతు జీవజాలపు సమాహారం కూడాను. అంతకుమించి అడవి కోట్ల సంఖ్యలో మానవాళి విసర్జించే కార్బన్ డై ఆక్సైడ్ లాంటి అనేక కాలుష్య కారక విషవాయువులను తన ఆహారంగా స్వీకరిస్తూ మానవాళికిప్రాణ వాయువైన ఆక్సిజన్‌ను ప్రతిఫలంగా కానుకగా అందించే పరోపకారి. అంతే కాకుండా తన సుస్థిర ఆరోగ్యంతో మానవ జాతి అస్థిత్వానికి అవసరమైన జలవనరులను వానల రూపంలో ఆవిష్కరిస్తూ నదులూ, సెలయేర్లని సృష్టిస్తూ పర్యావరణ పరిరక్షణకు నిరంతరం ఊపిరిలూదుతున్న ప్రకృతి సిద్ధమైన జలచక్రాన్ని సృష్టిస్తున్న ఓ గొప్ప ప్రయోగశాల. భీకరమైన వరదల ఉధృతి బారి నుండి వ్యవసాయ పంటలకు ఊపిరులూదే భూసారాన్ని కాపాడే బాధ్యతను స్వీకరిస్తూ పుట్ల కొద్ది పంటలను పండిస్తూ మానవాళి ఆకలిని తీర్చే అన్నదాత మాత్రమేకాదు వారిని జల ప్రళయాల నుండి కాపాడే ఆత్మబంధువు కూడాననే సత్యమూ లోక విదితమే.వీటన్నింటికీ అదనంగా సూర్యుడి అణుధార్మిక కిరణాలతో పెరుగుతున్న భూతాపం దుష్ప్రభావం నుండి మానవాళిని కాపాడే గురుతర బాధ్యతను నిర్వర్తించడంతో పాటు మానవాళి తమ భోగలాలసతతో కూడిన జీవనం కోసం ఉపయోగిస్తున్న రిఫ్రిజియేటర్లు, ఎయిర్ కండిషనర్లు సృష్టిస్తున్న క్లోరోఫ్లోరో విషవాయువులను దిగమింగుతూ ఓజోన్ పొరను కాపాడుతూ ఈ ధరిత్రి పై మానవాళితో పాటు సకల జీవరాశుల మనుగడకు ఊపిరులూదే మహత్తర శక్తిగల అడవులు ప్రతిఏటా వేసవిలో అగ్నిప్రమాదాలలో చిక్కుకుని ఆహుతౌతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు రాలిన ఆకులపై కురిసే వానల ఫలితంగా తయారయ్యే సేంద్రియ ఎరువులు మంటల్లో కాలి బూడిదవడం మూలాన అడవులు పునరుజ్జీవనానికి నోచుకోక పోగా ఎంతో విలువైన వృక్షసంపద అగ్నికి ఆహుతౌతోంది. ప్రతి వేసవిలో అనివార్యంగా సృష్టించబడుతున్న మంటలు తరతరాలుగా అడవిని కంటికి రెప్పలా కాపాడుతున్న ఆదిమ జాతి గిరిజన బిడ్డల ఆవాసాలతో పాటు, వారి తరతరాల సాంస్కృతిక వారసత్వ సంపదను బుగ్గిపాలు చేస్తూ వారి ప్రాణ రక్షణ కోసం మరో ప్రాంతానికి వలసవెళ్ళేలా చేస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.మనిషి తన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతిపై చేస్తున్న దాడుల ఫలితంగా అంతరించిపోగా మిగిలిన వన్య ప్రాణులతో పాటు అరుదైన వృక్ష,జంతు జీవజాలం అగ్నికి ఆహుతౌతోంది. ఔషధ మూలికలతో పాటు భూసారం సైతం బూడిదగా మారుతున్నాయి. నిజానికి అడవుల దహనానికి ప్రకృతి విపత్తుల కన్నా మానవ తప్పిదాలే అధిక శాతం కారణంగా మారుతున్న వైనం ఆత్మహత్యాసదృశంగా భావించక తప్పదు.ఋతువుల మార్పిడి నేపథ్యంలో సూర్య కిరణాలను సైతం తమను దాటి భూమిని తాకనివ్వని వృక్షాలు వేసవి రాకకు ముందే ఆకులను విదిల్చే క్రమంలో పచ్చని అడవులన్నీ మోళ్లుగా మారి అడవులన్నీ ఎండిన ఆకులతో గలగలలాడుతుండడం



ప్రతి ఏటా అనివార్యంగా జరిగే ప్రకృతి పరిణామ దశగా అభివర్ణించక తప్పదు. పర్యావరణ అసమతుల్యంతో ఏర్పడుతున్న అనావృష్టి ఫలితంగా ఎండిన అడవులు,గడ్డిఅకాల వర్షాలతో పాటు పడే పిడుగులు, విపరీతంగా పెరుగుతున్న ఎండల వలన వేడెక్కే పలుగు రాళ్ళమూలాన సైతం అగ్గి రాజుకునే అవకాశాలు లేక పోలేదు.ఇవి కాకుండా అడవి ఒడిలోనే నివాసముంటున్న అడవి బిడ్డలతో పాటు అటవీ సమీప గ్రామాల ప్రజలు సైతం తేనె, బంక, ప్రతి ఏటా తునికాకు సేకరణకు ముందు చేసే చాక్‌తరస్ కార్యకలాపాల లాంటి కలపేతర అటవీ ఫలసాయం కోసమో లేదా తమ పశువులను మేపడానికో అడవుల్లో సంచరించే క్రమంలో బీడీలు, చుట్టలు తాగిపడేయడం కూడా అడవుల్లో మంటలు రాజుకోవడానికి కారణంగా మారుతున్నాయని చెప్పవచ్చు. మానవాళితో పాటు కోట్లాది వృక్ష, జంతు జీవ రాశుల మనుగడనీ, వారి భవిష్యత్తునూ శాసించే అడవుల రక్షణ ప్రాథమికంగా క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న అటవీశాఖ అధికారులదేననేది నిర్వివాదాంశమే. అడవులు అగ్ని ప్రమాదాలకు గురయ్యే అవకాశాలున్న వేసవి కాలంలో ఫారెస్ట్ బీట్ అధికారులతో పాటు వారి పైస్థాయి అధికారులు సైతం అడవినే తమ ఇళ్లుగా భావిస్తూ పూర్తి అప్రమత్తతతో వుండాలి. వేసవి కాలం ప్రారంభంలో అటవీ భూములపై పరుచుకున్న ఎండుటాకులను బ్లోయర్ల సహాయంతో ఎప్పటికప్పుడు తొలగించడంతో పాటు మంటలు విస్తరించకుండా వుండడం కోసం ఫైర్ లైన్ ఏర్పాటు చేయడం ఆశించిన ఫలితాలను ఇస్తుందనేది నిపుణుల నిశ్చితాభిప్రాయం. అదే విధంగా అవసరమైన సంఖ్యలో బ్లోయర్ల లాంటి అగ్నిమాపక యంత్రాలను సైతం సమకూర్చాల్సి న బాధ్యత నిక్కచ్చిగా ప్రభుత్వాలదేనని చెప్పక తప్పదు. వేసవి ప్రారంభంలో దట్టమైన ఎండుటాకుల పొరను ఎక్కడికక్కడ కుప్పలుగా చేసి జాగ్రత్తగా కాల్చి వేయడం కూడా అటవీశాఖచేస్తూనే వుంటుంది. అడవుల్లో మంటలు రాజుకోవడానికి ప్రకృతివిపత్తుల కన్నా మానవ తప్పిదాలూ, విద్రోహ చర్యలే ఎక్కువ శాతం కారణాలుగా మారుతున్న నేపథ్యంలో అడవుల లోపలా,అటవీ సమీప గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు కార్చిచ్చుల మూలంగా సంభవించబోయే విపరిణామాలను వివరిస్తూ వారిని చైతన్యపరచాలి. తాగి పడేసే ఓ చిన్న బీడీ, చుట్ట లేదా సిగరెట్ ముక్కతో అంటుకునే నిప్పు కార్చిచ్చుగా మారి అడవిని ఎలా భస్మం చేస్తుందో తద్వార మన మనుగడ పై ఎలాంటి దుష్ప్రభావాలు పడతాయో ప్రజల మనస్సులకు హత్తుకునేలా వివరించాలి. అదే విధంగావిద్యా సంస్థలలో విద్యార్థులతో పాటు అభయారణ్యాలలో రకరకాల పక్షులనూ, జంతువులనూ,అడవి అందాలను ఆస్వాదించడానికి వెళ్లే పర్యాటకులకు సైతం అడవిని కార్చిచ్చులా దహించే మంటల నివారణ పట్ల అవగాహన కలిగించాలి.ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేస్తున్న యన్.జి.ఓ.ల సహాయ సహకారాలు సానుకూల ఫలితాలను ఇవ్వవచ్చని చెప్పక తప్పదు. అడవులను ఏతావాతా ఏటా కాల్చివేస్తున్న అడవుల రక్షణ కు ఊపిరిలూదే నూతన అటవీ చట్టాలను రూపొందించి త్రికరణ శుద్ధిగా వాటిని అమలు పరచాల్సిందే.అదే విధంగా మంటలను సాధ్యమైనంత తొందరగా ముందస్తుగా గుర్తించడానికి అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానపు ప్రతి రూపమైన డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా మంటలు ప్రారంభమైన అటవీ ప్రాంతాలను గుర్తించి తక్షణమే అక్కడకు చేరుకుని ఆ మంటలు కార్చిచ్చుగా మారక ముందే బ్లో యర్లు తదితర అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పి వేయాలి. కృత్రిమ మేధస్సుతో వినూత్న అగ్నిమాపక సాధనాలను సృష్టించాలి. అడవులని దహించివేస్తున్న మంటలను ఆర్పడంలో స్థానిక ప్రజల క్రియాశీల ప్రాతినిధ్యం ఆశించిన ఫలితాలను ఇస్తుందని చెప్పక తప్పదు.మరో వైపు అడవులలో మంటలు ఏదో ఒక రాష్ట్రానికో, దేశానికో పరిమితమైనవి కాకుండా విశ్వవ్యాప్తమైనవిగా గుర్తించబడిన నేపథ్యంలో వీటి నివారణ కోసం అంతర్జాతీయ స్థాయిలో మేధో మదనం జరిగి సరైన ప్రణాళికల రూపకల్పన జరగాల్సిన అవసరమెంతైనా వుంది.ఈ నేపథ్యం లో ఈ ఏడాది జనవరిలో అమెరికా లాంటి అగ్రరాజ్యంలో టెక్సాస్, కాలిఫోర్నియా నగరాల్లో అమెరికా చరిత్రలో ఎప్పుడూ కనీవిని ఎరగని కార్చిచ్చు ప్రపంచ సినీ పరిశ్రమకే గుండెకాయ లాంటి అత్యంత సంపన్న ప్రాంతమైన హాలీవుడ్‌ని కాల్చి బూడిద చేసిన వైనం గమనార్హం. ఈ అత్యంత వినాశకరమైన కార్చిచ్చును ఆపడానికి అగ్రరాజ్యమైన అమెరికా సైతం కెనడా, మెక్సికో లాంటి దేశాల సహాయ సహకారాలు తీసుకోవాల్సి వచ్చిన నేపథ్యంలో అడవులను దహించివేస్తున్న కార్చిచ్చును ఆపడానికి అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలను జరపాల్సిందే. •

# కనుమరుగవుతున్న పిచ్చుకల జాతి

రామ కిష్టయ్య సంగన భట్ల

పిచ్చుకలను సంరక్షించాలన్న లక్ష్యంతో ఏటా మార్చి 20వ తేదీని పిచ్చుకల సంరక్షణ దినంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. మొట్టమొదటి ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని 2010లో పాటించారు. అంతర్జాతీయంగా పిచ్చుకల సంరక్షణ కోసం ఈ దినోత్సవాన్ని నేచర్ ఫరెవర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఫ్రాన్స్‌కు చెందిన ఎకోసిస్ యాక్షన్ ఫౌండేషన్, ఇతర జాతీయ, అంతర్జాతీయ సంస్థల తోడ్పాటుతో నిర్వహిస్తోంది.ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న సహజ జీవవైవిధ్యం, జాతుల సంరక్షణ అవసరాన్ని గుర్తించి, వాటిని కాపాడుకోవడానికి ప్రజలను ఏకం చేయడమే ఈ పిచ్చుకల దినోత్సవ ముఖ్యోద్దేశం.ఒకప్పుడు సూర్యోదయానికి పూర్వమే, ఆహ్లాదవాతావరణాన్ని కల్పిస్తూ, గూళ్ళల్లో నుండి బయటకువచ్చి, కళ్ల తెరవగానే కనిపించే ముద్దులొలికే పిట్టల కిచకిచల ధ్వనులు నేడు కరువయ్యాయి. పిచ్చుకలు ఒకనాడు పంట చేలల్లో, పల్లె ముంగిళ్లలో, ధాన్యపు రాశుల్లో కిలకిలమంటూ సందడి చేసేవి. నాడు గ్రామాలలోని ఇళ్ల ముంగిట ఇవి గుంపులుగా వాలడం ఏదో అలికిడి అవగానే తుర్రుమని ఎగరడం వంటి దృశ్యాలు సందడిగా చూడముచ్చటగా ఉండేవి. చెట్లపై కట్టుకున్న గూళ్ల చాలా అద్భుతంగా ఉండేవి. జనావాసాలతో మమేకమై జీవిస్తున్న వీటి విషయాలలో ఇవి మెత్తని పీచు వట్టి వాటితో గూడు కట్టడం, గుడ్లను పొదగడం, నోటితో ఆహారాన్ని పిల్లలకు అందించటం, ఆ పిల్లలు రెక్కలొచ్చి ఎగిరేంత వరకు జాగ్రతగా కాపాడటం మనకు తరచూ కనిపించే దృశ్యాలు. ఈ దృశ్యాలు తల్లి ప్రేమకు నిదర్శనం గా నిలుస్తాయి. జీవన శైలిలో పెనువేగంగా వచ్చిన మార్పే పిచ్చుకపై బ్రహ్మాస్త్రంగా పరిణమించింది. పిచ్చుకజాతి అంతరించనుంది. శరవేగంగా పట్టణీకరణ, అంతరిస్తున్న పచ్చదనం, రసాయనాలతో పళ్లు, ఆహారధాన్యాల ఉత్పత్తి పిచ్చుకలు అంతరించిపోవడానికి కారణాలు. ఒకప్పుడు చైనాలో పిచ్చుకలంటే చీడపురుగులుగా భావించే వారట. పంటలను నాశనం చేస్తున్నాయని, ఆహార ధాన్యాలను అధికంగా తినేస్తున్నాయనే అపోహతో చైనాలో పిచ్చుకల జాతిని నాశనం చేయడానికి నడుం బిగించి, తగిన చర్యలు తీసుకున్నారట. ఫలితంగా చైనాలో అతి తక్కువ సమయంలో పిచ్చుకలు మొత్తం నశించాయట. వాస్తవానికి పిచ్చుకల ఆహారం పంట పొలాలపై దాడిచేసే చిన్నచిన్న పురుగులు, క్రిమికీటకాలు. ఈ సంగతి గ్రహించని చైనీయులు వాటి వినాశాన్ని కోరుకున్నారు. పిచ్చుకలు లేని కారణంగా పంటలకు మరింతగా పురుగుపట్టి 1958-61 మధ్యకాలంలో చైనా తీవ్రమైన ఆహార కొరతను అనుభవించిందట. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రపంచానికి తెలియకుండా రహస్యంగా ఉంచిందని చెపుతుంటారు. గతంలో ఊర పిచ్చుకలు పల్లెటూర్లల్లో విరివిగా వుండేవి. రైతులు పిచ్చుకల ఆహారం కొరకు వరి కంకులను గుత్తులుగా కట్టి ఇంటి చూరుకు వేలాడ దీసేవారు. రైతులు జొన్న, సజ్జ తదితర సంప్రదాయ పంటలను సాగు చేస్తుండేవారు. వాటిని తిని పక్షులు జీవించేవి. అయితే ప్రస్తుతం పత్తి తరహా వాణిజ్య పంటల వైపు రైతులు మొగ్గు చూపిస్తుడడంతో పిచ్చుకలకు ఆహారంకరువైంది. ప్రస్తుతం పంటలు లేక ఆహారం కరువై, పూరిళ్ల స్థానంలో సిమెంట్ గృహాలు, ఇంకా అనేక కారణాల వలన పల్లెల్లో అవి కనబడడం లేదు. పిచ్చుకలో ఇంచుమించు 35 జాతులుంటే, అవి కాలక్రమేణ కనుమరుగవుతున్నాయి. పిచ్చుకల ఉనికికి ఏర్పడుతున్న ప్రమాదాల నివారణకు ప్రపంచ దేశాలు ప్రతి సం॥ మార్చి20న ప్రపంచ పిచ్చుకలదినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. అందుకు అవసరమైన కార్యక్రమాలను చేపడుతున్నాయి. పిచ్చుకల ప్రాధాన్యతను గుర్తించిన భారత ప్రభుత్వం తపాలాబిళ్లను కూడా విడుదల చేసింది. పర్యావరణాన్ని కాపాడే ఈ పిచ్చుకల జాతిని సంరక్షించుకునేందుకు అందరూ నడుంబిగించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా పల్లెల్లో నివసించే వారు ఊరపిచ్చుకల గూళ్లు కనబడితే వాటిని జాగ్రత్తగా సంరక్షించుకోవాలి. కృత్రిమమైన పిచ్చుక గూళ్లను ఏర్పాటు చేయడం ద్వారా పిచ్చుక జాతిని కొంత వరకు సంరక్షించవచ్చని శాస్త్రవేత్తల సలహా. •

# ఐటి తరహాలో ఏఐ రంగం అభివృద్ధి చెందేనా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

నేడు దేశంలో ఉత్పాదక రంగం కుదేలై ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడం వలన మేకిన్ ఇండియా లాంటి పథకాలు సఫలీకృతం కానందున అటు చైనా ఇటు అమెరికా నుంచి అనేక యంత్రాలు యంత్ర పరికరాలు దిగుమతి చేసుకోకతప్పడంలేదు. పారిశ్రామికరంగాన్ని పెట్టుబడిదారులకు అప్పగించడంవలన సరళీకృత ఆర్థికవిధానాల వలన జరిగిన ఫలితమిది. కుదేలైన తయారీ రంగం ఒక వైపుఉండగా నేడు దేశానికి దిక్కుగా సేవలరంగం మాత్రమే ముఖ్యంగా ఐటీరంగం వలన మనం ప్రపంచంలో అగ్రగామిగా ఉన్నాం. ప్రపంచ దిగ్గజ కంపెనీలలో సైతం మన ఐఐటీ,ఎన్ఐటి,ఐఏఎంలలో చదివిన మన దేశపు విద్యార్థులే సీఈఓలుగా ఉన్నారు. ప్రపంచ సాఫ్ట్వేర్ రంగంలో రాణించడం మనకు గర్వకారణం. దీని పునాదులు ఆనాడుప్రభుత్వమే ఐఐటీలను ఎన్ఐటీలను స్థాపించి ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయడం వలననే జరిగిందని మనం మరువరాదు. ఐఐటీలలో ఎన్ఐటీలలోనూ చదువుకున్న యువత ప్రపంచ పెట్టుబడిదారుల దేశాలలో ఉద్యోగాలు పొందేందుకు వలస పోయి వీరంతా అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలలో ఆర్థిక అభివృద్ధికి గణనీయమే కృషిచేస్తున్నారు. ప్రపంచ అగ్రగామి కంపెనీలైన గూగుల్ మైక్రోసాఫ్ట్ ట్విట్టర్ వంటివాటి సీఈవోలుగా మనవారు ఉండటం సంతోషించదగ్గ విషయమే.అయితే ఇక్కడ చదువుకొని ఈ దేశ పెట్టుబడులతో ఐటి నైపుణ్యాలను సంపాదించి ఎక్కడికో వెళ్లి తమ నైపుణ్యాలతో ఆ దేశ ఆదాయాలను పెంపొందిస్తున్నారు. మన ప్రభుత్వాలు వారిని ఉపయోగించుకొని ఉంటే మన దేశం ఇంకా అభివృద్ధి చెందిఉండేది. అభివృద్ధి చెందిన ఐటీ రంగానికి ఇప్పటికైనా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగానికి అనుసంధానం చేసి ప్రపంచస్థాయిలో మళ్లీ మనకు ఉన్న ఐటీ రంగం పూర్వ వైభవాన్ని ఏఐ రంగానికి కూడాప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు ప్రభుత్వాలుతక్షణం పూనుకోవాలి. ఎందుకంటే సాఫ్ట్వేర్ రంగంలో ప్రోగ్రామర్ల నుంచి పెద్ద కంపెనీల సీఈఓల వరకు భారతీయులదే ఆధిపత్యం. ప్రతి ప్రఖ్యాత సంస్థ మనదేశంలో బ్రాంచీలు పెట్టగలదు. వారందరికి ప్రభుత్వం కావలసిన సౌకర్యాలుకల్పించగలిగితే కృత్రిమ మేధాను అభివృద్ధిచేయగలరు. కృత్రిమ మేధస్సు( ఏఐ) ప్రపంచ సాంకేతిక దృశ్యాన్ని మార్చుతున్న యుగంలో భారతదేశం ఒక కీలకమైన మలుపు దగ్గర ఉన్నది.ఐటీ శక్తిగా మన దేశానికి ఎంతో ఖ్యాతి విశాలమైన సాంకేతికప్రతిభ ఉన్నప్పటికీ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం



ఇంకా సొంతంగా ఏఐ ప్లాట్ఫామ్లను అభివృద్ధి చేయలేదు. టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ దిగ్గజాలను ప్రపంచానికి అందించిన దేశం మనది. సరియైన మౌలిక సదుపాయాలు నిధులు లేకుండా స్వదేశీ ఏఐ అభివృద్ధి అసాధ్యం. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ పై మన దేశం స్థూల జాతీయోత్పత్తిలో ఒక శాతంకన్నా తక్కువగానే ప్రభుత్వం ఖర్చుచేస్తున్నది. అంటే ఇక ఏఐ ఎలా అభివృద్ధి చెందుతుంది? ఈ రంగంపై విదేశీయులపై ఆధారపడలేం కదా? చైనాఅయితే తన స్థూల జాతీయోత్పత్తిలో 2.43శాతం కృత్రిమ మేధాపైన ఖర్చుచేస్తున్నది. చైనా కృత్రిమ మేధా రంగంలో అమెరికాతో దాదాపు సమాన స్థాయిని పొందడానికి రెండుఅంశాలను కారణాలుగా చెప్పవచ్చు. మొదటిది వాణిజ్య సైనిక అనువర్తల అప్లికేషన్లో సెమీ కండక్టర్లను ఉత్పత్తి చేయడానికి అవసరమైన ప్రత్యేక యంత్రాలు పరికరాలు ఏఐ ప్రాసెసర్ల నుంచి హార్డ్వేర్ ఉత్పత్తులు ఏఐ మోడల్స్ వరకు మొత్తం డిజిటల్ టెక్నాలజీతో రంగంలో అవసరమైన అన్నిటి విషయంలో స్వయంసమృద్ధిని సాంకేతిక ఆధిపత్యాన్ని చేరుకోవడానికి చురుకైన స్థిరమైన జాతీయ విధానంకలిగి ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో మన దేశం కృత్రిమ మేధా అభివృద్ధికి చేపట్టవలసిన వ్యూహం ఇంతవరకు లేకపోవడం శోచనీయం. భారతదేశ విద్యా వ్యవస్థ సంవత్సరానికి 1.5 మిలియన్లకు పైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లనుఉత్పత్తి చేస్తున్నది. అయితే ఈ ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడానికి పాఠశాల నుండి ఉన్నత విద్యవరకు విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. సాంకేతికపై ఆసక్తిని పెంపొందించడానికి పాఠశాల స్థాయిలో ఏఐ అక్షరాస్యత,కోడింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలను పరిచయంచేయాలి. కళాశాల స్థాయిలో ప్రాక్టికల్ ఏఐ ప్రాజెక్టులు, అంతర్ విభాగ అభ్యాసాలు, ఏఐ నైతికతపై అవగాహన చర్చలు అమలు జరపాలి.విశ్వవిద్యాలయాలు అధునాతన ఏఐ,మిషన్ లెర్నింగ్, పరిశ్రమ సమన్వయం వంటి అంశాల్లో పాఠ్యప్రణాళికను తయారు చేయాలి. ఈ అంశంలో విద్యాసంస్థలకు పరిశ్రమలకు మధ్య సమన్వయం ఏర్పరచాలి.పరిశ్రమలలో తప్పనిసరి ఇంటర్నెటోషిప్ మెంటార్ షిప్ కార్యక్రమాలు జరగాలి. ఏఐ విషయంలో సమగ్ర వ్యూహం అవసరం.ఇటీవలభారత్ ప్రభుత్వం ప్రకటించిన పదివేల కోట్లరూపాయలు ఈ దిశగా తీసుకున్న సరైనచర్య. అయితే ఈ పెట్టుబడి మనదేశంలో ఏఐ అభివృద్ధి ప్రపంచస్థాయిలో పోటీకి నిలబడడానికి సరిపోదు.ప్రపంచశక్తి సమీకరణలో ఏఐ నేడు ప్రధాన పాత్ర పోషించే దశలో ఉన్నది.ఈదశలో భారతదేశం సరైన ప్రణాళికలను రూపొందించి విద్యా విధానానికి అనుసంధానం చేసి అంతర్జాతీయ స్థాయిలో ఏఐ అభివృద్ధి జరగాలి. విదేశీ సాంకేతిక పై ఆధారపడకుండా భారతదేశం తన సొంతఏఐ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యవసరం. •

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## కలెక్టరేట్‌లో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు

**గుంటూరు,మార్చి 19,ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రంను బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ,సంయుక్త కలెక్టర్



ఎ.భార్గవ్ తేజ తో కలసి ప్రారంభించారు కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్‌కె ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు,కలక్టరేట్ కార్యాలయ అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పనిలోనూ వైకాపా నేతలు దోచుకున్నారు

### -అసెంబ్లీలో నిప్పులు చెరిగిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు,మార్చి 19 ప్రభాతవార్త:** గుంటూరు మిర్చి యార్డులో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతులకు చేసిన అన్యాయంపై అసెంబ్లీలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ తప్పుబట్టారు. కర్షకుల చెమట చుక్కల కష్టాన్ని పెద్ద మనసుతో



ఆలకించింది కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. బుధవారం అసెంబ్లీ వేదికగా గుంటూరు మిర్చి యార్డులో రైతుల స్థితిగతులపై ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పదునైన ప్రసంగమిచ్చారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అప్పటి పాలకులు, అధికారులు కలిసి మిర్చియార్డులో తీవ్ర అవినీతికి పాల్పడ్డారని, ఇప్పటికే రూ.347 కోట్ల అవినీతిపై విచారణ చేపట్టామని వెల్లడించారు. మార్కెట్ యార్డులో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వచ్చిన ఎక్స్ గ్రేషియాలోనూ దోచుకున్నారని వివరించారు. ఈనాం విధానాన్ని పక్కనపెట్టి రూ.160 కోట్లు రావాల్సిన సెస్ ను రూ.80 కోట్లకు చూపించారని తెలిపారు. వైసీపీ వాళ్ల బంధువులు, మిత్రులకు 287 లైసెన్సులను అక్రమంగా కట్టబెట్టారని, ఇందులోనూ దోపిడీ జరిగిందని తెలిపారు. ఎలక్ట్రానిక్ కాటాల్లోనూ తేడాలు ఉన్నాయని, కమిషన్ తీసుకున్న ఏజెంట్లు ఐపీలు పెట్టి రైతులను ముంచారని సభాపతి దృష్టికి తీసుకొచ్చారు. దుకాణాల అద్దెల్లోనూ మాయాజాలం చేశారని, అప్పటి మార్కెట్ యార్డు చైర్మన్ అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మిర్చి యార్డులో అవినీతిపై విచారణ చేపట్టారని, మిర్చి రైతులకు అండగా నిలిచేందుకు అనేక చర్యలు తీసుకున్నారని వివరించారు.

## 10 పరీక్షలకు 27478మంది విద్యార్థులు హాజరు

**గుంటూరు విద్య,మార్చి 19,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లావ్యాప్తంగా మార్చి 19వ తేది ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు 150కేంద్రాల్లో ఏపిఓఎస్ఎస్ (ఎస్ఎస్‌సి)పరీక్షలు 21 కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగినట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సివి రేణుక తెలియజేశారు..జిల్లా వ్యాప్తంగా 10వ తరగతిలో 27625విద్యార్థులకుగాను,27478మంది హాజరైనట్లు,147మంది గైర్హాజరైనట్లు, 39మంది ప్రైవేటు అభ్యర్థులకు గాను 13మంది హాజరైనట్లు,ఏపిఓఎస్ఎస్ (ఎస్ఎస్‌సి) పరీక్షకు 1039 మందికి గాను 836మంది హజరైనట్లు రాష్ట్ర పరిశీలకులు పి.పార్వతి 05పరీక్షా కేంద్రాలను,గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సివి రేణుక 07పరీక్షా కేంద్రాలను,ఫ్లైయింగ్ స్క్వాడ్ లు 60పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు సి.వి.రేణుక తెలిపారు.

# అమరావతి వార్త

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ

కొల్లిపర,మార్చి 19 ప్రభాతవార్త: వైద్యులు రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెనాలి సబ్‌కలెక్టర్ సంజనా సంహాతో కలసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఆరోగ్య కేంద్రంలో ఇన్ అండ్ అవుట్ పేషెంట్ల నమోదు వివరాల రిజిస్టరును..పలు విభాగాలను పరిశీలించారు.గర్భవతులకు సంభందించి అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేసి వారికి అందుతున్న చికిత్స వివరాలను అడిగారు.అనంతరం



సామాజిక కేంద్రంలో టీబీ జబ్బుతో చికిత్స పొందుతున్న రోగులకు యంఆర్ ప్యూచర్ పౌండేషన్ సంస్థ ద్వారా పౌష్టికాహార కిట్లను అందించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ మాట్లాడుతూ మనిషి ఊపిరితిత్తులను దెబ్బతీసి మరణానికి గురిచేసే టీబీ జబ్బు ఒకప్పుడు ప్రాణాంతకంగా ఉండేదన్నారు. నేడు ప్రభుత్వం మంచి ప్రభావవంతమైన మందులను టీబీ రోగులకు ఉచితంగా అందిస్తుందని వారు వాటిని క్రమం తప్పకుండా సేవించే విధంగా వైద్యశాఖ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ఈ జబ్బు రోగనిరోధక వక్తి తక్కువుగా ఉన్న వారికి ఎక్కువుగా ప్రాణ నష్టాన్ని కలిగిస్తుందని..అందువల్ల వారికి ఇమ్యునిటీ పెరిగేందుకు మంచి ఆహారాన్ని అందించటం జరుగుతుందన్నారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఉచితంగా అందిస్తున్న మందులను ఆరు నెలలు క్రమం తప్పకుండా రోగి తీసుకుంటే జబ్బు పూర్తిగా నయం అవుతుందని తెలుపుతూ ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు .రోగి మందులను క్రమం తప్పకుండా తీసుకునేందుకు ఆశావర్కర్లు విధులు నిర్వహిస్తున్నారని..అందుకు వారికి అదనంగా మాసానికి వెయ్యి రూపాయలు అందిస్తుందన్నారు .రోగులు క్రమం తప్పకుండా మందులను తీసుకుని మన జిల్లాను టీబీ ముక్త్ జిల్లాగా చేయటమే లక్ష్యంగా ఉందన్నారు .అనంతరం యంఆర్ ప్యూచర్ పౌండేషన్ సంస్థ అందించిన పౌష్టికాహార కిట్లను టీబీ రోగులకు పంపిణీ చేసారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్,డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మీ,డిసిహెచ్ఎస్ మయానా మస్జిదాబి,యంఆర్ ఫ్యూచర్ సౌండేషన్ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ మేఘనారెడ్డి,గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక, తహశీల్దార్ గుమ్మడి సిద్దార్ధ,ఎంపీడీఓ విజయలక్ష్మీ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

**పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ**

కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ ఆకస్మిక తనిఖీ చేసారు.పరీక్షకు ఎంత మంది విద్యార్థులు హాజరైనారని మండల విద్యాశాఖాధికారి ఝాన్సిలతను కలెక్టర్ నాగలక్ష్మీ అడగటంతో వెంటనే ఆమె 224 మంది హాజరైనారని బదులిచ్చారు.మౌళిక



సదుపాయాలు పరిశీలించి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేసారు.వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి అందులో అందుబాటులో ఉంచిన మెడిసిన్‌ను పరిశీలించారు.వేసవికాలం అయినందున తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్షలలో మాల్ ప్రాక్టీస్ జరగకుండా పర్యవేక్షిస్తూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## కొత్తపాలెంలో అడవి ఆవులను పరిశీలించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా



**చందర్లపాడు మార్చి 19 ప్రభాతవార్త:** అడవి ఆవులతో పంటుల ప్రజలు ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన రైతులు. అడవి ఆవులను డ్రోన్ ద్వారా అడవి ఆవుల గుంపును పరిశీలించిన కలెక్టర్. అడవి ఆవులను పట్టుకుని గోశాల లకు రైతులకు స్వచ్ఛంద సంస్థలు అప్పగించేందుకు ప్రయత్నిస్తాం. వచ్చే ఖరీఫ్ నాటికి రైతులకు అడవి ఆవుల నుంచి రక్షణ కల్పిస్తాం. అడవి ఆవులు గుంపులుగా ఉండి పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. పదిహేను రోజులలో ఆర్డీవో, ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కు నివేదిక ఇవ్వమని ఆదేశించాం.

## అనధికారికంగా ట్యాంకర్ల ద్వారా తాగునీటి తరలింపు

### - ఉద్యోగిని విధుల నుండి తొలగించి ఇతర విభాగంలో విధులు కేటాయించాలి ఎస్ఈని ఆదేశించిన కమిషనరు

**గుంటూరు కార్పొరేషన్,మార్చి 19 ప్రభాతవార్త:** గుంటూరు నగరపాలక సంస్థ రిజర్వాయర్ల నుండి అనధికారికంగా త్రాగునీటి తరలింపుని నిలిపివేయాలని, తమ రోజువారీ పర్యటనల్లో, ఆకస్మికంగా రిజర్వాయర్లను తనిఖీ చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ బిఆర్ స్టేడియం రిజర్వాయర్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ట్యాంకర్ల ద్వారా నీటి తరలింపును పరిశీలించి, రిజిస్టర్ ప్రకారం ఆయా ట్యాంకర్లు నీటి సరఫరా చేసినట్లు నమోదు చేసిన ప్రగతి నగర్ కు నేరుగా వెళ్లి స్థానికులను అడిగి తెలుసుకొని, రిజిస్టర్ లో ట్యాంకర్ల ట్రిప్పుల నమోదు నిర్లక్ష్యంపై సంబందిత ఆప్కాస్ ఉద్యోగిని తక్షణం సదరు విధుల నుండి తొలగించి ఇతర విభాగంలో విధులు కేటాయించాలని ఎస్ఈ ని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరాపై ఇంజినీరింగ్ అధికారులు



ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రిజర్వాయర్ల నుండి ట్యాంకర్ల ద్వారా నీటి అనధికార విక్రయాలు చేస్తున్నారని, తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆకస్మికంగా రిజర్వాయర్ల తనిఖీలు చేస్తామన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సి వస్తే ట్యాంకర్ నంబర్, డ్రైవర్ వివరాలు, ట్రిప్పులు, సరఫరా చేసిన ప్రాంతం, ప్రజల సంతకాలు, ఫోన్ నంబర్లను పక్కాగా రిజిస్టర్ లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. కీలకమైన త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యంగా ఉంటే ఇంజినీరింగ్ అధికారులపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. బిఆర్ స్టేడియం రిజర్వాయర్ లో పైప్ లైన్ లీకు మరమత్తు చేపట్టి నీటి వృధాని అరికట్టాలన్నారు. సుద్దపల్లి డొంక రోడ్ ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అనంతరం బాలాజీ నగర్, యానాది కాలని, రాజీవ్ గృహ కల్ప ప్రాంతాన్ని పరిశీలించి, బాలాజీ నగర్ లో ఖాళీ స్థల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, రాజీవ్ గృహకల్ప, యానాదీ కాలనీల్లో నూతన డ్రైన్, రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని ఏఈని ఆదేశించారు.పర్యటనలో కార్పొరేటర్ చిష్టి, డిఈఈ నాగభూషణం, ఎస్ఎస్ రాంబాబు, ఏఈలు, టిపిఎస్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

**నిర్దేశిత సమయానికి ఆహారం అందించాలి...**

అన్న క్యాంటీన్లలో ప్రతిరోజు నిర్దేశిత సమయానికే ఆహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ ఆదేశించారు. బుధవారం బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, ప్రజలతో మాట్లాడి, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లను ప్రతిరోజు నిర్దేశిత సమయానికి ఆహారం అందించాలన్నారు. క్యాంటీన్ల వద్ద మౌలిక వసతుల కల్పన పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. క్యాంటీన్లకు వస్తున్న పేదవారికి ఎవ్వరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదని, అందుకు తగిన విధంగా ఆహారం సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించాలన్నారు. ప్రజలు క్యాంటీన్ లో అందే ఆహారంపై తమ అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా తెలియ చేయవచ్చన్నారు.

## 10వ తరగతి పరీక్షాకేంద్ర్రాలను తనిఖీ చేసిన పల్నాడుజిల్లా కలెక్టర్

**నరసరావుపేట, మార్చి 19 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో బుధవారం పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సందర్శించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, మండల విద్యాశాఖాధికారులు, ఇన్విజిలేటర్లు వారి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి వివరాలు తీసుకున్నారు. త్రాగునీరు, ప్రాథమిక చికిత్స కేంద్రం అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన సిబ్బందిని పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



అరుణ్‌బాబుతో పాటు అధికారులు ఉన్నారు.

**ఉపాధిహామీ పనులు, సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్ ...**

నకరికల్లు మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను, రీ సర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ అరుణ్‌బాబు పరిశీలించారు. ఉపాధిహామీ పనులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు వెళ్ళి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వేతనాల గురించి ఆరా తీశారు. నిబంధనల ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మండలంలో రీ సర్వేకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. రైతులను పిలిచి వారికి సర్వేకు సంబంధించిన అన్ని వివరాలు అందుతున్నాయా లేదా అని కలెక్టర్ అరుణ్‌బాబు తెలుసుకున్నారు.

## ఎమ్మెల్సీ పదవికి మర్రిరాజశేఖర్ రాజీనామా

**చిలకలూరిపేట, మార్చి19, ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యత్వానికి, మర్రిరాజశేఖర్ బుధవారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను మండలి ఛైర్మన్ మోషనురాజుకు అందజేశారు. ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ గా మర్రిరాజశేఖర్ ఎంపికైయ్యారు. 2029 మార్చి వరకు మర్రిరాజశేఖర్ పదవీకాలం ఉంది.



### జలజీవన్ మిషన్ క్రింద బాపట్లజిల్లాకు

## 149 కోట్ల రూపాయలతో 337 పనులు మంజూరు

**బాపట్ల, మార్చి19,ప్రభాతవార్త:** జలజీవన్ మిషన్ క్రింద జిల్లాకు 149 కోట్ల రూపాయలతో337 పనులు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో డిస్ట్రిక్ వాటర్ శానిటేషన్ మిషన్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ క్రింద ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులకు చెప్పారు. జిల్లాలోని సమగ్ర నీటి సరఫరా పథకాలను, త్రాగునీటి బోర్ల మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలోని త్రాగునీటి పథకాలను మరమ్మత్తులు చేపడ్డానికి గుంటూరు ప్రకాశం జిల్లా పరిషత్ 15 ఆర్థిక సంఘం నిధులు ఎంత వచ్చాయి ఎంత విడుదల చేశారు అనే విషయాలను సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే త్రాగునీటి పథకాలకు బోర్ల మరమ్మత్తులకు గ్రామస్థాయిలో పంచాయతీలకు 15 ఆర్థిక సంఘం నిధులు ఎంత మంజూరు అయ్యాయిఅనే విషయాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మరమ్మతులకు గురైన అంగన్ వాడి కేంద్రాలలో టాయిలెట్లను మరమ్మత్తులు చేపట్టడానికి ప్రతిపాదన తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలో మురుగునీటి కాలువల నిర్మాణాలకు గ్రామ పంచాయతీకి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మంచినీటి పథకాలను సాగర్ కాలువ ద్వారా పూర్తిస్థాయిలో నింపుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. సముద్ర తీరంలో 6 బీచ్ లు ఉన్నాయని వాటి వద్ద 10బయో టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయవలసిందిగా పంచాయతి అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు



నిర్మించుకోవడానికి ఎంపీడీఓ లు ప్రతిపాదనలు తయారుచేసి పంపాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీల్లో త్రాగునీరు కలుషితం కాకుండా ప్రతినెల మెడికల్ అధికారులు వాటర్ టెస్టింగ్ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణనీటిసరఫరా శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ అనంత రాజు, జిల్లా పంచాయ తీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి, జిల్లావ్యవసాయ శాఖఅధికారి రామకృష్ణ, గుంటూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ కృష్ణ, ప్రకాశం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్లకు ఐడిలను పోస్టు ద్వారా, బిఎల్ఓల ద్వారా పంపండి : విజయవాడ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,మార్చి ,19 ప్రభాతవార్త:** నూతన ఓటర్లకు ఓటర్ ఐడిని పోస్ట్ ద్వారా కాని వారి బిఎల్ఓల ద్వారా కాని పంపిణీ చేసేటట్లు చర్యలు తీసుకోవాలని కమీషనర్ ధ్యానచంద్ర ఎఇ,ఆర్ఓలకు ఆదేశాలు జారీ చేసారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకనుగుణంగా కమీషనర్,సెంట్రల్ నియోజక వర్గ ఎలక్టోరల్ ఆఫీసర్ ధ్యానచంద్ర అధ్వర్యంలో కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉన్న తన ఛాంబర్లో రాజకీయ పార్టీల ప్రతినిథులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల సంఖ్య 1200 దాటిన ప్రాంతాల్లో సమీపం లోని పోలింగ్ స్టేషన్‌లను మార్పులు చేయాలనే విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. ఏఈఆరోవలను బిఎల్ఓతో ఒక సమావేశం నిర్వహించి పోలింగ్ బూతులను బిఎల్ఓతో పరిశీలించి వసతులన్నీ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లకు దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాల నుండి దగ్గరగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు మార్చాల్సిందిగా పొలిటికల్ పార్టీ ప్రతినిథులు ఈ సందర్భంగా ఆయనను కోరారు. గేటెడ్ కమ్యూనిటీలో కాలనీలోని ఓటర్లకు ఆ ప్రాంతంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను కేటాయిస్తే ఓటరుల పూర్తి స్థాయిలో ఓటు వేసే అవకాశం ఉంటుందని చర్చించారు.



సిస్టమాటిక్ ఓటర్ల ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రానిక్ పార్టిసిపేషన్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించాలని ఈ సమావేశంలో చర్చించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొక్వాల్ ,రాజకీయ ప్రతినిథులు ఎన్.నర్సిం హారావు (ఐఎన్‌సి), వీరభద్రరావు (సిపిఐ),వినోద్ కుమార్ (బిఎస్పీ), తరుణ్(బిజెపీ), సాంబశివ రావు(టిడిపి )సుందర్‌పాల్(వైఎస్సార్‌సిపి) పరమేశ్వం ాావు(ఏఏపీ),విజయవాడ నగర పాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌విప్రసాద్,జోనల్ కమీషనర్ కె.ప్రభుదాస్,సూపరింటెండింగ్ ఇంజనీం ్(ప్రాజెక్ట్స్), పి.సత్యకుమారి,సెంట్రల్ తహసిల్దార్ ఎం.వెంకట్రామయ్య,నార్త్ తహసీల్దార్ ఎం.సూర్యారావు ,డిప్యూటీ తహసీల్దార్ సెంట్రల్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల రైల్వే స్టేషన్‌లో గూడ్స్ వ్యాగన్ నిలుపుదలకు అనుమతులు మంజూరు చేసిన రైల్వేశాఖ

**బాపట్ల, మార్చి19,ప్రభాతవార్త:** బాపట్ల రైల్వే స్టేషన్ లో గూడ్స్ వ్యాగన్ నిలుపుదలకు రైల్వే శాఖ అనుమతి ఇచ్చింది.ఈ సందర్భంగా నూతనంగా రైల్వే స్టేషన్‌లో అగనున్న గూడ్స్ వ్యాగన్‌ను గురువారం ఉదయం గం. 8.30 లకు మొదటి వ్యాగన్ కు బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ .జిల్లా కలెక్టర్ వెంకటమురళీలు స్వాగతం పలకనున్నారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతి నిధులు, అధికారులు బాపట్ల నుండి బియ్యం మరియు ఇతర ఎగుమతులు దిగుమతులు కొరకు బాపట్ల రైల్వే స్టేషన్ లో గూడ్స్ వ్యాగన్ నిలుపుదలకు వ్యాగన్ పాయింట్ కి రైల్వే శాఖ అనుమతులు మంజూరు చేసింది.



### ఆర్టీసి బస్టాండ్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో

## మంచినీటి చలివేంద్రం ఏర్పాటు

**తిరువూరు, మార్చి 19, ప్రభాతవార్త :** తిరువూరు ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రం చార్టర్ ప్రెసిడెంట్ కంచర్ల ముత్యప్రసాద్



ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. 100 రోజుల ఈ వేసవి చలివేంద్రానికి అవసరమైన ఆర్థిక సహకారాన్ని కీర్తిశేషులు నాళ్ళా కనకదుర్గ జా ్ఞపకార్థం వారి కుమారుడు నాళ్లా సాయి ప్రసాద్ అందించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన లయన్ కంచర్ల ముత్య ప్రసాద్ మరియు దాత లయన్ నాళ్ళా సాయిప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏపిఎస్ఆర్టీసి అసిస్టెంట్ మేనేజర్ ఆశాజ్యోతి, అధ్యక్షులు పివిరావు, సెక్రటరీ నాగుబండి శ్యాం సుందరరావు, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం, గంజా కృష్ణమోహన్, నాగుబండి ప్రకాష్‌రావు, కోరుకొండ గంగాధరరావు, జంగాల మురళీకృష్ణ, కొత్తూరు ప్రసాద్, నాగుబండి రాజేశ్వరరావు, పి రామసీత, పురప్రముఖులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## కోడెల స్టేడియంలో సౌకర్యాలు మెరుగుపరచాలి

### శాప్ ఛైర్మన్ ఎ.రవినాయుడుకు డాక్టర్ కోడెల శివరామ్ వినతి

**నరసరావుపేట, మార్చి 19 ప్రభాతవార్త :** శాప్ ఛైర్మన్ ఎ.రవినాయుడుకు బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివరామ్ మాట్లాడుతూ స్టేడియంలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. తక్షణమే స్విమ్మింగ్ ఫూల్, సింతటిక్ టెన్నీస్ కోర్టులు, వాకింగ్ ట్రాక్, మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం, స్పోర్ట్స్ హాస్టల్ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయసాధన మేరకు స్టేడియం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా స్టేడియం అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. క్రీడాకారులకు సదుపాయాలు కల్పించాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ విజ్ఞప్తి చేశారు.



## క్రీడాంధ్రప్రదేశ్ దిశగా ప్రభుత్వ తొలిఅడుగు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మార్చి19, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం ప్రభుత్వం మూడురోజుల పాటు క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించాలన్న ఆలోచనచేయటం, పాత సాంప్రదాయాలను పునరుద్ధరించటం మంచి విషయం అని మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటిపుల్లారావు అన్నారు. ప్రజాప్రతి నిధుల కోసం మూడు రోజులు నిర్వహించనున్న సాంస్కృతిక, క్రీడా పోటీల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ సభాపతి అయ్యన్న పాత్రుడు ఆలోచన స్వాగతిస్తున్నామని, సభ్యులందరూ ఈ క్రీడల్లో పాల్గొనాలని ప్రత్తిపాటి కోరారు.విజయవాడలోని డి.ఆర్.ఆర్ మున్సిపల్ స్టేడియంలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీలలో ప్రత్తిపాటి, టి.జె భరత్ జట్టులు విజయం సాధించారు.



## నేడు అవగాహనలో హాస్యవల్లరి

**గుంటూరు కల్చరల్,మార్చి 19,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ప్రతినెలా నిర్వహిస్తున్న హాస్యవల్లరి సాహిత్య కార్య క్రమాలు మార్చి 20వ తేది గురువారం సాయంత్రం 6గంటలకు అవగాహన కార్యాలయంలో నిర్వహించ బడుతుంది.ఈ కార్యక్రమంలో పలువురు హాస్య ప్రియులు పాల్గొన్న తమజోక్స్,హాస్య,వ్యంగ్య రూపకాలు,మ్యాజిక్,మిమిక్రీ హాస్యపాటలతో ప్యారడీలతో అలరిస్తారు.

## పెదకూరపాడు నియోజకవర్గంలో మంజూరైన ఆర్‌ఓబిలు

**పెదకూరపాడు, మార్చి 19 ప్రభాతవార్త :** పెదకూరపాడు నియోజకవర్గంలో మూడు ఆర్ఓబిలు మంజూరయ్యాయి. కేంద్రమంత్రి అశ్వినివైష్ణవ్‌కు బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు కృతజ్ఞతలను తెలియజేశారు. సత్తెనపల్లి - అమరావతి రోడ్డులో, వెన్నాదేవి - కంకణాలపల్లి రోడ్డులో, దాచేపల్లి - కేసానుపల్లి మార్గంలో ఆర్ఓబిలు మంజూరు కావడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో, నిరంతర ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు ఈ ఆర్ఓబిల నిర్మాణం ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు.



# రైతులకు బ్యాంకర్లు అధిక రుణ సౌకర్యం కల్పించాలి

**బాపట్ల, మార్చి19,ప్రభాతవార్త:** జిల్లాలో వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు బ్యాంకర్లు అధిక రుణ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలకు రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలన్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నందున నిరుపేదల జీవనోపాధి పెంచడానికి రుణ సౌకర్యం కల్పించాలన్నారు. బ్యాంకు అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా రుణ పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం సూర్య ఘర్, చేనేతలకు ముద్ర రుణాలు, అన్ని విభాగాల కార్పొరేషన్ రుణాలు, కిసాన్ డ్రోన్స్, ఎన్ ఎల్ ఎం పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలన్నారు. గేదెల బీమా కొరకు పశుబీమా పథకం అమలుపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఉత్పత్తి రంగాల అభివృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని కలెక్టర్ వెంకట మురళి



తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అన్ని రంగాలకు కలిపి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ.10,054 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.9,321 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రూ.1,154 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.862 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.514 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.168 కోట్లు పంపిణీ చేశామన్నారు. మిగిలినవి ఇతర రంగాలకు రుణాలు అందజేశాన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.13,444 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని బ్యాంకర్లకు లక్ష్యాలను నిర్దేశించగా 93.50 శాతానికి చేరినట్లు వివరించారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.12,569 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. గడిచిన రెండు నెలలు, రానున్న 20 రోజుల్లో నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని తెలిపారు. కౌలు రైతులకు రూ.100 కోట్లు రుణాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 1. 89 లక్షల మంది కౌలు రైతులకు కార్డులు జారీ చేశామన్నారు. వారికి ప్రస్తుతం రూ.55 కోట్లు రుణం ఇవ్వగా, పంట రుణాలు అందించాలన్నారు. 7,900 చేనేత కుటుంబాలకు రుణ సదుపాయం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పొదుపు మహిళా సంఘాలకు లక్ష్యం మేరకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. ముద్ర రుణాల మంజూరులో ప్రస్తుతం 44.40 శాతం లక్ష్యం కాగా, నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని పలు సూచనలు చేశారు. నిరుపేదల జీవనోపాధి వృద్ధి కలగాలంటే రుణాల లక్ష్యాలు మరింత అధికం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న అంశాలపై బ్యాంకర్లు దృష్టి సారించి సహకరించాలన్నారు. ఈ సమావేశం ఆర్.బి.ఐ ఎల్డీఓ అభిషేక్, నాబార్డ్ డీడీఎం రవికుమార్, ఎల్ డి ఎం శివకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పనులు వేగవంతం చేయాలి

### -జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ

**పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త:** రీ సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది విఆర్వోలతో సమన్వయం చేసుకొంటూ, రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తూ రీ సర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ ఆదేశించారు. మండల పరిధిలోని వల్లభరావుపాలెంలో జరుగుతున్న రీ సర్వే పనులను ఆయన బుధవారం సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన సరిహద్దులను సక్రమంగా నిర్వహించారా..?లేదా..?అన్న విషయాలను స్వయంగా రోవర్లద్వారా పరిశీలించారు. బ్లాక్ నెం.10లోలని సర్వే నెం.430 సరిహద్దులను తిరిగి నిర్ధారించే క్రమాన్ని పరిశీలించారు. బ్లాక్ నెం.4లోని సర్వే



నెం.127లోని ఎ.7.63సెంట్ల విస్తీర్ణము గల లాంగ్ నారోఫీల్డ్‌లను రోవర్ల ద్వారా సరిహద్దులు నిర్ణయించే క్రమాన్ని పరిశీలించారు. అనంతరం సర్వే నిర్వహిస్తున్న టీములతో, సిబ్బందితో పంచాయితీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. గ్రామ రెవెన్యూ అధికారులు చేస్తున్న ఎఫ్‌పిఓఎల్‌ఆర్ పనితీరును, గ్రామ సర్వేయర్లు చేస్తున్న క్యూజిఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో రోజువారి పనితీరును పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వెంట తెనాలి సర్వే ఇన్‌స్పెక్టర్ పి.పార్ధసారథి, మండల తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, తదితరులున్నారు.

# 31 తో టెండర్ కాలం పూర్తి అధికారుల చర్యలు శూన్యం

**పెదకూరపాడు, మార్చి 19 ప్రభాతవార్త :** టెండర్ల కాలం పూర్తయ్యే సమయం ఆసన్నమైనప్పటికీ అనుమతులు లేని చోట పడవ



ప్రయాణం కొనసాగుతూనే ఉందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని ధరణికోట పరిసర ప్రాంతాల్లో పడవ తిప్పుకునేందుకు జెడ్పీలో రూ.76 వేలకు టెండర్ పాడి, నేడు అందుకు విరుద్ధంగా పాట దారున్ని పక్కనపెట్టి అమరావతి నుంచి చెవిటికల్లు వైపుకు అనుమతులు లేకుండా పడవ ప్రయాణం సాగిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఎంపిడిఓ, తహశీల్దార్, సి.ఐ.లు పరిశీలించినప్పటికీ చర్యలు శూన్యం. మార్చి 31తో టెండర్ కూడా పూర్తవుతుందని వారన్నారు. అనుమతులు లేకుండా లైసెన్స్ లేకుండా సరైన ప్రదేశంలో కాకుండా పడవ తిప్పే వారిపై చర్యలు తీసుకోలేని అధికారులపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

రాజుపాలెం, మార్చి 19 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన సంఘటన మండల కేంద్రమైన రాజుపాలెం సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులకు అందిన సమాచారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన షేక్.లాల్‌అహ్మద్, శ్రీనివాసరావులు పిడుగురాళ్ళ పట్టణానికి చెందిన బంధువుల ఇంట్లో జరుగుతున్న వేడుకకు కారులో వెళ్తున్నారు. రాజుపాలెం గ్రామ సమీపంలోకి వారు చేరుకుంటున్న తరుణంలో హైదరాబాద్ నుండి మాదల గ్రామానికి వడ్లమూడి ఖాజాబాబు తన తండ్రి అంత్యక్రియల నిమిత్తం కారులో వెళ్తున్నారు. రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనడంతో వాహనాలలో ముగ్గురు గాయపడ్డారు. ఎస్.ఐ.వేణుగోపాల్ సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు సేకరించారు.

# లిక్కర్ లారీ బోల్తా

**యడ్లపాడు, మార్చి 18, ప్రభాతవార్త :** జాతీయ రహదారి యడ్లపాడు గ్రామం వద్ద లిక్కర్ లారీ బోల్తా కొట్టిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి స్దానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా శింగరాయకొండ నుండి మద్యం లోడుతో సామర్ల కోట వెళుతున్న సమయంలో మద్యం లారీ డ్రైవర్ నిద్రమత్తు కారణంగా వాహనాన్ని రోడ్డు మార్జిన్ పై అపి నిద్రిస్తున్న తరుణంలో వెనుక నుండి మరో లారీ ఢీకొనటంతో మద్యం లారీ జాతీయ రహదారిపై నుండి



పక్కనే ఉన్న సర్వీస్ రోడ్డుపై పడిపోవటం జరిగింది. ప్రమాద సంఘటనలో మద్యం లారీ డ్రైవర్‌కు స్వల్పగాయాలు అయ్యాయని తెలిపారు. మద్యం సీసాలు పగిలి బయటకు వస్తుందన్నారు. దీనిని ఎక్సైజ్ అధికారులు పరిశీలించిన పిదప వాహనాన్ని తొలగించటం జరుగుతుందని తెలిపారు.

# పన్నుల వసూళ్ళను వేగవంతం చేయండి : కమిషనర్

**నరసరావుపేట, మార్చి 19 ప్రభాతవార్త :** నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో ఆస్థి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి ఛార్జీల బకాయిల వసూళ్ళను వేగవంతం చేయాలని కమిషనర్ ఎం.జశ్వంత్‌రావు ఆదేశాలిచ్చారు. బుధవారం రెవిన్యూ, సచివాలయ అధికారులతో



ఆయన సమావేశం నిర్వహించారు. నూరుశాతం బకాయిలు లక్ష్యంగా ముందుకు వెళ్ళాలన్నారు. బకాయిలు ఉన్న ప్రతి ఒక్క ఇంటి యజమానిని కలిసి పన్నులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 31 నాటికి నూరుశాతం పన్ను వసూళ్ళు జరగాలన్నారు. ఎప్పటికప్పుడు రెవిన్యూ, సచివాలయ అధికారులు పన్ను వసూళ్ళపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కమిషనర్ జశ్వంత్‌రావు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ బి.కనకారావు, ఆర్.ఐ. శ్రీనివాసరావు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు బెయిలీబాబు, జహంగీర్ పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

**వినుకొండ, మార్చి19, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్ హాజరై కార్యక్రమ



దాత వినుకొండ బీఈడి కాలేజి కరస్పాండెంట్ గాలి శ్రీనివాసరావును అభినందించి సత్కరించారు. పట్టణ పరిశుభ్రతకు నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విహెచ్‌పి నాయకులు భాగవతుల రవికుమార్, గజవల్లి నాగపవన్‌కుమార్, గంటారావు, భవనాసి సాంబశివరావు, భద్రయ్య, రత్నాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం

**నరసరావుపేట టౌన్, మార్చి 19 ప్రభాతవార్త :** తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ పథకాలపై సమీక్షా సమావేశాన్ని వ్యవసాయశాఖ మండల అధికారి నరేంద్రబాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ వేణుగోపాల్ హాజరయ్యారు. అధి



కారులు మాట్లాడుతూ గ్రామ వ్యవసాయాన్ని లాభ సాటిగా ఉంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రేషన్, పి-4 సర్వేపై మాటా ్లడారు. కౌలు రైతుల గురించి, క్రాఫ్ కటింగ్ ప్రయో గాలపై సిబ్బందికి వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి బ్రహ్మయ్య, ఏఎస్ఓ నాగేంద్రబాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంటిలో చోరీకి విఫలయత్నం

**యడ్లపాడు, మార్చి 18, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని ఎన్టీఆర్ బోమ్మ వద్ద తాళం వేసిన ఇంటిని చోరీచేసేందుకు దొంగ విఫలయత్నం చేసిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి స్దానికులు తెలుపుతున్న వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పోపూరి సాంబయ్య దని, అయితే ఇతని ఇద్దరు పిల్లలు ఎన్‌అర్‌ఐలు అని అయితే ఇతను కొంత కాలం గ్రామంలోనే మరి కొంత కాలం హైదరాబాదులో ఉంటూ ఉంటాడని, ఇదే అదునుగా దొంగలు చోరీకి విఫలయత్నం చేయటం జరిగింది. మేయిన్ డోర్ తాళం పగల కొట్టి ప్రయత్నించగా డోర్‌కు సెంటర్ లాక్ ఉండటంలో రాకపోవటం విఫలం చెంది వెళ్లిపోయారు. వచ్చి వెంటనే ఇంటి అవరణలో ఉన్న సీసీ కెమారాలను పక్కకు తిప్పి జాగ్రత్తలు



తీసుకున్నారు. అయితే ఇంటి పరిసరాలలో మరి కొన్ని సీసీ కెమారాలు ఉన్నాయని వారంటున్నారు. అయితే గతంలోనూ ఇదే ఇంటిలో మూడు నుండి నాలుగు సార్లు చోరీ జరిగిందని, తొలిసారి భారీగా చోరీజరిగిన తదుపరి ఏమీ పోలేదన్నారు. సంఘటనకు సంబంధించి సీసీ ఫుటేజ్‌తో పోలీసులకు ఫిర్యాదుచేయటం జరిగిందని తెలిపారు. సంఘటన ప్రాంతాన్ని పోలీసులు పరిశీలించారన్నారు.

# పత్రాలు లేని వాహనాలపై అపరాధ రుసుము

**కొల్లూరు, మార్చి 19 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని ఆవులవారిపాలెంలో సరైన పత్రాలు లేక పోవడంతో మూడు లారీలు, రెండు ట్రాక్టర్ వాహనాలపై అపరాధ రుసుమును విధించినట్లు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పి.అంకమ్మరావు తెలిపారు. బుధవారం వెహికల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ వాహనాల తనిఖీల్లో భాగంగా కొల్లూరు మండలంలోని సరైన పత్రాలు ఫిట్నెస్, అధిక లోడు, పరిమితకు మించి ప్రయాణికులను తరలించడం లాంటి విషయాలను గుర్తించి అట్టి వాహనాలపై అపరాధ రుసుములు విధించినట్లు ఆయన తెలిపారు. వాహనదారులందరూ తమ వెంట సంబంధిత పత్రాలను ఉంచుకోవాలన్నారు. లైసెన్సులు లేకుండా వాహనాలు



నడపరాదన్నారు. లోడు లారీలు, ట్రాక్టర్లపై పట్టాలను తప్పని సరిగా కప్పివేయాలని అన్నారు. వీటిలో ఏది లేకపోయినా అట్టి వాహనాలపై అపరాధ రుసుము లేక కేసులు నమోదు చేసి సీజ్ చేస్తామని అన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్

**పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ టెక్స్‌టైల్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గోవర్ధనరావు చిలుకోటి అనే అధ్యాపకుడికి టెక్స్‌టైల్ టెక్నాలజీ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ



పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్యారక్టరైజేషన్ ఆఫ్ టైఫా అంగస్టిఫోలియా ఏ లీఫ్ ఫైబర్స్ ఎక్స్‌ట్రాక్టెడ్ బై కెమికల్ ప్రాసెస్ అండ్ ఇట్స్ అప్లికేషన్స ఇన్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలిపారు. ఈయనకు విజ్ఞాన్స యూనివర్సి టీలోని కెమికల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రమేష్‌నాయుడు గైడ్‌గా వ్యవహరించారని చెప్పారు. ఈయన తన పరిశోధనలో భాగంగా ఒక ఎస్‌సీఐ, ఒక స్కోపస్ పేపర్ పబ్లిష్ చేశారని తెలిపారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గోవర్ధనరావు చిలుకోటిని వర్సిటీ వీసి పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# సేవయే సమాజంలో గుర్తింపు : తహశీల్దారు అర్జున్‌నాయక్

**రెంటచింతల, మార్చి 19 ప్రభాతవార్త:** సేవే అభిమతంగా నిర్వహించే కార్యక్రమాల ద్వారా స్వచ్ఛంద సంస్థలకు సమాజంలో గుర్తింపు సాకారమవుతుందని మండల తహశీల్దారు



ఎం.అర్జున్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం రెంటచింతల ప్రధాన రహదారి పక్కన మీ సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని సీనియర్ తెదేపా నేత గొంటు ఆదిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం తహశీల్దారు మాట్లాడుతూ వేసవి ఎండల నేపథ్యంలో బాటసారులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమన్నారు. గత ఆరు సంవత్సరాలుగా వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న ఫ్రెండ్స్ ఇన్ నీడ్ ఫౌండేషన్ నిర్వాహకులను ఆయన అభినందించారు. వేసవి కాలంలో గ్రామాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని కోరారు. చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన దాత గూలి శ్రీనివాసరెడ్డికి, ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో వీఆర్వోలు నాసరరెడ్డి, విఘ్నేష్, నాసరయ్య, అభిరామ్ గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత జూట్ ఉత్పత్తుల తయారీ, శిక్షణ

రాజుపాలెం, మార్చి 19 ప్రభాతవార్త : ఉచిత జూట్ ఉత్పత్తుల తయారీ, శిక్షణా కార్యక్రమాన్ని రాజుపాలెం మండలంలోని కొండమోడు గ్రామం నందు బుధవారం ప్రారంభించారు. సిఎస్ఆర్




డైరెక్టర్ డాక్టర్ బి.బబిత పాల్గొని మాట్లాడారు. నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందించడంతో పాటు సామాజిక సేవా శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలోని ముస్లిం మైనార్టీ మహిళలకు ఈ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. సమాజ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.వెంకటరమణ, శిక్షకురాలు పి.దుర్గా, కెవిఎస్ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బి.మస్తాన్‌రావు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో పోస్టరు ఆవిష్కరణ

**నరసరావుపేట క్రైం, మార్చి 19 ప్రభాతవార్త :** డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్లను వన్‌టౌన్ సి.ఐ. విజయ్‌చరణ్, ఎస్.ఐ.లు అరుణారెడ్డి, వారి సిబ్బంది స్థానిక బస్టాండ్ వద్ద బుధవారం ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు




తెలియజేశారు. యువకులు డ్రగ్స్ వలలో పడవద్దన్నారు. మత్తు పదార్ధాల వలన కలిగే అనర్ధాలను తెలియజేశఉ. పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ సమాచారం ఏమైనా ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ మత్తులో ఎన్నో నేరాలు జరుగుతున్నాయన్నారు. డ్రగ్స్ వ్యసనానికి బానిసైనవారు తమ జీవితాలను అంధకారం చేసుకోవడంతో పాటు ఎదుటివారి జీవితాలను సైతం చీకటిమయం చేస్తున్నారని సి.ఐ. విజయ్‌చరణ్ తెలియజేశారు. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి జరుగుతుందని సి.ఐ. విజయ్‌చరణ్ తెలియజేశారు.

# ఏపీఆర్‌జేసీ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోండి : ప్రినిసిపల్ సరోజిని

**విజయపురిసౌత్, మార్చి 19 ప్రభాతవార్త:** విజయపురిసౌత్‌లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నోటిఫికేషన్ వెలువడినట్లు ఏపీఆర్‌జేసీ ప్రిన్సిపల్ ఎన్.సరోజిని తెలిపారు. ఏపీఆర్‌జేసీ ప్రవేశాల కోసం ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏపీఆర్‌జేసీ సెట్ 2025 ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 25న అన్ని జిల్లా కేంద్రాల్లో జరుగుతుందన్నారు. ఈ నెల 31వ తేదీలోపు ఫీజు రూ.300 ఆన్‌లైన్ ద్వారా చెల్లించి, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కళాశాలలో మొత్తం నాలుగు గ్రూపులు ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ విభాగాలు ఉన్నాయన్నారు. గురుకుల జూనియర్ కళాశాలలలో నాణ్యమైన విద్య, ఉచిత హాస్టల్, ఉచితంగా నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు ఇస్తారన్నారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థులకు జేఈఈ మెయిన్స్, నీట్, సీఏ సీపీటీ కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యాబోధన అందుతుందన్నారు. విజయపురిసౌత్‌లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల (జనరల్ బాలురు)ను 1975 స్థాపించగా, ఇక్కడ చదివిన ఎందరో విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, ఇంజినీర్లు, డాక్టర్లు, సీఏలుగా ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారన్నారు. కావున విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోపు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

# కుట్టుమిషన్లు సద్వినియోగం చేసుకోవాలి

### -కార్డ్స్ సంస్థ డైరెక్టర్ స్వర్ణలతాదేవి

**పిడుగురాళ్ల, మార్చి 19 ప్రభాతవార్తః** కార్డ్స్ సంస్థ ఆధ్వర్యాన పంపిణీ చేసిన కుట్టుమిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కార్డ్స్ సంస్థ డైరెక్టర్ ఎం స్వర్ణలతాదేవి అన్నారు. పట్టణంలోని లెనిన్ నగర్‌లో బుధవారం 9 మంది మహిళలకు కుట్టుమిషన్లను అందించారు. ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీను



మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రాక్ స్కూల్ హెచ్‌ఎం పి లత, మేరి, అనిత, షేక్ సైదా, మస్తాన్‌వలి, కొట్టు బాషా, పఠాన్ ఖాసీ, దయామణి, సనీత, షేక్ అబ్ధులన రహీం తదితరులు పాల్గొన్నారు.

# 23న జాబ్‌మేళా



పిడుగురాళ్ల, మార్చి 19 ప్రభాతవార్తః నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో పట్టణంలోని వివేకానంద పబ్లిక్ స్కూల్‌లో ఈనెల 23వ తేదీన అర్వత్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యాన జాబ్‌మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం టీఎస్‌రెడ్డి విద్యా సంస్థల ఆధ్వర్యాన అర్వత్ కంపెనీ ప్రతినిధులు జాబ్‌మేళా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ యలమందారెడ్డి మాట్లాడుతూ జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం సెల్ ః 7075236238ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్ యలగాల కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేరంచేసిన వారికి శిక్ష పడినప్పుడే భాదితులకు న్యాయం జరిగినట్లు : బాపట్లజిల్లా ఎస్పీ

**బాపట్ల, మార్చి19, ప్రభాతవార్త:** మహిళను హత్య చేసిన కేసులో నిందిదుడికి బాపట్ల 4వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కె.శ్యాంబాబు బుధవారం యావజ్జీవ కారాగార శిక్ష, రూ.10వేలు అపరాద రుసుమును విధించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ దూడి మాట్లాడుతూ బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2013మార్చిలో సూర్యలంక సముద్రతీర ప్రాంతంలో జరిగిన మహిళ హత్య కేసులో నిందితుడికి యావజీవ కారాగార శిక్షను విధిస్తున్నట్లు కేసు పై తీర్పు వెలువరించటం జరిగిందన్నారు. చంద్రగూడెం గ్రామానికి చెందినది మృతురాలు బొల్లిపోగు రాణి తండ్రి ప్రసాద్ 10వ తరగతి వరకు చదివి ఆ తరువాత చదువును ఆపివేసిందిని 2012 సంవత్సరంలో గుంటూరులోని చైతన్య కళాశాలలో కేర్ టేకర్‌గా చేరిందన్నారు. అక్కడే నిందితుడు గారపాటి రాజశేఖర్ తండ్రి బాబురావు, 21 సంవత్సరాలు వయస్సు కలిగిన ఎలక్ట్రిషయన్ గా పనిచేస్తు వుండేవాడని అందువల్ల ఇద్దరికీ పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న చైతన్య కళాశాల అధికారులు ఆమెను తమ స్వగ్రామానికి పంపించారు. 2013 సంవత్సరంలో సంక్రాంతి పండుగ తర్వాత ఆమె గుంటూరులోని వికాస్ నగర్‌లోని ఎన్ఆర్ఐ కళాశాలలో స్టూడెంట్స్ ఇన్‌చార్జ్ గా చేరింది. కానీ రాజశేఖర్ చైతన్య కళాశాల లోనే పనిచేస్తు వుండేవాడు. వారిద్దరూ తమ సంబంధాన్ని కొనసాగించారు. ఆమె వివాహం చేసుకోవాలని అతడిని అడుగుతున్నప్పటికి ఆ ప్రతిపాదనను తిరస్కరించాడు. తరువాత 2013మార్చి22వ తేదిసాయంత్రం ఆమెను ఒప్పించి బాపట్ల మండలంలోని అడివి పంచాయతిలో మత్స్య శాఖ వారి శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్ సమీపంలోని ఏకాంత ప్రదేశానికి తీసుకువచ్చి, ఆమెతో లైంగిక కోరికను తీర్చుకున్న తర్వాత, రాజశేఖర్ పదునైన ఆయుధంతో ఆమెను పొడిచినాడు. ఆమె అతను బారి నుండి తప్పించుకుంటూ వస్తూ శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్‌లోని 3వ గది నుండి ముళ్ల పొదలపై పడి మరణించింది. మరుసటి రోజు 23వ తేదిన మద్యాహ్నం 3.30 గంటలకు మత్స్య శాఖ వారి శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్ బయట సుమారు 20 సం వయస్సు కలిగిన ఆడ మనిషి శవం మెడ వద్ద, గొంతు మీద గాయాలు కలిగి రక్తపు మడుగు లో పడి వున్నట్లు అడివి పంచాయతి విఆర్వో ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి బాపట్ల రూరల్ ఎస్.ఐ ఎ. కోటేశ్వర రావు హత్య కేసుగా నమోదు చెయ్యగా అప్పటి బాపట్ల రూరల్ సిఐ వై. రామారావు కేసు దర్యాప్తు నిర్వహించి ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వాగ్మూలం ఆధారంగా, నేరస్థలాన్ని పరిశీలించి సేకరించిన భౌతిక



సాక్షాదారాలను విశ్లేషించి హత్యకు కారకులైన నేరస్తుడి ని క్రైమ్ నెంబర్ 50/2013యు,ఎస్ 302 ఐపిసి ప్రకారం నేరం చేసినట్లు నిరూపించి అరెస్ట్ చేసినారు. అనంతరం నిపుణుల నివేదికను జతచేసి సంబంధిత కోర్టులో అభియోగ పత్రం దాఖలు చెయ్యడం జరిగింది.


బాపట్ల 4వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ లో కేసు విచారణకు రాగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు

### మహిళను హత్య చేసిన కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష
### -పది వేల రూపాయల జరిమానా

బాపట్ల డిఎస్పీ రామాంజినేయులు పర్యవేక్షణలో బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కె.శ్రీనివాస రావు, బాపట్ల జిల్లా కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ ఈశ్వర్, సెషన్స్ కోర్టు హెడ్ కానిస్టేబుల్ జి. శివయ్య లు సాక్షులు సరైన రీతిలో, నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి, సరైన సమయంలో కోర్టుకు హాజరు పరచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.శ్రీకాంత్ కోర్టులో వాదోపవాదాలు వినిపించి నిందితుడిపై మోపబడిన నేరాన్ని తగిన సాక్షాదారాలతో నిరూపించారన్నారు. బాపట్ల 4వ అడిషనల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కె. శ్యాంబాబు నిందితుడు గారపాటి రాజశేఖర్ కు యావజ్జీవ కారాగార శిక్ష మరియు పదివేల రూపాయల జరిమానా విధిస్తూ మార్చి 19 న బుదవారం తీర్పు వెలువరించారని ఆయన తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అప్పటి పోలీస్ అధికారులను, సాక్షులు నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చిన బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కె. శ్రీనివాస రావు, బాపట్ల జిల్లా కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ ఈశ్వర్, సెషన్స్ కోర్టు హెడ్ కానిస్టేబుల్ జి. శివయ్య లు, ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. శ్రీకాంత్ లను జిల్లా ఎస్పీ తుషార్ దూడి ప్రత్యేకంగా అభినందించారు. నేరం చేసిన వారికి న్యాయ స్థానంలో శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరిగినట్లు అవుతుందని, ఇటువంటి తీర్పులు వెలువడినప్పుడు నేరస్తులలో భయం అనేది ఏర్పడుతుందన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని ఈ తీర్పుతో రుజువైందన్నారు.

# నిరుపేద కుటుంబానికి బాపట్ల జిల్లా కలెక్టర్ చేయూత

**బాపట్ల,మార్చి19,ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చేయూతనందించారు. కర్లపాలెం మండలం పేరళి గ్రామానికి చెందిన దోమతోటి సందీప్ అనే యువకుడు ఎలక్ట్రీషన్ గా పనిచేస్తూ గత కొంతకాలం క్రితం విద్యుత్ స్తంభంపై విద్యుత్ షాక్ కు గురయ్యారు. సదరు



వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఇటీవల మృతుని తల్లి ప్రజా విజ్ఞప్తుల వేదికలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. చలించి పోయిన జిల్లా కలెక్టర్ ఇరువురి అధికారులను విచారణకు ఆదేశించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు దయనీయంగా ఉండడం, కుటుంబానికి జీవనోపాధి లేక ఇబ్బంధులు పడటంతో ఎలాగైనా ఆ కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మృతుని సోదరుడు దోమతోటి సునీల్ కుమార్ కు పొరుగు సేవల పద్ధతిలో ఉద్యోగాన్ని కల్పించి ఆ కుటుంబానికి అండ చూపారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో కమాటీగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. తక్షణమే ఆ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ స్వయంగా సునీల్ కుమార్ కు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజదిబోరా, తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలి : ఎమ్మార్పీయస్

**నరసరావుపేట టౌన్, మార్చి 19 ప్రభాతవార్త** : ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నేత, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల నాయకులు అతీక్‌సిద్ధికి బుధవారం అంబేద్కర్ ఆశయసాధన సమతి జాతీయ అధ్యక్షులు కాల్వ రవి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని భారత కరెన్సీపై ముద్రించాలన్నారు. బ్రిటీష్ పాలనలో రూపాయి విలువ పడిపోయిందని, మన దేశ ఆర్థి వ్యవస్థకు ముప్పు రాకుండా ఉండేందుకు అంబేద్కర్ కృషి చేశారని గుర్తు చేశారు. 1927లో రిజర్వుబ్యాంక్ ఏర్పాటు ఈ నేపథ్యంలోనే జరిగిందన్నారు. ఆర్‌బిఐ స్థాపన వెనుక వారి కృషి ఎంతో ఉందన్నారు. గత 14 సంవత్సరాల నుండి తమ ఉద్యమం కొనసాగుతుందని తెలియజేశారు. తమ వినతిపట్ల కాంగ్రెస్ నాయకులు సిద్ధికి సానుకూలంగా స్పందించారని కాల్వ రవి తెలియజేశారు.

# లోటస్ హీరో ఆధ్వర్యంలో మెగా సర్వీస్‌ను ప్రారంభించిన డిఎస్పీ

నరసరావుపేట టౌన్, మార్చి 19 ప్రభాతవార్త : పట్టణంలోని జమిందార్ ఫంక్షన్‌హాల్లో బుధవారం లోటస్ హీరో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా సర్వీస్, ఎక్స్ఛేంజ్ కార్నివాల్ కార్యక్రమాన్ని డిఎస్పీ కె.నాగేశ్వరరావు ప్రారంభించారు. హీరో ఏరియా స్పేర్స్ మేనేజర్ గణేష్ సేల్స్ ఎక్స్ఛేంజ్‌ని ప్రారంభించారు. సంస్థ అధినేతలు జితిన్‌సాయి, హీరో ఇంజనీర్లు మురారి, వెంకటేష్, మేనేజర్ ఖలీల్, ఇంజనీర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు. డిఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలను పాటించాలన్నారు. హెల్మెట్‌ను తప్పక ధరించాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే యువతకు అపరాధ రుసుం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రేపు మాజీ ఎమ్మెల్యే చిట్టినేని వర్ధంతి

**పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త:** పొన్నూరు మాజీ శాసనసభ్యులు చిట్టినేని వెంకట్రావు 24వ వర్ధంతి కార్యక్రమం ఈ నెల 21వ తేదీన జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్ బుధవారం తెలిపారు. నిడుబ్రోలు పిబిఎన్ కళాశాల రోడ్డులోని చిట్టినేని స్మృతివనం వద్ద నివాళులర్పించడం, వివిధ వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలలో, ప్రభుత్వ వైద్యశాలల్లోని రోగులకు, వృద్ధులకు, వికలాంగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. చిట్టినేని అభిమానులు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని చిట్టినేనికి ఘన నివాళులర్పించాలని కోరారు. చిట్టినేని 1989-1994 మధ్య కాలంలో పొన్నూరు ఎమ్మెల్యేగా విశేషమైన సేవలందించారన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా కూడా పనిచేశారన్నారు. పొన్నూరు పురపాలక ఆర్థిక పరిపుష్టికి దోహదపడే పథకాలకు శ్రీరారం చుట్టిన ఘనుడన్నారు. కార్యకర్తలు, నాయకులు, చిట్టినేని అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.



# లక్ష్యాన్ని నిర్ధేశించుకొని ముందుకు సాగాలి

**-నిజాంపట్టణం రెడ్‌క్రాస్ కార్యదర్శి గౌరీశంకర్**

**పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త:** విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని లక్ష్యసాధన కోసం శక్తివంచన లేకుండా పనిచేయాలని నిజాంపట్నం రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి కె.గౌరీశంకర్ సూచించారు. మండల కేంద్రమైన చేబ్రోలు ఆర్‌విఐటి, పొన్నూరు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసముపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా గౌరీశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అనుకున్నది సాధిస్తారన్నారు. కృషి, పట్టుదల, సాధించాలని తపన ఉంటే తప్పని సరిగా ఎంచుకున్న లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. లక్ష్య సాధనలో విద్యార్థులు సుఖాలను, కష్టాలను సమానంగా చూడాలన్నారు. అనుకున్నది సాధించేవరకు ఎన్ని ఆటంకాలు వచ్చినా వాటన్నింటికి వెరవకుండా ధైర్యంగా సమస్యలను పరిష్కరించుకొంటూ ముందుకు సాగాలన్నారు. కార్యసాధకుడు సాధించాలనుకున్న కార్యాన్ని సాధించేవరకు సుఖ దుఃఖాలను భయపడకూడదన్నారు. మనసులో ఒకసారి ఫిక్స్ అయితే దాన్ని చేరుకునేవరకు విశ్రమించకుండా ముందుకు సాగాలన్నారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌వి కృష్ణయ్య, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, పొన్నూరుశాఖ వైస్ ఛైర్మన్ శ్రీనివాస కిరణ్, కమిటీ సభ్యులు గణేష్, ఆర్.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ఏఎన్‌యు దూరవిద్యకోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**-ఈనెల 31తో ధరఖాస్తుల స్వీకరణ గడువు ముగింపు**

**గుంటూరు,మార్చి 18,ప్రభాతవార్త** : వర్సిటీలోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 2025 విద్యాసంవత్సరానికి సెమిస్టర్ విధానంలో వివిధ డిగ్రీ,పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేసినట్లు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు.దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 31వతేదీతో ముగుస్తుందని చెప్పారు.న్యూఢిల్లీ,యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్,డెబ్ (డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో) అనుమతి కలిగి యూజీ,పీజీ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.పీజీ ఆర్ట్స్ 11కోర్సులు,యూజీ ఆర్ట్స్ 9కోర్సులు,పీజీ కామర్స్ మేనేజ్‌మెంట్ (ప్రోగ్రామ్స్) 3కోర్సులు,యూజీ కామర్స్ మేనేజ్‌మెంట్ (ప్రోగ్రామ్స్) 3కోర్సులు,లైబ్రరీ (ప్రోగ్రామ్స్) 2 కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు.కోర్సులు,విద్యార్హతలు,ఫీజులు తదితర వివరాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యకేంద్రం అధికారిక వెబ్‌సైట్ నుండి మరియు ఫోన్ నెంబర్స్ 98484 77441, 0863-2346323 సంప్రదించవచ్చని డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు తెలిపారు.

# మాదకద్రవ్యాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు : సీఐ

**మాచర్ల, మార్చి 19 ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి ఎంతో విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ ప్రభాకరరావు అన్నారు. మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాల గురించి పట్టణ పోలీసులు వినాయకుని గుట్ట, ఇందిరమ్మ కాలనీల్లో యువత, తల్లిదండ్రులకు మంగళవారం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు పదార్ధాలకు పిల్లలు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# జెన్ జడ్ షాపర్స్‌లో మూడింతల వృద్ధి

**విజయవాడ, మార్చి 19, ప్రభాతవార్త** : అమెజాన్ ఫ్యాషన్ తమ నెక్స్ట్ జెన్ స్టోర్ కోసం గొప్ప మైలురాళ్లను వెల్లడించింది. భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఫ్యాషన్ వినియోగాన్ని ప్రదర్శించే పరివర్తనాత్మక వృద్ధి నమూనాలను తెలియచేస్తూ 2023లో ప్రారంభించబడి మిలియన్లకు పైగా ఉత్సుకతతో వినియోగదారుల కోసం ఆన్‌లైన్ స్టోర్ తనను నిర్వచనాత్మకమైన గమ్యస్థానం చేసింది.

# రంజాన్ మాసం ఎంతో పవిత్రం : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, మార్చి 19 ప్రభాతవార్త** : రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన ఇఫ్తార్



విందు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరై తన చేతులతో స్వయంగా ఇఫ్తార్ విందు వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే అతి పెద్ద పండుగలలో రంజాన్ పర్వదినం ఒకటని అన్నారు. కఠినమైన ఉపవాసదీక్షలతో నెల రోజుల పాటు ముస్లిం సోదరులు దైవ ప్రార్ధనలలో పాల్గొంటారని తెలిపారు. తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వ హయాంలో ముస్లిం సోదరుల కొరకు అమలవుతున్న వివిధ పథకాలను తెలియజేశారు. మత పెద్దల కొరకు ప్రత్యేకంగా ఇస్తున్న వేతనాలను గుర్తు చేశారు. ఇఫ్తార్ విందు కార్యక్రమం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కుల,మతాలకు అతీతంగా నిర్వహించుకోవడం సంతోషమన్నారు. రంజాన్ పర్వదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు పార్టీ నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, షేక్.మీరావలి, మాబు, బడేబాబు, రంగిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారంపై అధికారులు చొరవచూపాలి : మునిసిపల్ ఛైర్మన్ షేక్‌రఫానీ



చిలకలూరిపేట, మార్చి19, ప్రభాతవార్త: ప్రజాసమస్యలను తక్షణం పరిష్కరించటంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపించాలని మున్సిపల్ ఛైర్మన్ షేక్‌రఫానీ తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక ప్రజల సమస్యలుతెలుసుకొని వాటి పరిష్కారంపై సంబందిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీమంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు ఆదేశాల మేరకు పట్టణ అభివృద్ధికి కృషి

# డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్లు ఆవిష్కరణ

**సత్తెనపల్లి, మార్చి 19 ప్రభాతవార్త** : డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్లను డిఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ తెలియజేశారు. యువకులు డ్రగ్స్ వలలో పడి తమ జీవితాలను అంధకారం చేసుకోవద్దన్నారు. అలాగే మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను తెలియజేశారు. పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ సమాచారం ఏమైనా ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ మత్తులో ఎన్నో నేరాలు జరుగుతున్నాయన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి సత్ప్రవర్తనతో మెలగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.లు వై.అచ్చయ్య, ఎం.వి.సుబ్బారావు ఎస్.ఐ.లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మించిన తర్వాతే ఆర్‌ఓబి నిర్మాణం జరగాలి

**-గుంటూరు ప్రజల తరపున వివిధ ప్రజా సంఘాలు,స్వచ్ఛంధ సంస్థలు వ్యాపార వర్గాల డిమాండ్**

**గుంటూరు విద్య,మార్చి 19,ప్రభాతవార్త** : రాష్ట్ర రాజధానిలో ప్రదానమైన గుంటూరు నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించి తలపెట్టిన శంకరవిలాస్ బ్రిడ్జి నిర్మాణంలో ముందుగా రోడ్డు అండర్ బ్రిడ్జి. నిర్మించి తర్వాత మాత్రమేరోడ్డు ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గుంటూరు నగర ప్రజానీకం తరపున వివిధ ప్రజా సంఘాలు,స్వచ్ఛంధ సంస్థలు,వ్యాపాం వర్గాలు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక అరండల్‌పేటలోని గీతా



రీజెన్సీలోజరిగిన అఖిలపక్ష సమావేశంలో ప్రముఖ అరి ్కటెక్చర్ ఇంజనీర్ కెఎస్ఆర్ కుటుంబరావు మాట్లాడుతూ నగరవాసుల చిరకాల వాంఛ అయిన శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణానికి గత 6నెలలుగా వివిధ స్థాయిల్లో ్ల కేంద్రమంత్రి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రజా ప్రతినిధులైన తూర్పు,పశి ్చమ ఎమ్మెల్యే షేక్ నజీర్ అహ్మద్,గల్లా మాధవి,జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు చొరవతో శ్రీకారం చుట్టారన్నారు.రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 10సంవత్సరాల క్రితం అప్పటి ఆర్ అండ్ బి మంత్రి అయ్యన్నపాత్రుడు రూ.150కోట్లతో బ్రిడ్జి కడతామని చెప్పారు.నూతన ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.98కోట్లతోనే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణానికి పూనుకోవడం ద్వారా భవిష్యత్తు అవసరాలకు సరిపోదని ఆవేదన వ్యక్తంచేశారు.నందివెలుగు ఓవర్ బ్రిడ్జిలా కాకుండా గుత్తేదారులతో కాలయాపన అవకాశం లేని ఒప్పందాలు మాత్రమే కుదుర్చుకొని నిర్మాణం జరగాలని అప్పుడు మాత్రమే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు.చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఏల్చూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శంకరవిలాస్ బ్రిడ్జి వల్ల వ్యాపారులకు నష్టంతోపాటు అరండల్‌పేట, బ్రాడీపేట మద్యఅనుసంధానం దెబ్బతినే అవకాశం ఉందన్నారు.మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ మాట్లాడుతూ కేంద్ర మంత్రి తనకున్న పరపతిఉపయోగించి మరొక 30,40కోట్లు కేటాయించుకొని హిందూ కళాశాల కూడలి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పెంచాలని కోరారు.మొదటి ప్రపోజల్ డిపిఆర్ మాత్రమే ఆమోదించాలని,మొదటిగా రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బాధితులకు నష్టపరిహారం ముందుగానే చెల్లించాలని కాలయాపన లేనివిధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో బ్రిడ్జిని నిర్మాణం చేపట్టి పూర్తిచేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కార్యక్రమంలో ఎల్.భారవి,కె.నళినీకాంత్,మట్టపల్లి వెంకట సుబ్బారావు,నడింపల్లి గురుదత్,అవగాహన శివరామిరెడ్డి, అవధానుల హరి,మాస్టర్‌మైండ్స్ ప్రకాష్,ఆడిటర్ పివి.మల్లికార్జునరావు,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి వివిధ వ్యాపార,స్వచ్ఛంధ సంస్థల ,ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో కూలింగ్ వాటర్ పంపిణీ

**మాచర్ల, మార్చి 19 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో మొబైల్ వాహనం ద్వారా ఉచిత మినరల్ కూలింగ్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహశీల్దారు బి.కిరణ్‌కుమార్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో గత 25 ఏళ్లుగా వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. మొబైల్ వాహనం ద్వారా ఉచిత మినరల్ కూలింగ్ వాటర పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు.



# రెండు రోజుల కష్టడీకి తురకా కిషోర్

**మాచర్ల, మార్చి 19 ప్రభాతవార్త:** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్, అతని సోదరుడు శ్రీకాంత్‌లకు రెండు రోజుల కస్టడీకి తీసుకోవాలని మాచర్ల సివిల్ జడ్జి కోర్టు ఆదేశించింది. మండలంలోని విజయపురిసౌత్‌లో 2022లో మంజుల ఆంజనేయులు (అలియాజ్ అంజి)పై దాడి చేయడంతోపాటు కారును ధ్వంసం చేసిన కేసులో నిందితులకు కోర్టు రిమాండ్ విధించింది.



# అమెరికాలో తెలుగు సంబరాలకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు ఆహ్వానం

**పెదకూరపాడు, మార్చి 19 ప్రభాతవార్త** : అమెరికాలో జరిగే 8వ తెలుగు సంబరాలకు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు బుధవారం ఆహ్వానం అందింది. నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో ఆహ్వాన పత్రాన్ని ఎం.శ్రీహరిరావు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు అందజేశారు. జూలై 4,5,6 తేదీలలో ఎమ్మెల్యే ప్రవీణ్ అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు. తెలుగు సాంస్కృతి, సాంప్రదాయాలకు అద్దంపట్టేలా అమెరికా తెలుగు సంబరాలు ఉంటాయని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలియజేశారు.



# చిలకలూరిపేటలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేయాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి19, ప్రభాతవార్త:** చిలకలూరిపేటలో 2014-19మధ్య నాబార్డు నిధులతో వందపడకల ఆసుపత్రి పనుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఆ పనులను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఇంకా 25శాతం పనులు



జరగాల్సి ఉందని తక్షణమే ప్రభుత్వం ఆనిర్మాణాలపై దృష్టిపెట్టాలని మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. బుధవారం అసెంబ్లీలో జరిగిన రాష్ట్ర వైద్యరంగంపై స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడారు. చిలకలూరిపేట ఆసుపత్రి నందు అవసరమైన వైద్యపరికరాలు ,సిబ్బందిని కేటాయించి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని ప్రత్తిపాటి కోరారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఎన్టీఆర్ వైద్యసేవలో భాగంగా వీలైనన్ని వ్యాధులకు చికిత్సతో కూడిన మెరుగైన వైద్యసేవలను రాష్ట్ర వ్యాపితంగా అందుబాటులోకి తీసుకొచ్చిందని, అయినప్పటికి అనారోగ్య సమస్యలతో బాధపడేవారు సి.యమ్. ఆర్.యఫ్ సాయం కోరటంపై వైద్య ఆరోగ్యశాఖ ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. ఆసుపత్రులలో తమకు ఎదురయ్యే సమస్యపై రోగులను సంప్రదించి వాటి పరిష్కారంపై దృష్టిపెట్టాలన్నారు. గుండె,కిడ్నీ ఇతర ప్రధాన అవయవాల శస్త్ర చికిత్సలు, క్యాన్సర్ చికిత్సలకు అందించే సేవలకు కొన్ని ఆసుపత్రులు అదనంగా డబ్బు వసూలు చేస్తున్నారని, ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు.

# పట్టణంలో నీటి సమస్యపై ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యేకు వినతి

**మాచర్ల, మార్చి 19 ప్రభాతవార్త:** వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మాచర్ల పట్టణంలోని నీటి సమస్యపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాచర్ల మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడారు. పట్టణంలోని 13వ వార్డులో ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడుతున్నారని, తాగునీటి కష్టాలు తీర్చి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాచర్ల కమిషనర్ వేణుబాబు వెంటనే సిబ్బందితో యుద్ధ ప్రాతిపదికన మోటారును రిపేర్ చేయించి, తాగునీటి సరఫరా చేశారు. దీంతో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి 13వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బాప్టిస్టు చర్చి కార్యవర్గం

**సత్తెనపల్లి, మార్చి 19 ప్రభాతవార్త** : మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్‌ను బుధవారం బాగ్స్ మెమోరియల్ సెంటినరి బాప్టిస్ట్ చర్చ్ కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్ ఆనంద్‌కుమార్‌కు పుష్పగుచ్చం అందించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు కమిషనర్ ఆనంద్‌కుమార్‌ను సంఘ ఆరాధనలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇశ్రాయేలు, గుజ్జర్లపూడి చంద్రకాంత్, కె.ఎం.ఆనిరాజ్, బంకా కిషోర్‌బాబు, రవిరాజు, గంగవరపు పెద్దప్రసాద్, జయపాల్, ఫ్రాన్సిస్, దంతంకుమార్ పాల్గొన్నారు. 22



# 21న సీడాప్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**సత్తెనపల్లి, మార్చి 19 ప్రభాతవార్త** : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్ ఆధ్వర్యంలో ఈ నెల 21న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ.తమ్మాజిరావు బుధవారం తెలియజేశారు. పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల, వావిలాల పార్క్ పక్కన రైల్వేస్టేషన్ గేటు దగ్గర జాబ్ డ్రైవ్ జరుగుతుందన్నారు. ఈ డ్రైవ్‌ను సత్తెనపల్లి నియోజకవర్గ పరిసర ప్రాంత యువతీ యువకులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాకు సుమారు 3 కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. జీతం విద్యార్హతను బట్టి రూ.10 వేల నుండి రూ.32000 వేల వరకు ఉండవచ్చన్నారు. ఈ జాబ్ మేళాకు ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బిటెక్, డిప్లమో, ఫార్మసీ, పి.జి.విభాగముల వరకు చదువుకున్నటువంటి 18-38 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతి యవకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్, ఆధార్, పాస్‌పోర్ట్ ఫోటోలతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. వివరాలకు : రామకృష్ణారెడ్డి 8074393466, అంజిరెడ్డి 9494986164 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో,శక్తి యాప్ డ్రగ్స్ పై అవగాహన

**పెదకూరపాడు, మార్చి 19 ప్రభాతవార్త** : డ్రగ్స్ వద్దు బ్రో శక్తియాప్ అనే అంశాలపై ఎస్.ఐ. గిరిబాబు తమ సిబ్బందితో బుధవారం అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల విపత్తును సామూలంగా నిర్మూలన చేయాలన్నారు.యువతీ యువకులు వాటి భారిన పడవద్దన్నారు. మహిళలపై దాడులు, బాలికలపై జరిగే అత్యాచారాలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాలు అమ్మినా, వినియోగించినా 100, 1972 అనే నెంబర్లకు సమాచారం అందించాలని ఎస్.ఐ. గిరిబాబు కోరారు.



# టిడ్కో గృహాల వద్ద ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలి

**-సిపిఎం జిల్లా సభ్యులు దండా లక్ష్మీనారాయణ**

పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త: సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆ పార్టీ నాయకులు



నిడుబ్రోలు టిడ్కో గృహాల సముదాయాన్ని బుధవారం పరిశీలించారు. అక్కడ నివాసం ఉంటున్న గృహాల యజమానులతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసు కొన్నారు. టిడ్కోకు సంబంధించి 2,368మంది కుటుంబాలు నివాసం ఉంటున్నారు. నివాసానికి సరైన వసతులు లేక జీవించడం చాలా కష్టంగా ఉందని ప్రజలు తెలిపినట్లు చెప్పారు. టిడ్కో గృహాల పక్కనే జగనన్న కాలనీలో సుమారు 4వేల మంది ప్లాట్లు పొంది వున్నారు. కానీ వారికి కూడా కనీస అవసరాలైన మంచినీరు, రోడ్లు, వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఇక ఇక్కడ నివాసం ఉంటున్నవారి కుటుంబాలకు సంబంధించిన పిల్లలు విద్యార్జనకు చాలా దూరం వెళ్ళాల్సి వస్తుందన్నారు. ఇక్కడి విద్యార్థుల కోసం కాలనీలోనే ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేసి విద్యనందించే విధంగా చూడాలని కోరారు. సుమారు 6,300కుటుంబాలు జీవించే కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇక్కడి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మునిసిపల్ అధికారులు, ప్రభుత్వాధికారులు చొరవ తీసుకోవాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రతి రోజు మంచినీటి సదుపాయం కల్పించాలన్నారు. అధికారులు కాలనీవాసుల సమస్యలను పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు నిమ్మకూరి రమేష్, రామకృష్ణ తదితరులున్నారు.

# పెరిగిన అమ్మవారి ఆలయ ఆదాయము

**పిట్టలవానిపాలెం,మార్చి19,ప్రభాతవార్త:** చందోలు గ్రామంలో గల శ్రీ బగలాముఖి అమ్మవారి దేవస్థానం లో బుధవారం ఉదయం 11 గంటలకు శ్రీ అమ్మవారి దేవస్థానం ఆవరణ లో లీజు లైసెన్స్ హక్కుల కొరకు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో 24 మంది హాజరు కాగా అందులో 12 మంది ప్రధమ ధరావత్తులు చెల్లించి పాటలో హెచ్చు పాటదారులుగా పాల్గొన్నారు.ఆలయంలో లైటింగ్ డెకరేషన్ కొరకు, కొండవీటి జగదీష్ రూ 1,12,000లు, వంట పాత్రలు సామాన్లు సప్లై చేయుట కొరకు కానగంటి లోకేష్ రూ 73,000, శ్రీ అమ్మవారికి భక్తుల సమర్పించు చీరలు సేకరించుకొను హక్కులకు బాపట్ల శ్రీనివాసరావు రూ 94,000 లకు బహిరంగ వేలం పాటలలో లీజు లైసెన్సు పొందుటకు హెచ్చపాట దారులుగా పాడుకున్నారు. ఈ బహిరంగ వేలం పాట నిర్వహణ బాపట్ల దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎమ్ గోపి, ఆలయ పూజారులు భక్తుల సమక్షంలో పాటలు నిర్వహించామని కార్య నిర్వహణ అధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.



# యువకుడు అనుమానాస్పద మృతి

**కర్లపాలెం,మార్చి19,ప్రభాతవార్త:** కర్లపాలెం పంచాయతీలోని యువకుడు బుధవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గమనించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని 30 సంవత్సరాల యువకుడు కర్లపాలెంలోని అగ్రహారం రోడ్డులో మృతి చెంది ఉన్నాడని వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి కర్లపాలెం ఎస్సై రవీంద్ర చేరుకున్నారు.



అనంతరం మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. యువకుడు గురించి విచారణ చేయగా యువకుడు పేరు వైకుంఠం అని అతను ప్లాస్టిక్ వ్యర్థాలు రోడ్ల వెంట ఏరుకుంటూ తిరుగుతాడని కొందరు తెలియజేశారని ఎస్సై రవీంద్ర వివరించారు. అతను మంగళవారం మద్యం సేవిస్తూనే ఉన్నాడని వైకుంఠం తో పాటు ఉన్న యువకులు తెలియజేశారు. మృతుడు వైకుంఠంకు కుటుంబీకులు ఎవరూ లేరని అతనిది ఏ ఊరో కూడా తెలియదని కర్లపాలెం యువకులు తెలియజేసినట్లు ఎస్సై రవీంద్ర వివరించారు. మృతుడు శరీరంపై కూడా ఎటువంటి గాయాలు కూడా లేవన్నారు. అనంతరం వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. దీనిపైన అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీంద్ర తెలిపారు.

# కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర అభినందనీయం

**బాపట్ల,మార్చి19,ప్రభాతవార్త:** కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర అభినందనీయమని,వారి సహాయ సహకారాలు ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణనిస్తాయని ఆచార్య



ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మీ దేవి అన్నారు. బుధవారం బాపట్ల వ్యవసాయ కళాశాలలో నూతనంగా నిర్మించబడిన ఆలమ్ని హౌస్ మొదటి అంతస్తును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించబడిన ఈ వసతి గృహము అతిథులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. గతంలో పలువురు పూర్వ విద్యార్థులు తరగతి గదులలో మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం కూడా జరిగిందన్నారు. పలు పూర్వ విద్యార్థి బ్యాచ్‌లు కళాశాలలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలతో పాటు నగదు బహుమతులను కూడా ప్రదానం చేస్తుండడం ఈ కళాశాల యొక్క ఔన్నత్యాన్ని తెలియజేస్తుం దన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సమన్వయాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ పి.వి.సత్యనారాయణ, డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్స్ డాక్టర్ జి. కరుణాసాగర్, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామచంద్రరావు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభంకు ఇత్తడి కవచం

**కర్లపాలెం,మార్చి19,ప్రభాతవార్త:** దాతల సహకారంతో ధ్వజస్తంబంకు ఇత్తడి కవచ శుద్ధి కార్యక్రమాలు నిర్వహించామని శివాలయం అర్చకులు వాసు శర్మ అన్నారు.కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వర స్వామి శివాలయంలో ధ్వజ స్తంబంకు ఇత్తడి కవచముల శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతిపూజ, మండపారాధన, రుద్రాభిషేకం, పుణ్యాహవాచన,గణపతి, నవగ్రహ, రుద్ర హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్ శర్మ ,తునుగుంట్ల రామ్మోహన్ రావు,పానుగంటి హరినాదబాబు, కృష్ణమూర్తి ,భరత్ ,మంతెన నాగవర్మరాజు,ఉప్పె నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



# ఆస్థి పన్ను చెల్లించకపోతే సౌకర్యాలు కట్

**-బహిరంగ హెచ్చరిక నోటీసు విడుదల చేసిన కమిషనర్**



పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త: పొన్నూరు పురపాలక సంఘంలో మునిసిపాలిటీకి చెల్లించాల్సిన ఆస్థిపన్ను(ఇంటిపన్ను), ఖాళీ స్థలం పన్ను, మంచినీటి కుళాయి ఛార్జీలు చెల్లించని పక్షంలో పురపాలక సంఘం నుండి అందజేస్తున్న అన్ని రకాల సేవలను పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు బహిరంగ హెచ్చరిక నోటీసు ద్వారా తెలియజేశారు. ఈ నోటీసు వెలువడిన తేదీ నుండి ఏడు రోజుల్లోపు పన్ను ప్లలను చెల్లించనట్లయితే బకాయిదారులకు సంబంధించిన విద్యుత్(కరెంట్) కనెక్షన్, మంచినీటి కుళాయి కనెక్షన్, తొలగించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ యాక్టు-1965 అనుసరించి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. సకాలంలో పన్నులు చెల్లించి పురపాలక సంఘానికి సహాయపడడంతోపాటు ఎలాంటి అసౌకర్యానికి గురికావద్దని కోరారు. అన్ని పత్రికల్లో వచ్చే ఇదే ఆఖరి బహిరంగ హెచ్చరిక నోటీసు అని చెప్పారు.

# ఇఫ్తార్ విందులతో అతావుల్లా బాబా దర్బార్ దర్గా భక్తులతో కళకళ

**ఎ కొండూరు, మార్చి 19, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎస్‌ఎంపికె దర్బార్ బాబె ఎ బాగాద్‌లో అలుపెరుగని అన్నదాత సబీలుల్ బేలియా హజరత్ అతావుల్లా బాబా వారి దివ్య ఆశీస్సులతో దర్గా అండ్ దర్బార్ పీఠాధిపతి బాబా ఆధ్యాత్మిక వారసుడు మహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ నెల సందర్భంగా రంజాన్ నెలవంక దర్శనం నుండి రంజాన్ ఉపవాస దీక్షాపరులకు ఇఫ్తార్ విందులతో దర్బార్ ధార్మిక చింతన ఆధ్యాత్మిక బోధనలతో కళకళలాడుతుంది. ఈ పవిత్ర రంజాన్ నెలను పురస్కరించుకుని ఉమ్ముల్ మోమినీన్ హజరత్ ఆయిషా సిద్ధిఖా, విశాల్ జంగీలాదర్, బాబా హజరత్ ఫరీద్ మస్తాన్ అవులియా ఉర్సు సెలబ్రేషన్స్ లంగర్ షరీఫ్ మహాదివ్య అన్నసమారాధన హుజూర్ హజరత్ ఖాజా నసీరుద్దీన్ మహమూద్ చిరాగ్ రోషన్ ఉర్స్ మహోత్సవం ధార్మిక కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి అతావుల్లా బాబా భక్తులు ఈ కార్యక్రమాల్లో కులమత వర్గ వివక్షత లేకుండా పాల్గొని తమ భక్తి పారవశ్యాన్ని మత సామరస్యాన్ని నొసర శాంతిభావాన్ని చాటారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో జాఫర్ సాదిక్, తాజ్ ఖాదర్‌బాబు, బొగ్గారి తదితరులు పాల్గొన్నారు.



# టఫే వైస్ చైర్మన్‌గా డా॥లక్ష్మీవేణు

**విజయవాడ, మార్చి 19, ప్రభాతవార్త :** ప్రముఖ ట్రాక్టర్ తయారీదారు ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ (టఫే) వైస్ చైర్మన్‌గా లక్ష్మీ వేణు నియమితులయ్యారు. వారు చేసిన గణనీయమైన కృషికి గుర్తింపుగా 2023 బిజినెస్ టుడేలో ప్రచురించిన మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్ జాబితాలో ఆమె స్థానం సంపాదించారు. ప్రస్తుతం ఆటోమోటివ్ భాగాల తయారీ సంస్థ సుందరం క్లేటన్ లిమిటెడ్‌లో ఎండీగా వ్యవహరిస్తున్నారు. యేల్ యూనివర్సిటీలో పట్టభద్రురాలైన, అలాగే యుకెలోని యూనివర్సిటీ ఆఫ్ వార్విక్ నుండి ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్‌లో డాక్టరేట్‌ను పొందారు. టఫే చైర్మన్ ఎండీ మల్లికా శ్రీనివాసన్ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ ఆటోమొబైల్ భాగాల వ్యాపారంలో ఆమె విజయాలను ప్రసిద్ధి చెందరన్నారు.



# పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ పటిష్ట భద్రత

**మార్కాపురం, మార్చి 19, ప్రభాతవార్త :** పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ పటిష్ట భద్రత తీసుకొని విద్యార్థులకు చేస్తున్న సేవల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఐ పి.సుబ్బారావు పరీక్ష కేంద్రాలను సందర్శించి ఎటువంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకొని కేంద్రాల నిర్వాహకులకు పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇదే సమయంలో బుధవారం పదో తరగతి పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థినీ పొరపాటున ఒక పరీక్ష కేంద్రానికి బదులు మరో పరీక్ష కేంద్రానికి వచ్చి సమయం లేకపోవడంతో ఆందోళనకు గురి అవుతుండగా అక్కడ విధుల నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్సై అహరోన్ ఆ విద్యార్థినికి సకాలంలో తన మోటారు బైక్‌పై నిర్దేశించిన పరీక్ష కేంద్రానికి చేర్చి పోలీసు సేవలను చాటారు. ట్రాఫిక్ ఎస్సై చేసిన సహాయానికి విద్యార్థినితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు పోలీసు సేవలపై ప్రశంసల హర్షం కురిపించారు.

# చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలి : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,మార్చి ,19 ప్రభాతవార్త:** ఫోష్ చట్టంపై మహిళా ఉద్యోగులు,అధికారులు అందరూ అవగాహన కల్గి ఉండాలని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. పనిచేసే ప్రదేశంలో లైంగిక వేధింపుల నుండి మహిళలకు రక్షణ, పోష్ చట్టం గురించి వాసవ్య మహిళా మండలి అధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు చేయచ్చున్నారు. ఈ చట్టం ప్రకారం మహిళా ఉద్యోగులకు శారీరకంగా అసౌకర్యంగా ఫీల్ అయ్యేలా చేయడం,అనుచితంగా తాకడం,అశ్లీల సైగలు చేయడం తదితరాలు ఈ చట్టం క్రిందకు వస్తాయన్నారు. అంతేకాకుండా లైంగిక వ్యాఖ్యలు చేయడం అశ్లీల కంటెంట్ పంపించడం కూడ ఈ చట్టం ప్రకారం నేరమేనని మహిళలకు ఇటువంటి పరిస్థితులు ఎక్కడైనా ఎదురైతే ఎలాంటి భయం లేకుండా ఫిర్యాదు చేయచ్చున్నారు. వాసవి



అనేది చిన్న విషయం కాదని,దీని ఈజీగా తీసుకోకూడదని ఈ విషయంలో మహిళలు మౌనంగా ఉండకుండా నిర్భయంగా ధైర్యంగా ఫిర్యాదు చేయచ్చని దాని కోసం పోష్ చట్టం ఉందని,దీని వలన కార్యాలయాల్లో,పనిచేసే ప్రదేశాల్లో మహిళలు సురక్షితంగా పనిచేయడానికి సహాయపడుతుందన్నారు. మహిళా ఉద్యోగులు,అధికారులు అందరూ అవగాహన కల్గి ఉండాలని వారికి ఇటువంటి పరిస్థితులు లేదా సంఘటనలు ఎదురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయచ్చన్నారు. మహిళా ఉద్యోగులతో ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినట్లైతే ఈ చట్టం ప్రకారం ఫిర్యాదు చేయచ్చని,దీని ప్రకారం గరిష్టంగా 90 రోజులు లోపల కార్యాలయం లేదా పోలీస్‌స్టేషన్‌లలో అంతర్గత కమిటీలో(ఐపిసి-ఇంటర్నల్ కంప్లైట్ సెల్) ఫిర్యాదును దాఖలు మహిళా మండలి అధ్యక్షురాలు చెన్నుపాటి కీర్తి మాట్లాడుతూ మహిళా సిబ్బందికి అధికారులకు ఈ చట్టం గురించి లోతైన అవగాహన కల్పించి ఈ చట్టం ప్రకారం ఇంటర్నల్ కంప్లైంట్ సెల్ ఏర్పాటు గురించి లోకల్ కంప్లైట్ సెల్ గురించి ఈ చట్టం లోని పలు సెక్షన్ల గురించి అవగాహన కల్పించి,సిబ్బంది,అధికారులు, సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం డిసిపి ఏబిటిఎస్ ఉదయరాణి కార్యక్రమం నిర్వహించడానికి కారకులైన ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు,వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు చెన్నుపాటి కీర్తికి వోట్ ఆఫ్ థాంక్స్ తెలిపారు. కార్యక్రమంలో డిసిపిలు జివిసరిత,ఉదయరాణి,చక్రవర్తి,ఎడిసిపి జి.రామకృష్ణ,సిపిఓ అధికారులు,సిబ్బంది,మహిళా పోలీసు అధికారులు,మహిళా సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పొగాకు కంపెనీల ప్రతినిధులు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

**- పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్**

**మద్దిపాడు, మార్చి 19, ప్రభాతవార్త :** పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో వేలం ప్రారంభం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై కంపెనీల ప్రతినిధులు, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు సాగు ఖర్చులు విపరీతంగా పెరిగి పోయిన నేపథ్యంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కంపెనీల ప్రతినిదులను కోరారు. మార్కెట్ స్థిరంగా ఉండే విధంగా కొనుగోళ్ల చేయాలని ఆయన తెలిపారు. రైతులు నాణ్యమైన పొగాకును వేలం కేంద్రాలకు తీసుకువచ్చి మంచి ధరను పొందాలన్నారు. పొగాకులో అన్య పదార్థాలు కలవకుండా బేళ్లు కట్టుకుని వేలం కేంద్రానికి తీసుకురావాలన్నారు. పొగాకు బోడ్డు రైతుల సంక్షేమం కోసం అండగా నిలుస్తుందన్నారు. ఉదయం ఆయన వేలం కేంద్రంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన పొగాకు వేలం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆనవాయితీగా చంద్రపాడు గ్రామ రైతులకు చెందిన 18 పొగాకు బేళ్లను వేలంకు తీసుకురాగా, కంపెనీల వారు అన్ని బేళ్లను 280 రూపాయల వంతున కొనుగోలు చేశారు. ఈ సంవత్సరం బోర్డు వారు 10 మిలియన్ కేజీల పొగాకు అనుమతించగా సుమారు 15.75 మిలియన్ కేజీల పొగాకు రైతులు పండించినట్లు అంచనా. కర్నాటకలో వేలం పక్రియ పూర్తికాని నేపథ్యంలో పూర్తి స్థాయిలో కంపెనీలు వేలంకు రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కంపెనీలు పూర్తిగా పాల్గొనే వరకు క్లష్టర్ల వారీగా వేలం నిర్వహిస్తామని అనంతరం వచ్చే నెల 8,10వ తేదీల నుండి వేలంను వేగవంతం చేయనున్నట్లు వేలం నిర్వహణాధికారి కోవి రామకృష్ణ తెలిపారు.

# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

**రాచర్ల, మార్చి 19 ప్రభాతవార్త :** మండలంలోని రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఏ వెంకటేశ్వర్లు పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసి పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పర్యవేక్షించారు. తనిఖీ సమయంలో విద్యార్థుల దగ్గర ఎలాంటి స్లిప్పులు దొరకకపోవడం, విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షలు రాస్తుండడం, పరీక్షల సందర్భంగా లోపల బయట ఎక్కడ కూడా ఎలాంటి అలజడులు కనిపించకపోవడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలు బాగా జరుగుతున్నాయని, నిర్వహణ సంతృప్తికరంగా ఉందని అన్నారు. రాచర్ల జడ్‌పిహెచ్ పాఠశాల పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఆయన పరీక్షల నిర్వహణ చాలా చక్కగా ఉందని, విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులు సంతృప్తికరంగా ఉన్నాయని పరీక్షల చీఫ్ అధికారి షేక్ గౌస్ బాషను ఆయన అభినందించారు. ఇదే విధానాన్ని చివరి పరీక్ష వరకు కొనసాగించాలని తెలిపారు.

# వైభవంగా లక్ష్మీనృసింహుని తిరునాళ్ల మహోత్సవం

**సంతమాగులూరు, మార్చి 19, ప్రభాతవార్త :** సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలోని క్షేత్రంపై స్వయంభువుగా వేంచేసిఉన్న రాజ్యలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి 57వ వార్షిక తిరునాళ్ల మహోత్సవం బుధవారం వైభవోపేతంగా సాగింది. కొండ దిగువున కొలువుదీరిన శ్రీ బాల ప్రసన్నాంజనేయునికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వినుకొండ శ్రీనివాసమూర్తి, సత్యవరప్రసాద్, సత్యబాబు, నరసింహమూర్తి, శరత్‌బాబు ఆధ్వర్యంలో నృసింహునికి, అంజనీసుతునికి చక్రస్నానాలు చేసి, పూజా కైంకర్యాలు, అభిషేకాలు జరిపారు. పట్టు వస్త్రాలు, పూలతో విశేషంగా అలంకరించారు. మహిళలు పాల పొంగళ్లు వండి దేవతామూర్తులకు నైవేద్యం సమర్పించారు. నూతన దంపతులు, గ్రామస్తులు స్వామివారి మెట్ల మార్గాన్ని పసుపు కుంకుమతో పూజించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రంపైకి వెళ్లి గుహలో ఉన్న నృసింహుడిని, రాజ్యలక్ష్మీ అమ్మవారులను దర్శించుకున్నారు. రాత్రికి ఆలయాలను విద్యుదీకరణతో సుందరంగా తీర్చిదిద్దడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**మొక్కుబడి ప్రభల కోలాహాలం:** లక్ష్మీ నృసింహుని తిరునాళ్లను పురస్కరించుకుని మొక్కుబడి ప్రభలను ఏర్పాటు చేశారు. మేళ తాళాలు, డీజే సౌండ్ మధ్య తడిక ప్రభలను ఊరేగింపుగా కొండకు తరలించారు. యువకులు, చిన్నారులు నృత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు. చిన్న పిల్లలు, ఆట వస్తువులు, బొమ్మలు కొలువులు, రంగులరాట్నం వద్ద సందడి చేశారు.

**పులిహోర, తాగునీరు పంపిణీ:** దాతల దాతృత్వంతో నృసింహస్వామి తిరునాళ్లలో ప్రత్యేక షామియాన ఏర్పాటు చేసి ఉచిత మంచినీరు, పులిహోర పంపిణీ చేశారు. స్వామివారిదర్శనం కోసం వచ్చిన భక్తులు, గ్రామస్తులు అందరూ తాగునీటిని సద్వినియోగం చేసుకున్నారు.

**పోలీసులు పటిష్ట బందోబస్తు:** సంతమాగులూరు పోలీసు స్టేషన్ ఎస్సై పట్టాభిరామయ్య ఆదేశాలు మేరకు ఏఎస్సై శ్రీనివాసరావు ఏల్చూరులో పటిష్ట బందోబస్తు చేపట్టారు. దేవాలయం ప్రాంగణం, అంగళ్ల సమీపంలో పోలీసు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు స్వామవారిని దర్శించుకునేలా పటిష్ట చర్యలు చేపట్టారు.

# 22న జిల్లా స్థాయి జూనియర్ బాల,బాలికల హాకీ జట్ల ఎంపికలు

**సంతనూతలపాడు, మార్చి 19, ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22న సంతనూతలపాడు మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా జూనియర్ బాల బాలికల హాకీ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ రమణారెడ్డి, ఏ.సుందరరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హాకీ పట్ల ఆసక్తి గల క్రీడాకారులు జనన దృవీకరణ పత్రం తీసుకొని 22వ తేదీ ఉదయం 9గంటలకు రావాలన్నారు. ఈ ఎంపికలకు వచ్చే వారు 01/01/2006 తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. పూర్తి వివరాలకు పీఈటీ తిరుమలశెట్టి రవికుమార్ 9951578357 ను సంప్రదించాలని వారు కోరారు.

# రామసముద్రం, మిట్టపాలెంలో పొలం పిలుస్తోంది

**త్రిపురాంతకం, మార్చి 19 ప్రభాతవార్త :** మండలంలోని రామసముద్రం మరియు మిట్టపాలెం గ్రామాలలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ ధనీశ్వర్ నాయక్ మరియు విఏఏ జి అచ్యుతరావులు పాల్గొని పంటల యొక్క యాజమాన్యం గురించి, పంటలో వచ్చే చీడపీడల యొక్క నివారణ గురించి వివరించారు. అదేవిధంగా పంటల యందు రసాయనాల వాడకాన్ని తగ్గించాలని రైతు సోదరును కోరడం జరిగింది. రైతులు మిరప పంట చుట్టూ రెండు వరుసలలో జొన్న పైరు వేయడం ద్వారా కొంతవరకు రసం పీల్చు పురుగుల ఉధృతి తగ్గించుకోవచ్చని తెలిపారు. ఇలాంటి యాజమాన్య పద్ధతులు పాటించడం వలన రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. పొలం ఉన్న ప్రతి రైతు వారికి సంబంధించిన రైతు సేవా కేంద్రాలకు వెళ్ళి విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జి అచ్యుతరావు, ఆర్ వెంకటేశ్వర్లు నాయక్, గ్రామ రైతులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాదును అభినందించిన మిరియాల రత్నకుమారి

**చిలకలూరిపేటటౌన్, మార్చి19,ప్రభాతవార్త:** ఎమ్మెల్సీగా ఎంపికైన ఆలపాటి రాజేంద్రప్రసాదును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుమిరియాల రత్నకుమారి బుధవారం గుంటూరులోని రాజేంద్రప్రసాద్ క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదాపుర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. రత్నకుమారి మాట్లాడుతూ శాసనమండలిలో రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు ఉద్యోగుల సమస్యల పట్ల పోరాడాలని అన్నారు.ఈసందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. కార్యక్రమంలో జి.సుభాషిణి, నంబూరి కనికరం, సువార్త, చెన్నంశెట్టి పద్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు, ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసి ప్రణాళికలు సిద్ధం

**చిలకలూరిపేట,మార్చి19,ప్రభాతవార్త:** ఏ.పి.యస్.ఆర్.టి.సి చిలకలూరిపేట పరిధిలో ప్రజలకు, ప్రయాణీకులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చిలకలూరిపేట ఆర్టీసి డిపో మేనేజర్ సింహాద్రి రాంబాబు అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిలకలూరిపేట, విజయవాడ మార్గంలోని సర్వీసులలో 69 నుంచి 70 శాతం ఆక్యుపెన్సీ రేటుఉందని, దానిని పెంచేందుకు తగిన చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు.దీనిపై ప్రయాణికుల నుంచి తగిన సలహాలు, సూచనలు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం కళామందిర్ సెంటర్‌లో బస్టాండ్‌ను ఏర్పాటు చేసి ప్రయాణీకులను బస్సులు ఎక్కించుకోవటం జరుగుతోందని ,త్వరలో పురుషోత్తమపట్నం అడ్డరోడ్డులో నరసరావుపేట సెంటర్ వద్ద ప్రయాణీకులకు బస్సులు ఎక్కేందుకు తగిన ఏర్పాటు చేయనున్నట్లుతెలిపారు. హైదరాబాదుకు నడుపుతున్న ఇంద్ర బస్సు సర్వీసు ఆక్యుపెన్సీ రేటు పెంచటానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు, దీనిపై ప్రజలు,ప్రయాణీకులు తమ సూచనలు, అభిప్రాయాలను డిపో మేనేజర్‌కు తెలియజేయాలని ఆయన కోరారు.



# డిఆర్‌యన్‌యస్‌సివియస్ కళాశాలలో ఉచిత వైద్యశిబిరం

**చిలకలూరిపేటటౌన్, మార్చి19, ప్రభాతవార్త:** పట్టణంలోని డి.ఆర్.యన్. యస్.సి.వి.యస్ కళాశాలలో బుధవారం తలసేమియా డే కేర్ సెంటర్, విఘ్నుడెంటల్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బి. రాజశేఖర్, బి.సాంబిరెడ్డిలు పాల్గొన్నారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పి.ఉదయప్రకాష్, కోమలి, బాబు తదితరులు పాల్గొన్నారు.



# డి.ఈ ఏడుకొండలును సన్మానించిన విద్యుత్తు సిబ్బంది

చిలకలూరిపేట, మార్చి19,ప్రభాతవార్త: చిలకలూరిపేట విద్యుత్ శాఖలో నూతనంగా డి.ఈ గా పదవీ భాధ్యతలను స్వీకరించిన ఏడుకొండలునుబుధవారం విద్యుత్‌శాఖ లైన్‌మెన్‌లు మర్యాదాపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా డి.ఈ ఏడుకొండలు మాట్లాడుతూ విద్యుత్ లైన్‌మెన్‌లు సమస్యలు ఏమన్నా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మర్రిరాజశేఖర్

**చిలకలూరిపేట, మార్చి19, ప్రభాతవార్త:** పట్టణంలోని సుభానీనగర్‌లో మంగళవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ మర్రిరాజశేఖర్ పాల్గొని, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సోమేపల్లి వెంకటసుబ్బయ్య, ఏవియమ్ సుబానీ, కరిముల్లా,బక్షు మేస్త్రీ, అమీర్‌జానీ, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ ఉచిత ఆరోగ్య కేంద్రానికి రూ.12 వేలు విరాళం అందజేత

**చిలకలూరిపేట, మార్చి19, ప్రభాతవార్త:** రోటరీ ఉచిత ఆరోగ్య కేంద్రానికి బుధవారం మందుల క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు నిమిత్తం క్లబ్ మాజీ అధ్యక్షులు 12వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈసందర్బంగా కారుమంచి శివరావును క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఆళ్ళ వేమనరెడ్డి, ఉప్పుటూరి ప్రసాద్‌లు అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ కందుల రంగారావు, టి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చిలకలూరిపేటరూరల్, మార్చి19, ప్రభాతవార్త:** మండల పరిదిలో శనగల కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించినట్లు మండల వ్యవసాయాధి కారిణి టి.శ్రీలత తెలిపారు. రబీ 2024-25 సంవత్సరంలలో శనగపంట వేసిన రైతులను ఈ పంట ద్వారా నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా శనగలు అమ్ముకోదలచిన రైతులు సంబందిత రైతు సేవా కేంద్రాలలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. శనగ మద్దతు ధర రూ. 5,650లతో, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జి.డి.సి.యమ్.యస్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలోకె.అనీల్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# 31నుంచి శ్రీ మహాకుంభాభిషేక మహోత్సవాలు

**పొన్నూరు, మార్చి 19,ప్రభాతవార్త:** పట్టణంలోని తెలగపాలెం శ్రీ కోదండ రామాలయంలో ఈ నెల 31వ తేదీ నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు శ్రీ మహాకుంభాభిషేక మహోత్సవాలు జరుగుతాయని ఆలయ అర్చకస్వామి చిలకపాటి లక్ష్మణ్ రామాచార్యులు(రాము) తెలిపారు. వైఖానస ఆగమోక్త విధిగా జరిగే ఈ కార్యక్రమాలలో 31వ తేదీ సాయంత్రం విష్వక్సేనపూజ, పుణ్యాహము, అఖండ దీప స్థాపన, రక్షాబంధనము, ఆచార్య యజమాన దీక్షా స్వీకరణ, మేదినీ పూజ, అంకురారోపణము జరుగుతాయన్నారు. 1వ తేదీన పంచగవ్యారాధన, పంచగవ్య ప్రాశన, వాస్తుపూజ, వాస్తు హోమము, అగ్ని మథనం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 2వ తేదీన నిత్యవిధితోపాటు సాయంత్రం 6గంటలకు విశేష సహస్రనామార్చన, నవగ్రహారాధన, జరుగుతాయన్నారు. 3వ తేదీ ఉదయం నిత్యవిధితోపాటు సాయంత్రం 5గంటలకు ఉత్సవమూర్తులకు విశేష పంచామృత స్నపన, మహాశాంతి హోమము, శయనాధివాసము 4వ తేదీ ఉదయం సుమూహూర్తమునకు అష్ట బంధనము, విమాన శిఖర కుంభాభిషేకము, ధేను దర్శనము, పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 5వ తేదీన స్వామివారి పెండ్లి కుమారుని ఉత్సవం, 6వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా సీతారామకళ్యాణోత్సవం, గ్రామోత్సవం జరుగుతాయన్నారు. 8వ తేదీన అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుందన్నారు. 10న ద్వాదశ ప్రదక్షిణలు, పవళింపు సేవా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మహాకుంభాభిషేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనే దంపతులు రూ.11116చెల్లించి రశీదు పొందాలని కోరారు.

# ఎంటిఎంసీలో 3వరోజు స్వచ్ఛ మంగళగిరి


**మంగళగిరి,మార్చి 19,ప్రభాతవార్త :** స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమంలో భాగంగా బుధవారం మంగళగిరి పట్టణంలోని 4వార్డులోని ఆంజనేయ స్వామి గుడి,గవర్నమెంట్ స్కూల్,ఎస్టీ కాలనీ,ద్వారాకానగర్, జెండాచెట్టు సెంటర్,తాడేపల్లి పట్టణంలోని 2వ వార్డులోని డిమార్ట్ ఏరియాలో అధికారులు,కూటమి నాయకులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులుచేపట్టారు.నగర వాసులు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయవద్దని, మున్సిపల్ వాహనాల్లోనే చెత్తను వేయలన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ శ్రీకాంత్,అదనపు కమీషనర్ శకుంతల,సెక్రటరీ ఎం.దివ్యకుమారి,అసిస్టెంట్ ఇంజనీర్ కుమారి,తదితరులు పాల్గొన్నారు.



20-3Pg5AP.qxd:20-3Pg5AP.qxd 01/01/01 6:54 AM Page 1



# అసోంలో భారీ యూరియా కాంప్లెక్స్



## రూ.10వేల కోట్లతో ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం
## ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి రూ.4,500 కోట్లు
## రాష్ట్రీయ గోకుల్‌మిషన్‌కు రూ.1000 కోట్లు
## మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ భేటీ

**న్యూఢిల్లీ, మార్చి 19:** ప్రధాని మోడీ అధ్యక్షతన ఉన్న ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ పలు కీలక ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ప్రధానంగా ఈశాన్యరాష్ట్రం అస్సాంలో రూ.10,601 కోట్ల వ్యయంతోకూడి బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా యూరియా ప్లాంట్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదించింది. అలాగే మహారాష్ట్రలోని జవహర్‌లాల్‌నెహ్రూ పోర్టుట్రస్టును కనెక్ట్‌చేస్తూ 4500 కోట్లతోకూడి ఆరులేన్ హైవే ప్రాజెక్టు నిర్మాణానికి కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అదేవిధంగా 1500 కోట్లతో తక్కువ విలువలున్న భీమ్ యూపిఐ లావాదేవీలకోసం ఒక ప్రత్యేక పథకం ఏర్పాటుకు కూడా కేంద్ర కేబినెట్ మంజూరు చేసింది. అదేవిధంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ కోసం మరో 3400 కోట్ల రూపాయలను కేటాయిస్తున్నట్లు వెల్లడించింది. అస్సాంలోని నామ్‌రూప్‌లో బ్రహ్మపుత్ర వాలీ ఫర్టిలైజర్ కార్పొరేషన్‌లోనే ఈ కొత్తయూరియా కాంప్లెక్స్ ఏర్పాటవుతుంది. సాలీనా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తిచేసే సామర్థ్యంతో ఉంటుంది. కొత్త పెట్టుబడులపథకం కింద కేంద్ర రాష్ట్రాల జాయింట్ వెంచర్‌గా ఉంటుంది. అందులోనూ రుణం 70శాతం 30శాతం ఈక్విటీ నిష్పత్తితో ఈప్లాంట్ ఏర్పాటవుతుంది. నాలుగేళ్లలోనే ఈప్రాజెక్టు పూర్తిచేయాలన్న లక్ష్యం విధించారు. ఈక్విటీలో నేషనల్ ఫర్టిలైజర్స్ సంస్థ 18శాతం వాటాను తీసుకునేందుకు కూడా ఆమోదం తెలిపింది. అదేవిధంగా 4500 కోట్లతోకూడిన మహారాష్ట్రలోని జెఎన్‌పిఎ పోర్టు పాగోట్ నుంచి చౌక్‌వరకూ 29.219 కిలోమీటర్ల దూరం ఉన్న ప్రాంతంలో ఆరులైన్ల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి ఆమోదం ఇచ్చింది. బిల్డ్ ఆపరేట్‌ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో ఈ హైవేలైన్ నిర్మాణం జరుగుతుంది. దీనివల్ల అటు జెఎన్‌పిఎ పోర్టుతోపాటు నవీముంబయి అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు కూడా రాకపోకలు పెరుగుతాయి. నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ డైయిరీ డెవలప్‌మెంట్ కింద అదనంగా 1000 కోట్లు కేటాయించింది. బడ్జెట్ కేటాయింపులు ఈమొత్తంతో పూర్తిగా 2790 కోట్లకు చేరుతుంది. పాల ఉత్పత్తి, సేకరణ,శుద్ధి సామర్థ్యం వంటివి పెంచడంతోపాటు క్వాలిటీ కంట్రోల్‌ను కూడా పాటించేవిధంగా కార్యాచరణచేపట్టేందుకు ఈనిధులు వినియోగిస్తారు. ఇక గోకుల్‌మిషన్ ఆర్జీఎంకింద పశుసంరక్షణ, పాల వృద్ధి, డైయిరీ వృద్ధి వంటి వాటి కోసం కేంద్రం 1000 కోట్లు కేటాయించింది. 15వ ఆర్థికసంఘం సైకిల్‌లోనే ఐదేళ్ల కాలానికిగాను 3400 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. హీఫర్‌రేరింగ్ కేంద్రాలకోసం 35శాతం వన్‌టైమ్ ఆర్థికసాయం కూడా అందిస్తారు. దీనివల్ల 15వేలకుపైగా లేగదూడల పెంపకాన్ని ప్రోత్సహిస్తుంది. హీఫర్స్‌కోసం మూడు శాతంవడ్డీరాయితీతోకూడిన రుణాలను కూడా రైతులు, రైతుసంఘాలు, పాల ఉత్పత్తిదారుల సంఘాలకు అందిస్తుంది. అదేవిధంగా తక్కువ విలువలున్న భీమ్ యూపిఐ లావాదేవీలను ప్రోత్సహించేందుకు ప్రోత్సాహక పథకాన్ని కూడా కేంద్ర కేబినెట్ ఆమోదించింది.

# సునీతకు అభినందనలు





### ఆమె సురక్షితంగా నేలపైకి వచ్చినందుకు హర్షం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 19:** భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ సురక్షితంగా పుడమికి చేరుకోవడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. మిషన్ విజయం కోసం చూపిన దృఢ సంకల్పం, సమష్టి కృషిని రాష్ట్రపతి కొనియాడారు. వారి సంకల్పానికి సెల్యూట్ చేశారు. మోడీ కూడా వెల్‌కమ్ బ్యాక్ సునీత అంటూ పోస్టు పెట్టారు. ' మీ అపరిమిత ధైర్యం, స్ఫూర్తికి ఇన్నాళ్లు పరీక్ష ఎదురైంది. అయినా మీ పట్టుదల ఏంటో అందరికీ చూపించారు. క్లిష్టమైన, అనిశ్చిత పరిస్థితుల్లో అచంచలమైన సంకల్పంతో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు అని ఆయన కొనియాడారు. అంతరిక్ష అన్వేషణ అంటే మానవశక్తి పరిమితులను దాటి ముందుకెళ్లడం, కలలు కనే ధైర్యం కలిగి ఉండటం. ఈ విషయంలో సునీత తన కెరీర్ అంతటా గొప్ప స్ఫూర్తిని ప్రదర్శించారు. ఆమె ఓ ఐకాన్. మార్గదర్శకురాలు. సునీతతో పాటు మిగిలిన వ్యోమగాములను సురక్షితంగా భూమిపైకి తీసుకువచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన వారిపట్ల గర్వపడుతున్నాం. అభిరుచి, సాంకేతికత కలగలిస్తే ఎలాంటి అద్భుతాలు జరుగుతాయో వారు చూపించారు అని మోడీ ప్రశంసించారు. ఈ సందర్భంగా గతంలో ప్రధాని మోడీ యూఎస్ పర్యటనకు వెళ్లినపుడు సునీత కుటుంబంతో ముచ్చటించిన ఫొటోను పంచుకున్నారు. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుఝామున 3.27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలోని సాగర జలాల్లో సునీత, బుచ్‌విల్మోర్ దిగారు. స్పేస్ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ ఫ్రీడమ్.. వారిని సురక్షితంగా పుడమికి తీసుకొచ్చింది. వీరితో పాటు నాసాకు చెందిన కమాండర్ నిక్‌హేగ్, రష్యా వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్ కూడా ఐఎస్ఎస్ నుంచి ఇదే వ్యోమనౌకలో భూమ్మీదకు వచ్చారు. కేవలం 8 రోజుల యాత్ర కోసం నిరుడు జూన్ 5న ఐఎస్ఎస్‌కు వెళ్లిన సునీత, విల్మోర్ చివరకు ఏకంగా 286 రోజులు అక్కడే ఉండాల్సి వచ్చిన సంగతి తెలిసిందే. దీనివల్లే ఈ అంతరిక్షయానం అందరిదృష్టిని ఆకర్షించింది.

# ఉక్రెయిన్‌పై ఆగని రష్యా దాడులు

## ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్న పుతిన్: జెలెన్‌స్కీ



**కీవ్, మార్చి 19:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడిన సంగతి విదితమే. ఈ క్రమంలో ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజులపాటు దాడులు నిలిపివేసేలా యుఎస్, మాస్కోల మధ్య అంగీకారం కుదిరింది. అయితే, తాజాగా ఈ ఒప్పందం ఉల్లంఘనకు గురైందంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. తమ భూభాగంలోని మౌలిక సదుపాయాలే లక్ష్యంగా మాస్కో దళాలు దాడులు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్టు పెట్టారు. 'నిజంగా రష్యా ఏం కోరుకుంటుందనేది ఈ దాడులతో తెలిసిపోతుంది. దాదాపు 40 డ్రోన్లు మా భూభాగాన్ని తాకాయి. దురదృష్టవశాత్తూ పౌరుల మౌలిక సదుపాయాలను కూడా లక్ష్యంగా చేసుకున్నాయి. సుమీలోని ఆస్పత్రితోపాటు కీవ్, జటోమిర్, చెర్నిహివ్ తదితర ప్రాంతాల్లో ఈ డ్రోన్ దాడులు జరిగాయి. మా ఇంధన, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకొని మాస్కో అర్ధరాత్రి వేళ దాడులు చేయడం సరైనది కాదు. ఉక్రేనియన్ల సాధారణ జీవితానికి ఇవి విఘాతం కలిగిస్తాయి. యుద్ధాన్ని పొడిగించేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలపై ప్రపంచాధినేతలు స్పందించడం సరైనదే' అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రష్యా శాంతిని కాంక్షించే ఇలాంటి దాడులు చేస్తుంది కదా..! అని జెలెన్‌స్కీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇక, ఈ దాడులపై జర్మన్ రక్షణ మంత్రి బోరిస్ పిస్టోరియస్ స్పందించారు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పడంపై పుతిన్ ఆటలాడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ తాజా దాడులపై ట్రంప్ కచ్చితంగా స్పందించాలన్నారు. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలను ఆపేందుకు ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా సౌదీ అరేబియాలోని జెడ్డాలో దీనిపై ఇటీవల చర్చలు జరిగాయి. అందులో 30 రోజుల కాల్పుల విరమణను అమెరికా ప్రతిపాదించగా.. ఉక్రెయిన్ అంగీకరించింది.

అయితే, రష్యా సూత్రప్రాయంగా ఒప్పుకుంది. మంగళవారం ట్రంప్, పుతిన్ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ క్రమం లో ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెలరోజుల పాటు దాడులు ఆపాలని ట్రంప్ సూచించగా పుతిన్ దానికి అంగీకరించారు. ట్రంప్ సామాజిక మాధ్యమ ఖాతా ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. పరస్పరం 175 మంది యుద్ధఖైదీలను బుధవారమే అప్పగించుకోనున్నట్లు ట్రంప్‌నకు పుతిన్ చెప్పారని క్రెమ్లిన్ వెల్లడించింది. తీవ్రంగా గాయపడిన 23 మంది ఉక్రెయిన్ సైనికుల్ని కూడా రష్యా అప్పగించనుందని తెలిపింది. అమెరికా, దాని మిత్రపక్షాలు ఉక్రెయిన్‌కు చేస్తున్న సైనిక సాయాన్ని ఆపేయాలని పుతిన్ పట్టుబట్టినట్లు క్రెమ్లిన్ వెల్లడించింది. చర్చలకు ఉక్రెయిన్ సమ్మతి ఉందా, లేదా అనేది తెలియరాలేదు.

# సునీతా విలియమ్స్ పరిస్థితిపై ప్రధాని పలుమార్లు ఆరా



## ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్


**బెంగళూరు, మార్చి 19:** కొన్ని నెలల పాటు అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్ సురక్షితంగా భూమిమీదకు వచ్చారు. ఆమె రాక గురించి ప్రధాని మోడీ తరచూ ఆరా తీసేవారని ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్ తాజాగా వెల్లడించారు. భారత సంతతి ముద్దుబిడ్డ రాకపై ప్రధాని ఆందోళన వ్యక్తం చేసేవారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ రాసిన లేఖను షేర్ చేసిన సోమనాథ్ ఎక్స్ వేదికగా స్పందించారు. సునీతా విలియమ్స్‌కు ప్రధాని మోడీ లేఖ రాశారు. ఆమె సురక్షితంగా తిరిగి రావడం గురించి, ప్రధానిమోడీ తరచూ ఆరా తీసేవారు. అది ప్రధాని ఆందోళనను తెలియజేసింది. సునీతా మేం మీ అనుభవాలను తెలుసుకోవాలని అనుకుంటున్నాం అని సోమనాథ్ పోస్టు పెట్టారు. సునీత రాకపై ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ స్పందించారు. ఆమె సురక్షితంగా తిరిగి రావడం ఒక అద్భుతమైన విజయమని కొనియాడారు. నాసా, స్పేస్ఎక్స్, యూఎస్ఎ నిబద్ధతకు నిదర్శనమని ప్రశంసించారు. ఆమె దృఢ సంకల్పం అంతరిక్ష ఔత్సాహికుల్లో నిత్యం స్ఫూర్తినిస్తుందన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అడుగులు వేస్తోన్న తరుణంలో ఆమె సేవలు ఉపయోగించుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కేవలం 8 రోజుల యాత్ర కోసం నిరుడు జూన్ 5న ఐఎస్ఎస్‌కు వెళ్లిన సునీత, బుచ్‌విల్మోర్ చివరకు ఏకంగా 286 రోజులు అక్కడే ఉండిపోవాల్సి వచ్చిన సంగతి తెలిసిందే. తొమ్మిది నెలల తర్వాత వారిని సురక్షితంగా తీసుకువచ్చారు. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుఝామున 3.27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో సాగర జలాల్లో దిగారు. ఈ నేపథ్యంలో సునీతకు మార్చి ఒకటిన మోడీ రాసిన లేఖను కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసిన సంగతి తెలిసిందే. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ.దూరంలో ఉన్నప్పటికీ మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్ష యాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని ప్రధాని ఆకాంక్షించారు.

# కాన్పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి అరెస్టు

## పాక్ ఐఎస్ఐకి రహస్య సమాచారాన్ని చేరవేస్తున్నాడని ఆరోపణలు

**లక్నో, మార్చి 19:** పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐకు దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని చేరవేస్తున్నాడన్న ఆరోపణలపై కాన్పుర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగిని ఉత్తరప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం అధికారులు అరెస్ట్ చేశారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జూనియర్ వర్క్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కుమార్ వికాస్ పాకిస్థాన్‌కు చెందిన ఏజెంట్‌తో కలిసి కుట్ర పన్నుతున్నట్లు సమాచారం అందడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. 2025 జనవరిలో ఓ మహిళా పాకిస్తాన్ ఏజెంట్‌తో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచయం అయిందని, ఆమె తనను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌లో ఉద్యోగం చేసే నేహాశర్మగా పరిచయం చేసుకుందని అన్నారు. అనంతరం ఫ్యాక్టరీకి సంబంధించిన సున్నితమైన విషయాలను అందించాలని దానికి డబ్బు లిస్తానని ముందు ఆశ చూపింది. అనంతరం అతడికి వలపు వల విసిరింది. దీంతో అతడు లూడో గేమ్ యాప్‌ను ఉపయోగించి సంస్థకు చెందిన సున్నితమైన పత్రాలు, పరికరాల వివరాలు, మందుగుండు సామగ్రి ఉత్పత్తికి సంబంధించిన డేటా, ఉద్యోగుల సమాచారం వంటివి ఆమెకు చేరవేశాడు. లీక్ అయిన సమాచారం వల్ల భారతదేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వం తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఇదే పాక్ ఏజెంట్ నేహాశర్మకు లీక్ చేస్తున్న ఫిరోజాబాద్‌లో హజ్రత్‌పుర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెకానిక్ రవీంద్ర కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మొదట స్నేహం పేరుతో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచమైన ఆమె అనంతరం అతడికి వలపు వల విసిరి, రక్షణ రంగానికి సంబంధించి రహస్య సమాచారాన్ని, లేఖలను తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో గగన్‌యాన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలు కూడా ఉన్నట్లు వెల్లడించారు.


# సహనిందితుడు తరుణ్‌రాజ్‌కు రన్యారావు ఆర్థిక సాయం: డిఆర్ఐ విచారణలో వెల్లడి



**బెంగళూరు, మార్చి19:** దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తరలిస్తూ అరెస్టయిన కన్నడ నటి రన్యారావు కేసులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో మరో నిందితుడు తరుణ్‌రాజ్‌కు ఆమె ఆర్థిక సహాయం చేసినట్లు డిఆర్‌ఐ అధికారుల విచారణలో తేలింది. అతడి బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయస్థానంలో అధికారులు వెల్లడించారు. రన్యారావు పంపించిన డబ్బుతోనే నిందితుడు దుబాయ్ నుంచి హైదరాబాద్ వెళ్లాడని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా బ్యాంకాక్, జెనీవాకు బంగారాన్ని అక్రమంగా రవాణా చేసేవారని పేర్కొంది. తరుణ్‌రాజ్ దుబాయ్ వెళ్లినరోజే తిరిగి వచ్చేవాడని ఆరోపించింది. కాగా దుబాయ్ నుంచి అక్రమ బంగారాన్ని తీసుకొస్తూ బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో కన్నడ నటి రన్యారావు అధికారుల చేతికి చిక్కిన సంగతి తెలిసిందే. ఆమెను మార్చి 3న అధి కారులు అరెస్టు చేశారు. ఈ కేసులో మరో నింది తుడిగా ఉన్న హోటల్ వ్యాపారా తరుణ్‌రాజ్, రన్యారావు స్నేహితులని అధికారులు పేర్కొన్నారు. వీరిద్దరూ 2023లో దుబాయ్‌లో విరా డైమండ్స్ ట్రేడింగ్ ఎల్ఎల్‌సి అనే ట్రేడింగ్ కంపెనీని స్థాపించారని నాటి నుంచి వ్యాపార భాగస్వాములుగా కొనసాగుతూ దీనిని నిర్వహిస్తున్నారని విచారణలో తేలింది. తన కుటుం బానికి ఉన్న పలుకుబడిని ఉపయోగించి ఆమె తన వ్యాపారాన్ని అంతర్జాతీయంగా విస్తరించినట్లు తెలిపారు. వీరికి బ్యాంకాక్, జెనీవాలోని ప్రముఖబంగారు వ్యాపారవేత్తలతో సత్సంబంధాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వారి నుంచి బంగారు కడ్డీలను కొనుగోలుచేసి దుబాయ్ ఖాతాల ద్వారావిదేశీ కరెన్సీలో డబ్బు చెల్లించేవారని తెలిపారు.

# పాపులారిటీ కార్డులుగా రేషన్ కార్డులు!

## అర్హులకు అందని ప్రయోజనాలు
## పెర్‌క్యాపిటా పెరుగుతుందంటూ బిపిఎల్ కుటుంబాలే ఎక్కువంటున్నాయ్
## కేంద్ర, రాష్ట్రాలపై సుప్రీం చురకలు



**న్యూఢిల్లీ, మార్చి 19:** రేషన్ కార్డులపరంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం కేంద్రరాష్ట్రాలకు చురకలువేసింది. ఆచరణలో రేషన్‌కార్డు ఒక పాపులారిటీ కార్డుగా మారిందని అర్హులకు రేషన్ కార్డులు అందడంలేదని సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తంచేసింది. తలసరి ఆదాయం పెరుగుతున్నదని చెప్పేరాష్ట్రాలు కూడా బిపిఎల్ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెపుతున్నాయని ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది. పేదలకు న్యాయం చేస్తున్నామని చెప్పుకునేందుకే రాష్ట్రాలు రేషన్‌కార్డుల లెక్కలు చెపుతున్నాయని, వాస్తవానికి పేదలకు రేషన్‌కార్డు ఫలాలు అందడం లేదని సుప్రీం చురకలువేసింది. అనర్హులే ఎక్కువగా బిపిఎల్‌ప్రయోజనాలు పొందుతున్నారని కేంద్రరాష్ట్రప్రభుత్వాలు పేదల రేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఎంతో ఉందని సుప్రీంబెంచ్ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ సూర్యకాంత్, ఎన్ కోటీశ్వర్‌సింగ్‌లతో కూడిన బెంచ్ రేషన్‌కార్డులు ఒక బిపిఎల్‌పథకంగా మాత్రమే చూస్తున్నాయని, అనర్హులే ఎక్కువగా వీటిని వినియోగిస్తున్నారని వ్యాఖ్యలు చేసారు. కొవిడ్19 మహమ్మారి కాలంలో వలసకార్మికులు ఎదుర్కొన్న కష్టనష్టాలపై దాఖలయిన పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలుచేసింది. అనేకమంది వలసకార్మికులకు రేషన్ కార్డులు లేవని వెల్లడించారు. రేషన్‌ప్రయోజనాలు వారికి దక్కడం లేదన్నారు. అందువల్లనే రేషన్‌కార్డులు ఎక్కువగా దుర్వినియోగం అవుతున్నాయని, అర్హులకు అందడంలేదని బెంచ్ తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఈశ్రమ్‌పోర్టల్‌లో 30 కోట్లమంది వలసకార్మికులు నమోదు చేసుకుంటే వీరికి ఇప్పటికీ రేషన్ అందడంలేదని న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌చెప్పారు. వీరిలో 8 కోట్ల మందికి అసలు రేషన్‌కార్డులే లేవని బెంచ్‌దృష్టికి తెచ్చారు. 80శాతం ప్రజానీకి నిరుపేదలే ఉన్నారని, వీరికి దరఖాస్తుచేయడం కూడా తెలియదని న్యాయ వాది ప్రశాంత్ భూషణ్ చెప్పారు. అదనపు సొలిసిటర్‌జనరల్ ఐశ్వర్య భాటి మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకూ 81.35 కోట్లమంది వివిధ స్కీంలకింద కవర్ అయ్యారని, జాతీయ ఆహారభద్రత పథకం కింద వీరికి ప్రయోజనాలు అందుతున్నా యన్నారు. మరో 11 కోట్లమందికి ఇదే తరహా పథకం కూడా అమలుచేస్తున్నట్లు ధర్మాసనం దృష్టికి తెచ్చారు.



# దేశంలోనే అత్యంత సంపన్నుడైన ఎమ్మెల్యే మహారాష్ట్రకు చెందిన పరాగ్ షా!

**ముంబయి, మార్చి 19:** దేశంలోనే అత్యంత ధనిక ఎమ్మెల్యేగా మహారాష్ట్రకు చెందిన బిజెపి నేత పరాగ్ షా నిలిచారు. ముంబయిలోని ఘాట్కోపర్ తూర్పు నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ఆయన ఆస్తుల విలువ రూ.3400 కోట్లుగా అంచనా. ఎమ్మెల్యేల ఆర్థిక, నేర, రాజకీయ నేపథ్యానికి సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ చేసిన విశ్లేషణలో ఈ విషయం వెల్లడయింది. సంపన్న ఎమ్మెల్యేల జాబితాలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ రెండో స్థానంలో ఉన్నారు. ఆయన ఆస్తుల విలువ రూ.1413కోట్లుగా ఎడిఆర్ పేర్కొంది. ఇక అత్యంత పేద ఎమ్మెల్యేగా పశ్చిమబెంగాల్‌కు చెందిన బిజెపి ఎమ్మెల్యే నిర్మల్ కుమార్ ధారా ఆస్తుల విలువ కేవలం రూ.1700 కావడం విశేషం. ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఎన్నికల సమయంలో దాఖలు చేసిన అఫిడవిట్లను ఎడిఆర్ పరిశీలించింది. 28 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 4092 ఎమ్మెల్యేల ఆర్థిక పరిస్థితి, వారిపై ఉన్న కేసులను విశ్లేషించింది. దస్త్రాలు సరిగ్గా స్కాన్ చేయకపోవడంతో 24 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్లను పరిశీలించలేక పోయినట్లు ఎడిఆర్ తెలిపింది. ఏడు అసెంబ్లీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి.

# పుతిన్‌కు ఫోన్‌కాల్..గంటకుపైగా ట్రంప్ నిరీక్షణ



**వాషింగ్టన్, మార్చి 19:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధానికి ముగింపు పలకడానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం గంటకుపైగా ఫోన్‌లో చర్చలు జరిపన విషయం తెలిసిందే. అయితే పుతిన్ అందుబాటులోకి రావడానికి ట్రంప్ ఫోన్‌కాల్‌లో గంటకుపైగా నిరీక్షించారని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అమెరికా అధ్యక్షుడు ఫోన్ చేసిన సమయంలో ఆయన మాస్కోలో పారిశ్రామికవేత్తలతో సమావేశంలో ఉన్నారని పేర్కొన్నాయి.

ఈ విషయంపై రష్యా అధ్యక్షుడి ప్రెస్ సెక్రటరీ దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ ట్రంప్ ఏ సమయంలో ఫోన్ చేస్తారనే విషయం తమ అధ్యక్షుడికి తెలియనందువల్ల ఈ అసౌకర్యం కలిగిందన్నారు. యుద్ధం విషయంలో డొనాల్డ్ ట్రంప్, వ్లాదిమిర్ పుతిన్ మధ్య మంగళవారం జరిగిన చర్చలు దాదాపు రెండు గంటలు ఆలస్యమయ్యాయని అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ వెల్లడించింది. మూడేళ్లకు పైగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధాన్ని విరమింపజేయడంలో భాగంగా ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజులపాటు దాడులు నిలిపివేసేలా చూడాలని అమెరికా, రష్యా నిర్ణయించాయని పేర్కొంది.

డొనాల్డ్ ట్రంప్ సైతం సామాజిక మాధ్యమ ఖాతా ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. పరస్పరం 175 మంది యుద్ధ ఖైదీలను బుధవారమే అప్పగించుకోనున్నట్లు ట్రంప్‌నకు పుతిన్ చెప్పారని వెల్లడించింది. తీవ్రంగా గాయపడిన 23 మంది ఉక్రెయిన్ సైనికుల్ని కూడా రష్యా అప్పగించనుందని తెలిపింది. అమెరికా, దాని మిత్రపక్షాలు ఉక్రెయిన్‌కు సైనిక సాయాన్ని ఆపేయాలని పుతిన్ పట్టుబట్టినట్లు క్రెమ్లిన్ వెల్లడించింది. చర్చలకు ఉక్రెయిన్ సమ్మతి ఉందా, లేదా అనేది తెలియరాలేదు. మరోపక్క ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఐరోపా సమాఖ్య నేతలతో చర్చల్లో పాల్గొన్నట్లు కీవ్ అధికారిక వర్గాలు వెల్లడించాయి.

# ఆ టెక్ దిగ్గజాలు అత్యంత తెలివైన వాళ్లు: ఎలాన్ మస్క్



**వాషింగ్టన్, మార్చి 19:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కొందరు టెక్ దిగ్గజాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటివరకు కలిసిన అత్యంత తెలివైన టెక్ దిగ్గజాలు గురించి ఓ పాడ్‌కాస్టులో వెల్లడించారు. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్, ఒరాకిల్ సహవ్యవస్థాపకుడు లారీ ఎల్లసన్, గూగుల్ సహవ్యవస్థాపకుడు లారీపేజ్‌లు చాలా స్మార్ట్ అని ప్రశంసించారు. రిపబ్లికన్ సెనేటర్ టెడ్ క్రూజ్ హోస్ట్ చేసిన 'వర్డిక్ట్' పాడ్‌కాస్ట్‌లో మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ పాడ్‌కాస్ట్‌లో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ జెఫ్ బెజోస్ చాలా కష్టమైన, ముఖ్యమైన పనులు చేశారని మెచ్చుకున్నారు. అంతరిక్ష ప్రయోగాలు, రోదసి ప్రయాణికులకు సంబంధించి బెజోస్‌కు చెందిన బ్లూ ఆరిజిన్‌తో టెస్లా నేతృత్వంలోని స్పేస్ఎక్స్‌కు 20 యేళ్లుగా పోటీ కొనసాగుతోన్న వేళ ఈ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. ఇక, లారీ ఎల్లిసన్ చాలా తెలివైన వ్యక్తి అని కొనియాడారు. 2018 నుంచి 2022 వరకు టెస్లా బోర్డులో ఎల్లిసన్ బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. తాను ట్విటర్ (ఇప్పుడు ఎక్స్)ను కొనుగోలు చేసిన సమయంలో 1 బిలియన్ డాలర్ల మేర ఆర్థిక సాయం చేసినట్లు గుర్తు చేశారు. ఒరాకిల్ సహవ్యవస్థాపకుడితో మస్క్‌కు మంచి స్నేహబంధం ఉంది. కృత్రిమ మేధ అభివృద్ధి కోసం ఎన్విడియా జిపియులను కొనుగోలు చేయడంలోనూ ఈ ప్రపంచ కుబేరుడికి ఎల్లిసన్ సాయం అందించారు. ఇక, ఇదే పాడ్‌కాస్ట్‌లో గూగుల్ వ్యవస్థాపకుడు లారీపేజ్‌పై మస్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'లారీపేజ్ చాలా తెలివైన వ్యక్తి' అని మస్క్ పేర్కొన్నారు. లారీపేజ్, మస్క్‌లు ఒకప్పుడు ఎంతో స్నేహంగా ఉండేవారు. ఫార్చ్యూన్ సంస్థ 2016లో విడుదల చేసిన 'బెస్ట్ ఫ్రెండ్స్ ఫరెవర్' జాబితాలోనూ వీరు చోటు దక్కించుకున్నారు. ఆ స్థాయిలో స్నేహబంధం కొనసాగించిన వీరిద్దరి మధ్య ప్రస్తుతం మాటల్లేవు. దీనిపై ఇటీవల స్పందించిన మస్క్.. గూగుల్‌లో ఉన్న ఏఐ నిపుణుడు ఇల్యా సట్‌స్కేవర్‌ను ఓపెన్ ఏఐలోకి తీసుకోవడం పేజ్ ఆగ్రహానికి కారణమైందని తెలిపారు. ఈ సందర్భంగా ఇల్యా సట్‌స్కేవర్ నియామకం సరైనదేనని తన చర్యలను మస్క్ సమర్థించుకున్నారు.

# ఉచితాలు, సబ్సిడీలపై సమగ్ర చర్చ జరగాలి

## రాజ్యసభలో ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ, మార్చి 19:** కేంద్ర రాష్ట్రాలు ఇస్తున్న ఉచితాలపై పార్లమెంటులో చర్చ జరగాల్సిన అవసరం ఉందని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్ పేర్కొన్నారు. ఉచితాలు, సబ్సిడీలపై సమగ్ర చర్చజరగడమేనని ఎన్నికైన తర్వాత ప్రభుత్వాలు ఈ ఉచితాలపై ఎటూ చెప్పలేనిస్థితిని ఎదుర్కొంటున్నాయని స్వయంగా ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. ఎన్నికలప్రచారంలో ఓట్లు రాబట్టుకోవడం కోసం రాజకీయ పార్టీలు ఓటర్లను ఉచితాలతో ప్రలోభ పెడుతున్నాయని అన్నారు. జీరో అవర్‌లో సమాజ్‌వాదిపార్టీ సభాపక్ష నేత రామ్‌గోపాల్ యాదవ్ ఎంపిలాడ్ నిధులను ఐదు కోట్లనుంచి 20 కోట్లకు పెంచాలన్న డిమాండ్ తీసుకువచ్చారు. ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు ప్రజలనుంచి డిమాండ్ పెరుగుతోందని, ఇందుకోసం ఒక టెక్నికల్ సెల్ కూడా ఏర్పాటుచేసి పనుల నాణ్యతనుతనిఖీచేయాలని సూచించారు. ఇదే సందర్భంలో సభా ఛైర్మన్‌దన్‌ఖడ్ జోక్యం చేసుకుంటూ ఉచితాలు, సబ్సిడీలపై కూడా సమగ్ర చర్చజరగాలని అన్నారు. సభాపక్షనేతతో చర్చించిన తర్వాత ఈ సభలో సమగ్ర చర్చకు తాను సుముఖంగానే ఉంటానని అన్నారు. సభా పక్షనేత, విపక్షనేతల అభిప్రాయాలు కీలకం అవుతా యన్నారు. ఉచితాలవల్ల ప్రభుత్వ మూలధన వ్యయం పెరుగుతోందని అన్నారు. ఎన్నికైన తర్వాత ఉచితాలతో ప్రభుత్వాలు సతమతం అవుతున్నాయని, అందువల్ల వారి ఆలోచనలను మరోసారి పరిశీలించుకోవాల్సి వస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వం చేస్తున్న పెట్టుబడులు, ప్రాజెక్టులు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్నీ కూడా ఏకీకృత జాతీయ విధానం కిందకు తీసుకురావాలని ఆయన సూచించారు. సబ్సిడీలపరంగా అయితే వ్యవసాయ రంగానికి అవసరం అవుతాయని, అభివృద్ధి చెందిన దేశాల్లోకూడా సేద్యపురంగానికి అమల వుతున్నాయన్నారు. అమెరికాను ప్రస్తావిస్తూ మొత్తం కుటుంబాల్లో ఐదోవంతు కుటుంబాలు వ్యవసాయంపై ఉన్నాయన్నారు.

# హంద్రీనీవా ప్రధాన కాలువకు లైనింగ్‌వల్ల నీటి వృధా అరికట్టవచ్చు :మంత్రి రామానాయుడు

విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:హంద్రీనీవా ప్రధాన కాలువ కు లైనింగ్ చేయడం వల్ల నీటి వృధా తగ్గుతుందని, ఆయా నియోజకవర్గాల్లోని అన్ని చెరువులు నిండి భూగర్భ జల సంపద వృద్ధి చెందుతుందని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. హంద్రీనీవా ఎత్తిపోతలకు సంబంధించి బుధవారం శాసనమండలిలో వాడి వేడి చర్చ జరిగింది. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులకు సంబంధించి వైకాపా సభ్యుడు అసలు లైనింగే వద్దు అనగానే జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రంగా స్పందించారు. మీకు లైనింగే కాదు రాయలసీమ అభివృద్ధి కూడా అవసరం లేదు. రాయలసీమ ప్రాంత ప్రజలు అభివృద్ధిచెంది, బాగుపడితే మీ అవినీతి వైకాపా పాలనను ఎక్కడ ప్రశ్నిస్తారోనని, భయపడుతున్నారని విమర్శించారు. అందుకే మేము చేసే అభివృద్ధి పనులకు అడుగడుగునా అడ్డు తగులుతూ, అసంబద్ధ ప్రశ్నలు వేస్తున్నారు. ప్రజలకు అబద్ధాలు నూరి పోస్తున్నారు అంటూ ఘాటుగా విమర్శించారు. ఐదేళ్లపాటు హంద్రీనీవా వైపు కన్నెత్తి చూడని తాడేపల్లి రాజప్రసాదం, పరదాలకు పరిమితమైన వైయస్ జగన్మోహన్ రెడ్డిని అడగాల్సిన ప్రశ్నలు, పనులు చేస్తున్న మమ్మల్ని అడగటం విడ్డూరంగా ఉందని నిమ్మల ఎద్దేవా చేశారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు చేసి 6,200 క్యూసెక్కుల నీరు వదలాలని ఉత్తుత్తి జీవో ఇచ్చి పైసా పని కూడా చేయకుండా వదిలేసిన అప్పటి మీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎందుకు ప్రశ్నించలేదని దుయ్యబట్టారు. లైనింగ్ తప్పు అంటున్న మీరు జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదిస్తే అది ఎలా ఒప్పుఅవుతుంది. అధికారంలో ఉంటే ఒకలా, అధికారం కోల్పోతే మరోలా, మాట్లాడటం వైకాపా మేధావులకు సబబు కాదు అని నిమ్మల చురకలంటించారు. 2019 నాటికే చంద్రబాబు ఏర్పాటు చేసిన 3850 క్యూసెక్కుల సామర్థ్య పంపులను కూడా ఉపయోగించి, నీరు తీసుకురాలేని వైసిపికి, హంద్రీనీవా పై మాట్లాడే అర్హత లేదన్నారు. జగన్ పాలనలో గాలేరునగరి కెనాల్ కు లైనింగ్ చేశారు. ఆనాడు దాన్ని వ్యతిరేఖించని వైకాపా అనుకూల మేధావులు, నేడెందుకు హంద్రీనీవా పై మాట్లాడుతున్నారు. రాజకీయ లబ్దికోసం కాదా? అంటూ ప్రశ్నించారు.జగన్ పాలనలో ఓ పెద్ద మంత్రి గండికోట నుంచి పైపుల ద్వారా ఏకంగా చిత్తూరు జిల్లాకు గాలేరునగరి నీరు తరలించాలని పని చేశారు. దీని వల్ల భూగర్భ జలాల సమస్య వస్తుందని వైకాపా మేధావులకు ఎందుకు తెలియ రాలేదు. ఎందుకు ప్రశ్నించలేదని నిమ్మల ధ్వజమెత్తారు. తెలుగు గంగ నిర్మాణ సమయంలో హక్కు జలాలా? వరద జలాలా? అంటూ, కుతర్కం లేవదీసి ఎన్టీఆర్ పై దాడి చేసిన సంగతి ప్రజలు మరువ లేదన్నారు. జగన్ పాలనలో నిధులు ఇవ్వకుండా రాయలసీమ ప్రాజెక్టుల్ని నిర్లక్ష్యం చేసిన సంగతి ప్రజలు ఇంకా మర్చిపోలేదు అన్నారు.

# రైళ్ల నిర్వహణలో భద్రతకే ప్రాధాన్యం



సీమలో రైల్వే డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను జీఎంకు వివరిస్తున్న డిఆర్‌ఎం గుప్తా

## - రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ - సీమ రైల్వే డివిజన్‌లో జిఎం సుడిగాలి పర్యటన

గుంతకల్లు రైల్వే,మార్చి 19,ప్రభాతవార్త రైళ్ల నిర్వహణలో భద్రత,సమయపాలనలకే అత్యంత ప్రాధాన్యతనివ్వాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కోరారు. వార్షిక భద్రతా తనిఖీలలో భాగంగా బుధవారం ఆయన జోన్‌కు చెందిన కీలక విభాగాల ప్రధాన అధికారులు,గుంతకల్లు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా డివిజనల్ సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి చిత్తాపూర్ నుంచి ప్రత్యేక రైలులో బయలుదేరిన ఆయన ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గంలోని యాద్గిర్,క్రిష్ణా,ఇంజనీరింగ్ విభాగానికి చెందిన నాన్ ఇంటర్ లాకింగ్ ఎల్‌సిగేట్ 221,రాయచూరు, తుంగభద్ర బ్రిడ్జిపై తనిఖీల నిర్వహణ నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మూడు అధునాతన ట్రాలీలలో మంత్రాలయం,ఆదోని స్టేషన్‌లలో ట్రాఫిక్ విభాగానికి చెందిన ఎల్‌సి గేట్ నెంబర్195లలో ఆయన విస్తృత తనిఖీలు నిర్వహించారు. రైల్వే శాఖ ప్రతి ష్టాత్మ కంగా చేపట్టిన అమృత్ భారత్ పథకంలో భాగం గా పునర్ని ర్మిస్తు న్న రైల్వే స్టేషన్ లలో జరుగు తున్న అభివృద్ధి పనులను పరి శీలించారు. ఆయా స్టేషన్‌లలో రాజకీయ పార్టీల నాయకులు ప్రయాణికుల సమస్యలపై జీఎం జైన్‌కు వినతిపత్రాలు అందచేశారు. అనంతరం జరి గిన సమీక్ష సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రైళ్లను సజావుగా నడపడంపై వివర ణాత్మక సమీక్ష నిర్వహించారు. రైళ్ల నిర్వహణ, భద్రత అత్యంత ముఖ్యమైనదని ఆయన ఈ సందర్భంగా వక్కాణించారు. భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రోడ్ అండ్ బ్రిడ్జిలు (ఆర్‌యుబి) లెవెల్ క్రాసింగ్‌ల వద్ద అనుసరించాల్సిన భద్రతా మార్గదర్శకాలను పునరుద్ఘాటించాలని కూడా ఆయన అధికారులను ఆదేశించారు. ఆర్‌యుబిలు,రైల్వే ట్రాక్‌లకు మరింత భద్రతను నిర్ధారించడానికి అన్ని రోడ్ అండ్ బ్రిడ్జిల వద్ద కనీసం రెండు హైట్ గేజ్‌లను (రోడ్డు వాహనాల ఎత్తును నియంత్రించే ఇనుప గర్డర్) ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మెరుగైన భద్రత కోసం ట్రాక్ వెంబడి వేగ సూచిక బోర్డులను కనిపించే విధంగా ఎప్పటికప్పుడు పేయింట్ వేయాలని ఆదేశించారు. సిబ్బంది పని వేళలపై మాట్లాడుతూ రైళ్ల కదలికలపై లోతైన అధ్యయనం చేయాలని, లోకో పైలట్లు,అసిస్టెంట్ లోకో పైలట్లు, గార్డులు మొదలైన వారికి తగినంత విశ్రాంతి సమయాన్ని అందించడానికి సిబ్బంది పనివేళలను క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించారు.

# విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ఇంట విషాదం

## చికిత్స పొందుతూ మృతిచెందిన ఆయన చిన్న కుమారుడు

విజయనగరం, మార్చి 19 ప్రభాతవార్త ప్రతినిధి ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఇంట విషాదం చోటు చేసుకుంది. ఐదేళ్ళ కిందట రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అప్పటి నుంచి ఇప్పటి వరకూ చికిత్స పొందుతున్న ఆయన చిన్న కుమారుడు ప్రణీత్ బుధవారం ఉదయం మృతి చెందాడు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నాలుగేళ్ళ పది నెలల నుంచి విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడిన ప్రణీత్ బుధవారం ఉదయం తుది శ్వాస విడిచాడు. ఈ విషయం తెలుసుకున్న చిన్న శ్రీను అభిమానులు, శ్రేయోభిలాషులతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ధర్మపురిలోని ఆయన ఇంటికి చేరుకున్నారు. ప్రణీత్ మృతదేహాన్ని మధ్యాహ్నం పన్నెండు గంటల సమయంలో ధర్మపురిలోని చిన్న శ్రీను స్వగృహానికి తీసుకొచ్చారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత స్థానిక తోటపాలెం స్మశాన వాటికలో ప్రణీత్ అంత్యక్రియలు నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిన్న శ్రీను అభిమానులు, అనుచరులు ప్రణీత్ అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. చిన్న శ్రీను కుమారుడు ప్రణీత్ మరణం పట్ల మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఫోన్‌లో చిన్న శ్రీనును పరామర్శించారు. ప్రణీత్ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. అలాగే, ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వైసీపీ నాయకులతో పాటు పార్టీలకు అతీతంగా పలువురు ప్రముఖ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు చిన్న శ్రీనును పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియచేశారు.



ప్రణీత్ ( ఫైల్‌ఫోటో)

# మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్

గన్నవరం(కృష్ణా), మార్చి 19, ప్రభాతవార్త : మైనర్‌బాలిక రేప్‌కు గురైన ఘటన కృష్ణాజిల్లాలో కలకలం సృష్టించింది. సేకరించిన సమాచారం మేరకు జి.కొండూరు గ్రామానికి చెందిన మైనర్ బాలిక(13) ఈనెల 9వతేదీ గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామంలోని తన స్నేహితురాలి ఇంటికి వచ్చింది. స్నేహితురాలి ఇంటలో కుటుంబసభ్యుల మధ్య వివాదం జరుగగా వివాదానికి ఈబాలిక కారణమని స్నేహితురాలి తల్లి మందలించింది. దీంతో మనస్తాపం చెందిన బాలిక ఈనెల 13వతేదీరాత్రి స్నేహితురాలి ఇంటి నుండి బయటకు వెళ్ళింది. బాలిక ఇంటికి వెళ్ళి ఉంటుందని భావించగా, బాలిక ఇంటికి వెళ్ళక పోవటంతో ఆత్మూరు పోలీసులకు ఫిర్యాదు చేసారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టగా బాలిక ఆచూకి విజయవాడ లభించటంతో బాలికను విచారించగా, ఇంటి నుండి బయటకు వెళ్ళిన తనను గ్రామ సమీపంలో మద్యం సేవిస్తున్న యువకులు కిడ్నాప్ చేసి అత్యాచారం చేసారని తెలిపింది. మూడురోజులపాటు నిర్బంధించి అత్యాచారం చేసిన యువకులు కేసరపల్లి తీసుకువెళ్ళి స్నేహితునికి అప్పగించారు. అక్కడ మరి కొందరు అత్యాచారం చేసినట్లు తెలిపింది.

# రీ సర్వే పైలట్ ప్రాజెక్టు గ్రామాలపై నోడల్ అధికారులు విస్తృత తనిఖీలు

.తొట్టంబేడు, మార్చి 19 ప్రభాతవార్త తిరుపతిజిల్లాలోని వివిధ మండలాల్లో జరుగుతున్న రీ సర్వే పైలట్ ప్రాజెక్టు గ్రామాల్లో పనులపై పది మంది ఉన్నతాధికారులను పరిశీలనకు నియమించారు. ఇందులో భాగంగా మండలంలో 10మంది నోడల్ అధికారులను నియమించి రీసర్వే గ్రామాల్లో ఎలా జరుగుతోందో తెలుసుకున్నారు. ఇందులో భాగంగా నాయుడుపేట మండలంలోని అత్తలపాళెం గ్రామానికి ఐఎఎస్ అధికారి అడిషనల్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు, నారాయణవనంలోని పాలమంగలం గ్రామానికి ప్రాజెక్టుల జాయింట్ డైరెక్టర్ ఎస్.నిషాంత్ రెడ్డి, పి.కీజియ కుమారి కాకినాడ ఆర్డీవో, ఎస్ అండ్ ఎల్ఆర్ రేణిగుంట మండలంలోని అన్నగుంట గ్రామానికి, విఎస్ఎన్.కుమార్, జాయింట్ డైరెక్టర్‌ను సత్యవేడు మండలంలోని కదిరివేలు, డిఎల్‌బిఎల్.కుమార్, డిప్యుటీ డైరెక్టర్(హెడ్ క్వార్టర్స్) ను పాకాల మండలం టిటి పల్లి గ్రామానికి, టి.శ్రీనివాసులురెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్, సిఎస్ఓను ఆర్ సి పురం మండలం సొరకాయలపాళెం, ఎంవి.రంగప్రసాద్, ఎడి, ఎస్‌టిపి, పుత్తూరు మండలంలోని పరమేశ్వం మంగళం గ్రామానికి, టి.ప్రసాంతి బాయ్, అసిస్టెంట్ డైరెక్టర్ (హెడ్ క్వార్టర్స్) తొట్టంబేడు మండలంలోని కొన్నలి గ్రామంలో జరుగుతున్న రీసర్వేను పరిశీలించేందుకు నియమించారు. కొన్నలి గ్రామంలో 529.06 ఎకరాలు ఉందని మండల సర్వేయర్ హరనాథ్ ఉన్నతాధికారికి వివరించారు. ఎ.వేణు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే(హెడ్ క్వార్టర్స్) చంద్రగిరి మండలంలోని ఆరెపల్లి గ్రామానికి ఎస్.నాగేశ్వరరావు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, ఎస్‌టిపిను చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట గ్రామానికి నియమించారు. ఈసందర్భంగా కొన్నలి గ్రామంలో జరుగుతున్న రీసర్వేకు సంబందించి టి.ప్రసాంతి బాయ్, అసిస్టెంట్ డైరెక్టర్ (హెడ్ క్వార్టర్స్) మండల సర్వేయర్ హరనాధ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి గ్రామంలో మొత్తం భూమి ఎంత ఉంది.

# రాష్ట్రానికి రూ.7లక్షల కోట్ల పెట్టుబడులు : మంత్రి లోకేష్

గన్నవరం(కృష్ణా), మార్చి 19, ప్రభాతవార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన ఈపది నెలల కాలంలో రాష్ట్రానికి రూ.7లక్షల కోట్ల మేరకు పెట్టుబడులు వచ్చాయని, మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్దపెద్దసంస్థలు ఆసక్తి కనపరుస్తున్నట్లు రాష్ట్ర ఐటిశాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు. కృష్ణాజిల్లా మల్లవల్లిలోని మోడల్ ఇండస్ట్రియల్ పార్క్‌లో అశోక్‌లేల్యాండ్ బస్సుబాడిబిల్డింగ్ యూనిట్‌ను బుధవారం సాయంత్రం లోకేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ 2023 అగస్టు 24వతేదీ తాను యువగళం పాదయాత్ర సందర్భంగా మల్లవల్లి గ్రామంలో పర్యటించినప్పుడు యార్లగడ్డ వెంకట్రావ్, స్థానికులు లేల్యాండ్ పరిశ్రమ ప్రారంభించలేదన్న విషయం తన దృష్టికి తీసుకురాగా మన ప్రభుత్వం రాగానే లేల్యాండ్ యూనిట్‌ను ప్రారంబిస్తామని హామీ ఇచ్చానని ఈహామీని నెరవేర్చేందుకు సహకరించిన హిందుజా కుటుంబానికి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. 2019 నుండి 24 వరకు సాగిన అరాచకపాలనలో వారి వేధింపులు భరించలేక అమర్‌రాజా, లూలూ, వంటి సంస్థలతోపాటు పెద్దసంఖ్యలో పారిశ్రామికవేత్తలు అందరూ పారిపోయారని గుర్తుచేసారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పారిశ్రామికవేత్తల సమస్యలను తెలుసకుని వారికి అనువైన వాతావరణం కల్పించటంతో వెళ్ళిపోయిన వారందరూ తిరిగి రావటంతోపాటు కొత్తగా మరిన్ని పరిశ్రమలు వస్తున్నాయని వివరించారు. మిత్తల్ గ్రీన్‌ఫీల్డ్ సిటీ, బిపిసిఎల్, టిసిఎస్, ఎల్‌జి వంటి సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. టాటా గ్రూప్ 7గీగావాట్స్ పవర్ ప్లాంట్ పెట్టేందుకు యంఓయూ కుదుర్చుకుందన్నారు. మచిలీపట్నంలో గ్రీన్ హైడ్రోజన్ యూనిట్ ఏర్పాటు కానుందన్నారు. ఈసంస్థలు అన్ని ఏర్పాటయితే రాష్ట్రంలో 4లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. మన రాష్ట్రం పరిశ్రమలకు హబ్‌గా మారుతుందని ధీమా వ్యక్తం చేసారు. అశోక్‌లెల్యాండ్ సంస్థ కొత్తగా పెట్టుబడుల్లో మన రాష్ట్రానికి తొలి ప్రాధాన్యతనివ్వాలని విజ్ఞప్తి చేసారు. లెల్యాండ్ మొదటి ఫెజ్‌లో ఇక్కడ 600మందికి ఉద్యోగాలు ఇవ్వగా, సంవత్సరానికి 2400 బస్సులు తయారు చేస్తుందని, రెండవఫెజ్ నిర్మాణం పూర్తయితే 1200 మందికి ఉద్యోగాలు లభించటంతోపాటు ఏడాదికి 4800 బస్సులను తయారు చేస్తుందన్నారు. పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతా ద్వారా జాప్యం లేకుండా వెంటనే విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తమిళనాడుకు చెన్నై, కర్నాటకకు బెంగుళూరు, తెలంగాణాకు హైదరాబాద్‌లు ఉన్నాయని, మన రాష్ట్రానికి ఏముందన్న ప్రశ్నకు మన రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ఉన్నారని ఆయనే ఒక బ్రాండ్ అని పేర్కొన్నారు. రానున్న రెండేళ్ళలో మల్లవల్లి పారిశ్రామికవాడలో పూరి స్థాయిలో పరిశ్రమలు ఏర్పాటవుతాయని లోకేష్ తెలిపారు.



అశోక్‌లేల్యాండ్ బస్సుబాడిబిల్డింగ్ యూనిట్‌ను బుధవారంప్రారంభించిన మంత్రి లోకేష్

# కొరియర్ వ్యాన్, బైక్ ఢీ- ఇద్దరు మృతి

దత్తిరాజేరు (విజయనగరం జిల్లా) మార్చి 19 ప్రభాతవార్త : విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొరియర్ వ్యాన్, బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందారు. బుధవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలో గల కోరపు కొత్తవలస కూడలి వద్ద 26వ జాతీయ రహదారిపై వ్యాన్,బైక్ ఢీకొన్న ప్రమాదంలో తాడెందొరవలస గ్రామానికి చెందిన కట్టబోను లక్ష్మణరావు (23), ఆవాల రాము (55) సంఘటనా స్థలంలో అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఎస్.బూర్జువలస ఎస్.ఐ రాజేష్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడెందొరవలస గ్రామం నుంచి పల్సర్ బైక్‌పై కె.క్రిష్ణాపురం గ్రామంలో బారసాల కార్యక్రమానికి బయలుదేరి వెళుతున్న సమయంలో బైక్‌ను కె. కొత్తవలస జంక్షన్ వద్ద రామభద్రపురం నుంచి విజయనగరం వెళ్తున్న కొరియర్ వ్యాన్ గట్టిగా ఢీకొంది. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తి లక్ష్మణరావుకు తండ్రి వెంకట్ రావు, తల్లి అప్పలకొండ, అన్నయ్య శంకర్రావు ఉన్నారు. కొడుకు మరణ వార్త కుటుంబ సభ్యులు అంది వచ్చిన కొడుకు అనంత లోకాలకు వెళ్లిపోయాడని మృతదేహం వద్ద కన్నీరు మున్నీరయ్యారు. మరో మృతుడు ఆవాల రాముకు భార్య కొండమ్మ, కొడుకులు గోవింద్, కిరణ్ ఉన్నారు. కుటుంబ పెద్ద చనిపోవడంతో తామెలా బతకాలని రాము కుటుంబ సభ్యులు భోరుమంటున్నారు. బైక్‌ను ఢీకొట్టిన వ్యాన్ డ్రైవరు ద్వారపూడి గ్రామానికి చెందిన సగడం రాంబాబుగా గుర్తించామని పోలీసులు చెబుతున్నారు. కాగా మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బొబ్బిలి వీణల తయారీకి పనస కలపను కొనుగోలు చేసి ఇస్తాం: మంత్రి సవిత

## - రాష్టంలో విస్తారంగా పనస మొక్కల పెంపకం - లేపాక్షి షోరూమ్‌లఏర్పాటు



బనానా ఫైబర్ తో రూపొందించిన హ్యాండ్ బ్యాగ్‌ను అసెంబ్లీలో ప్రదర్శిస్తున్న మంత్రి సవిత

విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి: బొబ్బిలి వీణ తయారీదారులకు అవసరమైన ముడి సరకు పనస చెక్కను ఇతర రాష్ట్రాల నుంచి ప్రభుత్వమే కొనుగోలు చేసి అందజేయనుందని సమాధానమిచ్చిన రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. రాష్టంలో కొత్తగా లేపాక్షి షో రూమ్ లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బుధవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో సభ్యులు అడిగి ప్రశ్నలకు మంత్రి స్పందించారు. ప్రపంచ గుర్తింపు పొందిన బొబ్బిలి వీణ తయారీదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వారికి అవసరమైన ముడి సరకు పనస చెక్కను అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్టంలో విస్తారంగా పనస చెట్ల పెంపకానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి యాక్షన్ ప్లాన్ కూడా రూపొందించినట్లు వెల్లడించారు. ఇదే విషయమై ఇప్పటికే అటవీ, గిరిజన సంక్షేమ శాఖాధికారులతో చర్చించామన్నారు. వీణ తయారీకి 30 ఏళ్లు పెరిగిన పనస చెట్టు కలప మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పనస కలప కొనుగోలు చేసి వీణ తయారీదారులకు అందించాలి.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌కు భూ సేకరణకు సంబంధించిన వారికి న్యాయం చేస్తాం - రెవెన్యూమంత్రి అనగాని



భూ పరిపాలన సంస్కరణలపై చర్చిస్తున్న మంత్రి వర్గ ఉపసంఘం

విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:విశాఖ స్టీల్ ప్లాంట్ కు భూ సేకరణకు సంబంధించి ఇచ్చిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో మిగిలి పోయిన వారికి త్వరలోనే న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు భూసేకరణపై ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుతీరుపై టీడీపీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు.20 మంది రైతులకు భూసేకరణకు సంబంధించిన నష్ట పరిహారం ఇవ్వాల్సి ఉంది.వీరికి సంబంధించి కోర్టుల్లో కేసులు ఉన్నాయి. వాటిని త్వరగా పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తాం. 624 నిర్వాసితులకు ఇంకా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాల్సి ఉంది. త్వరలోనే ఇచ్చేస్తాం. 7,897 మంది నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉంది. దీనిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల క్రమబద్దీకరణపై జీవో నెంబర్ 30 ద్వారా పేదలు ఆక్రమించి ఇళ్లు కట్టుకున్న అభ్యంతరం లేని స్థలాలను మాత్రమే క్రమబద్ధీకరిస్తున్నా మని మంత్రి తెలిపారు. శాసనసభ్యులు గణబాబు, గద్దె రామ్మోహనరావు, . వెలగా వేణుగోపాల్, బొండా ఉమామహేశ్వరరావు, కొణతాల రామకృష్ణ తదితరులు ఈ అంశంపై మాట్లాడారు. బొండా ఉమామహేశ్వరరావు ఈ అంశంపై స్పష్టత ఉండాలన్నారు. అధికారులు ప్రభుత్వం నిర్ణయానికి విరుద్ధంగా వ్యవహరించకుండా వారికి మార్గదర్శనం జరగాలన్నారు. బొండా ఉమా మహేశ్వరరావు విషయాన్ని చక్కగా వివరించారని, ఈ విషయంతో తాను కుడా రెవెన్యూశాఖ వ్యవహరించాలని కోరుతున్నట్లు స్పీకరు అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. ఫ్రీ హోల్డ్ చేసిన అసైన్డ్ ఇళ్ల పట్టాల క్రమబద్ధీకరణ జీవో నెంబర్ 30 పరిధిలోకి రావు. ఫ్రీ హోల్డ్ చేసిన అసైన్డ్ భూముల విషయంలో పేదలకు న్యాయం చేసేలా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి వర్గ ఉప సంఘం చర్చిస్తుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ప్రాంతాల వారీగా ఎమ్మెల్యేలతోనూ సమావేశాలు ఏర్పాటు చేసి ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణలో పేదలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి సచివాలయంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన భేటి అయిన భూ పరిపాలన సంస్కరణలపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘంఉప సంఘం భేటికి హాజరైన మంత్రులు పయ్యావుల కేశవ్, నారాయణ, టిజి భరత్, ఆనం రామనారాయణ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రధానంగా ఐదు అంశాలైన ఫ్రీ హోల్డ్, 22ఎ భూములు, అందరికీ ఇళ్లు, నాలా, అసైన్మెంట్ కమిటీల ఏర్పాటుపై లోతుగా చర్చించామన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ప్రవేశాలకు 22 నుంచి దరఖాస్తుల స్వీకరణ

విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ప్రవేశాలకు మార్చి 22 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్టు సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు తెలిపారు. రాష్టంలోని 352 కేజీబీవీల్లో 202526 విద్యా సంవత్సరానికి 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయన్నారు.

# తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ తో ఎపి వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ

విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి: తెలంగాణ నుంచి ఆంధ్ర కు రావాల్సిన 55 కోట్లను త్వరితగతిన బదిలీ చేయమని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కోరారు.ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించిన పాత రికార్డులు అప్పగించమన్నారు.త్వరలో ఇరు రాష్ట్రాల బోర్డ్ సభ్యులు కలిసి సమీక్షించి సమస్యను పరిష్కరిస్తాం. హైదరాబాద్ లోని నాంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని తో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రాష్ట్ర విభజన లో భాగంగా భారత ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2015లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు వేర్వేరు వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డులో ఉన్న డిపాజిట్లు, పెట్టుబడులు, మరియు నగదు నిల్వలను ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డుకు బదిలీ చేయాలని గెజిట్ లో స్పష్టంగా పేర్కొందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రానికి రావాల్సిన కోట్ల రూపాయల నిధులు, రాష్ట్రానికి సంబంధించిన పాత రికార్డులు ఇప్పటివరకు అప్పగించలేదని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు రావాల్సిన రూ. 55,49,44,123/ త్వరితగతిన బదిలీ చేయాలని కోరారు.

# ఎస్సీ ఉపవర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన

విజయవాడ, మార్చి 19, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల రిజిస్ట్రేషన్ నెం.392/2024 సంఘం ఎస్సీ ఉపవర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నా చేయడానికి ముందుగానే పోలీసుల నుండి అనుమతి తీసుకున్నప్పటికి ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల సంఘానికి రాత్రికి రాత్రి ఒంటిగంట సమయంలో ధర్నాకు అనుమతి లేదంటూ పోలీసులు చెప్పడం అప్రజాస్వామికం చట్ట వ్యతిరేకమని ప్రభుత్వం మాలల పట్ల వ్యతిరేకంగా రాజ్యాంగానికి విరుద్ధంగా నడుస్తోంది. కూటమి ప్రభుత్వం మాలల హక్కులను నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకుందని బుధవారం రాష్ట్ర గవర్నర్‌కు ముఖ్యమంత్రికి డిమాండ్స్‌ని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నూతలపాటి జగదీష్ ఆధ్వర్యంలో మెమోరాండం రూపకంగా ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించి ఎలాంటి ఎంపిరికల్ డేటా లేకుండా వెనుకబాటు తనాన్ని నిర్ధారించకుండానే షెడ్యూలు కులాల ఉప వర్గీకరణకు ప్రయత్నిస్తున్నందున సంఘం తరపున మేము తీవ్రముగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు బేతల్ సుదర్శన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి అనిల్ కమార్ ట్రెజరర్ యారం శ్యాం కుమార్, ఈపిడిసిఎల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ చొప్పల సాయిబాబా, జంగం సుబ్బారావు, గుదే రాంబాబు, శంకర్‌రావు, విజయ్‌బాబు, అర్జున్ కుమార్ మొదలగువారు పాల్గొని తమ డిమాండ్లను తెలియచేశారు. ఉపవర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అంటరానితనం ఎదుర్కొన్న హోమ్‌జీనస్ కులాలను ఉపవర్గీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం. జన ప్రాతిపదికగా ఉపవర్గీకరణ చేయకుండా సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించి వెనుకబాటుతనాన్ని ఆధారంగా చేసుకుని ఉపవర్గీకరణ చేయాలి. అలా చేయాల్సి వస్తే రాష్ట్రాని యూనిట్‌గా కాకుండా జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకోవాలి. రెల్లి కులస్తులు లేని జిల్లాల్లో కూడా ఇచ్చిన 1% రిజర్వేషన్ మాదిగలకు ఇచ్చినట్లు మాత్రమే అవుతుంది. శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాల్లో మాత్రమే ఉన్న రెల్లి కులానికి రాష్ట్రవ్యాప్తంగా 1% రిజర్వేషన్ ఇవ్వడం అనా య్యయం మాలలను కేవలం బి-గ్రూప్‌లో ఉండాలి. ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 21% పెంచాలి అనే పలు డిమాండ్లను వెల్లిబుచ్చారు. మేము దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము.



ధర్నా చౌక్‌లో నిరసన చేస్తున్న ఎపి మాల ఉద్యోగుల సంఘ ప్రతినిధులు

20-3P□g7exHMNWJQE.qxd:20-3P□g7exHMNWJQE.qxd 01/01/01 8:46 AM Page 1






# తెలంగాణలో స్థిరమైన ఆర్థిక వృద్ధి

## మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు

### గంట 40 నిమిషాలపాటు చదివిన మంత్రి

### రూ.3,04,965 కోట్లతో బడ్జెట్

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా.. శాసన మండలిలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రవేశపట్టారు. బుధవారం ఉదయం 11 గంటలకు శాసన మండలి సమావేశాలు ప్రారంభం కాగానే బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాలని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. దీంతో ఆర్థిక శాఖ మంత్రి తరపున మండలిలో మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్‌ను చదివి వినిపించారు. సుమారు గంట 40 నిమిషాల పాటు బడ్జెట్‌ను చదివి వినిపించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం వ్యయం రూ. 3,04,965 కోట్లని.. అందులో రెవిన్యూ వ్యయం రూ. 2,26,982 కోట్లు కాగా మూలధన వ్యయం రూ. 36,504 కోట్లుగా ప్రతిపాదిస్తున్నట్టు తెలిపారు. బడ్జెట్ ప్రతిపాదనను సభ ఆమోదం కోసం ప్రవేశ పెడుతున్నట్టు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరం సభను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు.

### పన్నుల పంపిణీలో దక్షిణాది రాష్ట్రాలకు తగ్గుతున్న వాటా

### జిఎస్‌డిపిలో వ్యవసాయరంగం నుంచి తక్కువ వాటా

### 42.7శాతం శ్రామికరంగానికి వ్యవసాయంతోనే ఉపాధి



**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధి సాధిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ స్థూల రాష్ట్ర ఉత్పత్తి ప్రస్తుత ధరల ప్రకారం పదహారు లక్షల పన్నెండు వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది కోట్లు ఉంది. గత సంవత్సరం కంటే 10.1శాతం వృద్ధిశాతం నమోదైంది. దేశ స్థూల ఉత్పత్తిలో 9.9శాతం వృద్ధి శాతం ఉంది. ప్రస్తుత ధరల ప్రకారం దేశ జిడిపి మూడుకోట్ల ముప్పై ఒక్క లక్షల మూడువేల రెండువందల పదిహేను కోట్లు ఉంది. తెలంగాణీయుల తలసరి ఆదాయం దేశ తలసరి ఆదాయంతో పోల్చితే 1,74,172కోట్లు అంటే 1.8రెట్లు అధికంగా ఉంది. తెలంగాణీయుల తలసరి ఆదాయం 3,79,751 వుంది. తలసరి ఆదాయంలో 9.6శాతం వృద్ధిరేటు ఉంది. దేశ తలసరి ఆదాయం 2,05,579 ఉంది. దేశం మొత్తం తలసరి ఆదాయం వృద్ధిరేటు 8.8 శాతం ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరం తెలంగాణ ఆర్థిక పుష్టికి సేవారంగంలో 66.3శాతం, పారిశ్రామిక రంగం 16.7శాతం, వ్యవసాయం దాని అనుబంధరగాలు 17.3శాతం స్థూల రాష్ట్ర విలువ అందించింది. వ్యవసాయం దాని అనుబంధ రంగాలు జిఎస్‌డిపిలో తక్కువ వాటా కలిగినా రాష్ట్రంలోని మొత్తం శ్రామికరంగంలో 42.7శాతం మందికి ఉపాధి కల్పిస్తున్నది. రాష్ట్ర పరిశ్రమలు 22.5శాతం మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. చైనాప్లస్‌వన్ వ్యూహం ద్వారా తెలంగాణను ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజి, విద్యుత్ వాహనాలు పునరుత్పాదక శక్తి రంగాలలో గ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది. రాష్ట్రంలో సేవా రంగం అత్యధికంగా 34.8శాతం మందిక ఉపాధి కల్పిస్తున్నది. ఐటి, సాఫ్ట్‌వేర్‌సేవలు, పిన్‌టెక్,లాజిస్టిక్స్ పర్యాటక రంగాలు ఉపాధికి దోహదపడుతున్నాయి. తెలంగాణలో శామ్రికశక్తి 68.7శాతం ఉండగా దేశీయ సగటు 64.3శాతం ఉంది. మహిళల ఉపాధి 52.7శాతం ఉండగా ఇది దేశీయ సగటులో 45.2శాతం ఉంది. వెనుకబడిన వర్గాలు అత్యధికంగా ఉపాధి పొందుతున్నారు. దేశంలోనే దక్షిణాది రాష్ట్రాలు ఆర్థికంగా బలంగా ఉన్నాయి. అందులో పదేళ్ళ క్రితం ఏర్పాటైన తెలంగాణ శీఘ్రగతిన అభివృద్ధిచెందుతోంది. కేంద్రం మాత్రం దక్షిణాధి రాష్ట్రలకు పన్నుల పంపిణీలో వాటా తగ్గిస్తుండటంతో ఆయా రాష్ట్రాల అభివృద్ధికి అడ్డంకిగా మారింది. ఆర్థిక సంఘం న్యాయమైన వాటాను జిఎస్‌డిపికి వెయిటేజ్ ఇవ్వడం ద్వారా పంపిణీ చేయాలని తెలంగాణ పట్టబడుతోంది. తెలంగాణ ప్రభుత్వం సమాంతర పన్నుల పంపిణీ సూత్రంలో సంస్కరణలు తీసుకొని రావాలని సూచిస్తున్నది. తలసరి ఆదాయం దూరం అనే ప్రాతిపదిక తగ్గించి జిఎస్‌డికి 50శాతం వెయిటేజీ ఇవ్వాలని కోరుతోంది. తెలంగాణకు 14ఆర్థిక సంఘం ద్వారా 2.437 శాతం నిధులు పంపిణీ జరిగితే 15వ ఆర్థికసంఘం కాలంలో దాని విలువ 2.102కు తగ్గింది. అభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు తక్కువ నిధులు ఇవ్వడంతో తెలంగాణకు నిధులు అతితక్కువగా వస్తున్నాయి. కేంద్రం జనాభా ప్రాతిపదికన కొన్నింటికి నిధులు కేటాయిస్తుంది. దీనితో తెలంగాణలో కుటుంబ నియంత్రణ పాటించి అభివృద్ధిచెండంతో అత్యంత వెనుకబడిన ఉత్తరాధి రాష్ట్రాలకు నిధులు ఎక్కువగాకేటాయిస్తున్నారు. దీనితో దేశ ఆర్థిక వృద్ధికి దోహద పడుతున్న తెలంగాణకు తలసరి ఆదాయం వృద్ధి కారణంగా, అత్యల్పజనాభాకారణంగా రెండు విధాలుగా ఆదాయం కోల్పోవాల్సి వస్తున్నది. దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదపడే రాష్ట్రాలను ప్రోత్సహించేల ఆ పన్నుల పంపిణీ విధానం మరింత హేతుబద్దతతో మార్చాలని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రాలకు 41శాతం వాటా ఇస్తున్నదాన్ని 50శాతంకు పెంచాలని తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించింది.

## పరిశ్రమల శాఖకు రూ.3,527 కోట్లు

### వచ్చే ఐదేళ్లకు ఎంఎస్‌ఎంఇకు రూ.4,000 కోట్లు



**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ శాఖకు రూ.3527కోట్లు కేటాయింపులు చేస్తున్నామని, అదేవిధంగా వచ్చే ఐదు సంవత్సరాలలో ఎంఎస్‌ఎంఇలకు రూ.4000 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ శాసనసభలో ప్రవేశపెట్టారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పర్కిరించే లక్ష్యంతో ఎంఎస్‌ఎంఈ పాలసీ 2024ను తెలంగాణ ప్రభుత్వం తీసుకొని వచ్చింది. రాబోయే ఐదేళ్లలో ఎంఎస్‌ఎంఈల అభివృద్ధి కోసం రూ.4000కోట్లు కేటాయింపలు చేస్తున్నట్లు ఈ మొత్తంతో 25,000కు పైచిలుకు కొత్త ఎంఎస్‌ఎంఈ పరిశ్రమలను స్థాపించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ పాలసీతో స్వయం సహాయక బృందాలు, ఎంఎస్‌ఎఈలుగా మారేందుకు అన్ని దశల్లో సహాయం అందిస్తామని తెలిపారు. పారిశ్రామిక ప్రోత్సాహకాలపై మాట్లాడుతూ నూతన పారిశ్రామిక పార్కుల్లో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామికవేత్తలకు, 15 శాతం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కేటాయించాలని నిర్ణయించామని తెలిపారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల పారిశ్రామికవేత్తలకు 50 లక్షల రూపాయల పరిమితికిలోబడి 50 శాతం వరకు భూమి ధరలో రాయితీని ఇస్తుంది. అదనంగా, ప్రైవేట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల అభివృద్ధిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం స్టాంప్ డ్యూటీ తగ్గింపులు, విద్యుత్ వినియోగ చార్జీలు, భూమి ధర రాయితీలను అందిస్తుంది. ఆర్థిక సవాళ్లను పర్కిరించడానికి, పాలసీలో మూలధన పెట్టుబడి రాయితీ పథకాన్ని కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

**మెగా మాస్టర్ ప్లాన్-2050**

మెగా మాస్టర్ ప్లాన్- 2050 నాటికి తెలంగాణ అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే లక్ష్యంతో మెగా మాస్టర్ ప్లాన్-2050 పాలసీని ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. హైదరాబాద్ ఒక్క చోటే పారిశ్రామిక ప్రగతి కేంద్రీకృతం కాకుండా, పారిశ్రామిక వికేంద్రీకరణ జరిపి తెలంగాణలోని అన్ని ప్రాంతాలు, హైదరాబాద్ తరహాలోనే అభివృద్ధి చెందాలన్నది ఈ పాలసీ ప్రధాన లక్ష్యం అన్నారు. ర్ష్టంలోని అన్ని ప్రాంతాలలోను ఐటి, ఫార్మా, హెల్త్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబెల్, గార్మెంట్స్, మెటల్ వేర్, చేనేత, ఆభరణాల తయారీ మొదలైన క్లస్టర్లను ఏర్పాటు చేసి, పరిశ్రమలను అభివృద్ధి పరచడానికి కావలసిన అన్ని చర్యలు చేపడతున్నామని, అంతేకాకుండా, హైదరాబాద్, వరంగల్ పారిశ్రామిక కారిడార్‌ను ఎన్‌హెచ్ 163కి ఇరువైపుల ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. ఔధాల తయారీ కంపెనీలకు, బయోటెక్, లెఫ్ సైన్సెస్ కంపెనీలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం తోడ్పడుతుంది. యాంటీ బయాటిక్స్, సింథటిక్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔధ ఉత్పత్తులు, కాస్మోటిక్స్ సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యత ఉంటుందని వివరించారు.

**పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణ**

తెలంగాణ ర్ష్టం ఇప్పటికే పెట్టుబడులకు గొప్ప ఆకర్షణ కేంద్రంగా మారిందన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొని పారిశ్రామికవేత్తలను కలిసి వారిని మన ర్ష్టంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించడం జరిగిందన్నారు. టెక్నాలజి, గ్రీన్ ఎనర్జీ, డిఫెన్స్, డాటా ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి కీలక రంగాలలో ఉన్న 16 ప్రపంచ అగ్రగామి కంపెనీలతో సుమారు రూ.1.78లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల ఒప్పందాలను ర్ష్ట ప్రభుత్వం కుదుర్చుకుందన్నారు. గత ఏడాదితో పోల్చితే, ఈ ఏడాది పెట్టుబడుల విలువ నాలుగు రెట్లు ఎక్కువ. అమెరికా, సౌత్ కొరియా, సింగపూర్ దేశాల పర్యటనలో ముఖ్యమంత్రి మరో 14,900 కోట్ల రూపాయలు పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు.



## ఐటి శాఖకు రూ.774 కోట్లు

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర బడ్జెట్‌లో ఇన్ఫర్మేన్ టెక్నాలజి శాఖకు బడ్జెట్‌లో రూ.774 కోట్ల రూపాయలను ఆర్థిక శాఖ మంత్రి ప్రతిపాదించారు. ర్ష్ట ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో ఏఐ గ్లోబల్ సమ్మిట్-2024ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. యుఎస్‌ఏ, యుకె నెదర్లాండ్స్, మలేయాతో పాటు దాదాపు 100 దేశాల కంపెనీ యజమానులు, ఏఐ నిపుణులు, స్టార్టప్‌లు, విద్యార్థులతో సహా 10,000 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారన్నారు. ఎన్‌విఐడిఐఏ, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వెబ్ సర్వీస్, సిడిఏసి వంటి కీలకమైన ఏఐ కంపెనీలతోనూ, ఇతర స్టార్టప్‌లతోనూ ప్రభుత్వం 20 అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకుందని తెలిపారు. తెలంగాణని ఏఐ టెక్నాలజీలో అగ్రభాగాన నిలిపేందుకు ఏఐ స్ట్రాటజిక్ రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించినట్లు, ఏఐ ఆధారిత అంకురాలను ప్రోత్సహించడం, ప్రభుత్వ ఉద్యోగుల, యువత యొక్క ఏఐ నైపుణ్యతను పెంపొందించడం, పరిపాలనలో ఏఐ వినియోగించుకోవడం ఈ రోడ్ మ్యాప్ యొక్క ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీలో అంతర్భాగంగా 200 ఎకరాలలో ప్రత్యేకంగా ఏఐ సిటిని నిర్మిస్తామని తెలిపారు.

## ఇది ప్రజారంజక బడ్జెట్

### బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజా రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్ అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించిందన్నారు. తమ ప్రభుత్వంలో విద్యా, వైద్యం, పరిశ్రమల ప్రోత్సాహానికి, మహిళా ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పేట వేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు ఉపాధి అవకాశాలను పెంచడానికి ఇటీవల ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రత్యేక నిధులు కేటాయించామన్నారు. బీసీ సంక్షేమం, ఆర్టీసీకి అధిక నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు బోనస్‌కి నిధులు కేటాయించి తమది రైతు ప్రభుత్వంగా మరోసారి నిరూపించుకుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా నిధులు కేటాయింపు జరిగిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించడానికి ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కి భారీగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అధునాతన సాంకేతిక శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేసి విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించడం.. 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో డాక్టబర్ బిఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ లను ఏర్పాటు చేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. గిరిజనాభివృద్ధి కోసం రాష్ట్రంలో మొదటిసారిగా ఇందిరా గిరి జల వికాసం పేరుతో ప్రత్యేక పథకం ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఎంఎస్‌ఎంఈల అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించడం వల్ల పారిశ్రామికంగం మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మొదటిసారి నూతన టూరిజం పాలసి అమలులోకి తేవడం వల్ల రాష్ట్రంలో మరింత పర్యాటకం అభివృద్ధి చెందుతుందన్నారు. సినిమా రంగాల వారికి గద్దర్ అవార్డులు ప్రకటించడం గద్దర్ అన్ననీ గౌరవించుకోవడమేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 ప్రాంతాల్లో ఏకో టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్‌పై ప్రత్యేక ఫోకస్ చేసి మౌలిక సదుపాయాల అభివృద్ధి.. హోంగార్డులకు రోజు వేతనాలను పెంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మిత్ర యాప్ ద్వారా డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మించడం అభినందనీయమన్నారు.

## బిసి సంక్షేమానికి రూ. 11,405 కోట్లు

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో బిసి సంక్షేమానికి రూ. 11,405 కోట్లను కేటాయించింది. రాబోయే రోజుల్లో బిసిలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ బిల్లును ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కంటే ఈ ఏడాది బడ్జెట్‌లో స్వల్పంగా నిధులను పెంచింది. అయితే ప్రభుత్వం కేటాయించిన నిధుల్లో 90 శాతం వరకు విద్యార్థులకిచ్చే ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకే ఖర్చు కానుంది. బిసి సంక్షేమానికి కేటాయించిన నిధులోలన గత ఏడాది కంటే ఈ ఏడాది అదనంగా రూ. 2205 కోట్లను కేటాయించింది. గత ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 9200 కోట్లను బిసి సంక్షేమానికి కేటాయించగా.. 2025-26 లో దానిని కాస్త రూ. 11,405 కోట్లకు పెంచింది. చేనేత కార్మికుల కోసం రాజన్న సిరిసిల్ల, వేములవాడల్లో రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్‌తో నూలు డిపోను ఏర్పాటు చేయనున్నారు.

## పంచాయతీరాజ్‌కు రూ. 31,605 కోట్లు

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త** :బడ్జెట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కు కేటాయించిన మొత్తం రూ.31,605 కోట్లు ముఖ్యమైన కేటాయింపులు కాగా వీటిలో చేయూత పెన్షన్ల రూ.14,861 కోట్లు మిషన్ భగీరథ బకాయిల చెల్లింపుల కోసం రూ.6000 కోట్లు, స్టేట్ ఫైనాన్స్ కమీషన్ గ్రాంట్స్ రూ. 2062 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం రూ. 600 కోట్లు, మహిళా సంఘాలకు వడ్డీలకు రూ.1511 కోట్లు, గ్రామీణ రోడ్ల నిర్మాణం, నిర్వహణ రూ.1220 కోట్లు, హామ్ విధానంలో గ్రామీణ రోడ్ల నిర్మాణానికి కేటా యించగా రూ. 275 కోట్లతో 51216 పిల్ల కాలువల, ఇతర కాలువల పూడిక తీతలకు కేటాయించారు.

## పరిపాలన వ్యయం రూ. 11,544కోట్లు.. మౌలిక వసతులకు రూ.11,829 కోట్లు

**హైదరాబాద్, మార్చి 19,ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖకు బడ్జెట్‌లో రూ. 23,373 కోట్లు ప్రతిపాదించారు. అందులో పరిపాలన వ్యయాలు రూ.11544కోట్లు, స్కీమ్స్‌కు 11829 కోట్లు కేటాయింపులు చేశారు. ఏడులక్షల ఎకరాల ఆయకట్టు కొత్తగా సృష్టించాలనే లక్ష్యం చేదించడాని ప్రస్తుతం ప్రతిపాదించిన నిధులు అరకొరగానే ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యం చేరుకోవడానికి కనీసం స్కీమ్స్‌కోసం 19వేల కోట్లు ప్రతిపాదిస్తే కాస్తాపనులు వేగంగా జరిగేవని నీటిపారుదల నిపుణులు భావిస్తున్నారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యత క్రమంలో ఎబి కేటగిరిగా విభజించారు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సేద్యంలోకి తీసుకొని రావాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం నెరవేడం కష్టంగానే ఉంది. మరోవైపు కృష్ణానదిలో నీరు దారిమళ్ళకుండా అవసరమైతే టెలిమెట్రిక్ వ్యవస్థ ఏర్పాటుకు అయ్యే ఖర్చును కూడా భరించేందుకు తెలంగాణ సిద్దంగా ఉంది. పోరాడి సాధించుకున్న తెలంగాణలో కృష్ణా,గోదావరి నీటికేటాయింపులు న్యాయమైన వాటా పొందడంతోపాటు వాటిని ప్రాజెక్టులు కట్టిసద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యం ప్రస్తుత బడ్జెట్‌లో ప్రతిపాదించిన నిధులు ఎంతమేరకు దోహదం చేస్తుందో వేచి చూడాల్సి ఉంటుంది. జైపాల్‌రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కెపి లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం సత్వరం చేపడుతోంది. మూసీ ప్రాజెక్టు పరిధిలోని బునాదిగాని కాలువ ప్రాజెక్టు పునరుద్దరణకు 266.65కోట్లు పాలనపరమైన అనుమతి ఇచ్చారు. ఉదయసముద్రం నుంచి 6.7టిఎంసిల నీటిని బ్రాహ్మణ వెలమల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు లిఫ్ట్‌చేయబడుతోంది ఈ ప్రాజెక్టు వ్లల 94 గ్రామాలలో లక్షల ఎరాకలకు సాగునీరు,107 గ్రామాలకు ఫ్లోరైడ్ నీటికి బదులు తాగు అందుతుంది.

## బడ్జెట్‌లో విద్యుత్‌కు ప్రాధాన్యత

### రూ.21,221 కోట్లు.. 2024-25 కంటే రెట్టింపు

### పెరుగుతున్న సబ్సిడీల భారం

### సంప్రదాయేతర ఇంధన వనరులకు ప్రోత్సాహం



**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్‌కు సర్కార్ అత్యంత ప్రాధాన్యత నిస్తోంది. వివిధ వర్గాలకు ఇస్తున్న విద్యుత్ సబ్సిడీల భారం పెరుగుతుండగా, మరోవైపు కరెంటు చార్జీలు పెంచకుండా, డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేసేందుకు కొత్త ప్రాజెక్టులు, సంప్రదాయేతర ఇంధన వనులకు ప్రోత్సాహం కల్పిస్తూ అందుకు అనుగుణంగా 2025-26 వార్షిక బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. ఇందుకు గాను 2024-25 అంచనా బడ్జెట్ రూ.16,410 కోట్ల కంటే ఈ సారి దాదాపు రెట్టింపు కేటాయింపులు పెంచింది. ఈ నేపథ్యంలో వచ్చే బడ్జెట్‌లో విద్యుత్ శాఖకు రూ. 21,221 కోట్లను కేటాయించింది. అంతే కాకుండా గత ఏడాది నుండి అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ నిమిత్తం ఈ బడ్జెట్‌లో రూ.2,418 కోట్లను కేటాయింపు జరిపింది. దీంతో పాటు, కొన్ని వృత్తులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కూడా ఇస్తోంది. కొరత లేకుండా విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యంగా బడ్జెట్‌లో పేర్కొంది. ఇదే సమయంలో సంప్రదాయ ఇంధన వనరులను ఒక మార్గంగా ఉపయోగిస్తూనే, వాటి వాడకంపై దృష్టి పెట్టడం మరియు విద్యుత్తు ఉత్పత్తి సాధనంగా విద్యుత్తు వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించింది. ఈ ఏడాది ఇప్పటికే విద్యుత్ డిమాండ్ 16918 మెగావాట్లకు చేరుకుంది. భవిష్యత్‌లో ఇది మరింత పెరుగుతుందని అంచనా వేసింది. పునరుత్పాదక ఇంధన ఆవశ్యకతకు సంబంధించి, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ -2025ను ఇప్పటికే ప్రచురించింది. ఈ విధానం ప్రకారం, 2030 నాటికి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని 2000 మెగావాట్లు మరియు 2035 నాటికి 40000 మెగావాట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. గ్రిడ్ అవసరాలను తీర్చడానికి, 250 మెగావాట్ల బ్యాటరీ శక్తి నిల్వ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే రైతులకు అందించే ఉచిత విద్యుత్ కోసం ఈ బడ్జెట్‌లో సబ్సిడీగా రూ.11,500 కోట్లు కేటాయించింది. అదనంగా, గృహ జ్యోతి పథకం కింద రాష్ట్రంలోని 50 లక్షల కుటుంబాలు, 30,000 ప్రభుత్వ యాజమాన్యంలోని గ్రామాలకు 20051 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించబడుతోంది. ఈ పథకాల కోసం ఈ బడ్జెట్‌లో రూ.3,000 కోట్లు కేటాయించారు. అలాగే యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు 2025 నాటికి ఐదు యూనిట్లను ప్రారంభించడానికి మేము అవసరమైన చర్యలు తీసుకుంటోంది. అంతేకాకుండా ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలను అందించడానికి, ప్రభుత్వం రాష్ట్రంలో ఉచిత అంబులెన్స్ సేవను ప్రారంభించింది. ఏదైనా కారణం చేత అంబులెన్స్ పనిచేయకపోతే మొదటిసారిగా 1912 అంకెల నంబర్‌ను నమోదు చేస్తారు. హైదరాబాద్‌లో 57 సబ్ డివిజన్లకు ఒక వాహనాన్ని కేటాయించారు. తరువాత, ఈ సౌకర్యం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించబడుతుంది. ఇక వచ్చే 2025-26 ఆర్థిక సంత్సరానికి తెలంగాణలో కరెంట్ చార్జీలను ప్రత్యక్షంగా పెంచకుండా ఉండాలని రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థలకు ప్రభుత్వం స్పష్టం చేసింది.పంపిణీ సంస్థల ఆదాయ, ఖర్చుల మధ్య ఈ ఏడాది రూ.20 వేల కోట్లకు పైగా లోటు ఉండనుందని అంచనా వేస్తున్నాయి. ఇక రాష్ట్రంలో 28 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసినందుకుగాను రూ.8,729 కోట్లను డిస్కములకు చెల్లిస్తోంది. గృహ జ్యోతి పథకానికి ప్రతినెల రూ.148.5 కోట్లు చొప్పున ఇటీవల కాలం వరకు విద్యుత్ శాఖకు రూ.1,485 కోట్లను చెల్లించింది. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖకు గతం కంటే రెట్టింపు కేటాయింపులు జరిపింది.

## పర్యాటకానికి రూ.775 కోట్లు



**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త :** తెలంగాణలో అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తోన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. పర్యాటక రంగంపై కూడా ప్రత్యేక దృష్టి సారించింది. దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించి.. పెట్టుబడులను రాబట్టటమే లక్ష్యంగా కొత్త టూరిజం పాలసీని తీసుకొచ్చింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. పర్యాటక రంగానికి మరిన్ని మెరుగులు దిద్దిన సర్కారు.. డిసెంబర్‌లోనే కొత్త పాలసీని రెడీ చేసింది. ఇందులో భాగంగా పర్యాటక రంగానికి ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో రూ .775 కోట్లను కేటాయించింది.పర్యాటక రంగం ద్వారా సుమారు రూ.15 వేల కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించాలని రేవంత్ సర్కార్ లక్ష్యంగా పెట్టింది. అంతేకాకుండా.. దాదాపు 3 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని యోచిస్తోంది. పర్యాటకుల్ని ఆకర్షించడంలో దేశంలో తొలి 5 స్థానాల్లో తెలంగాణను నిలపాలని ప్రభుత్వం నిర్ణయించింది. పర్యాటక రంగం నుంచి రాష్ట్ర ఆదాయంలో 10 శాతానికి మించిన ఇన్‌కం రాబట్టాలని ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను ఖరారు చేసింది. వచ్చే పదేళ్ల పాటు ఇదే పాలసీని అమలు చేసేందుకు పర్యాటక శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. పర్యాటక ప్రాజెక్టులను ప్రారంభించే వారికి పలు రాయితీలతో పాటు, ప్రభుత్వ భూములు కూడా లీజుకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు.. పర్యాటక ప్రాజెక్టులపై పెట్టుబడులు పెట్టే వారికి ఇచ్చే ప్రోత్సాహకాలు, రాయితీలు ఐదేళ్ల వరకు అమల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలిపింది. రాయితీ పొందే కొత్త టూరిజం ప్రాజెక్టుల్లో అడ్వెంచర్ టూరిజం, కారవాన్ పార్క్ ప్రాజెక్టులు, పర్యాటక కారవాన్లు, హౌస్ బోట్లు, తదితరమైన అంశాలున్నాయి. మరోవైపు.. రాష్ట్రంలో 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించింది. ఇందులో తొమ్మిదింటినీ యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేసేందుకు కార్యాచరణను కూడా రూపొందించింది. వికారాబాద్, సోమశిల, కాళేశ్వరం, నాగార్జున సాగర్, భద్రాచలం, వరంగల్, ట్రైబల్ సర్క్యూట్ల ఇందులో జోడేఘాట్, ఉట్నూరు, ఉషేగావ్, కేస్లాగూడ, వన్యప్రాణుల అభయారణ్యం, జలపాతాలు, ఎకో టూరిజం, చార్మినార్‌లో లాడ్‌బజార్, మక్కామసీదు, చూమోహల్లా ప్యాలెస్, సాలార్జంగ్ మ్యూజియం, నిజాం మ్యూజియం ప్రత్యేక పర్యాటక ప్రాంతాలుగా ఇప్పటికే గుర్తింపు పొందాయి.

అయితే.. పర్యాటక పాలసీ కోసం తెలంగాణ టూరిజం ఓ పోర్టల్‌ను రూపొందించనుంది. ఈ పోర్టల్‌లో తెలంగాణ చరిత్రకు సంబంధించిన అంశాలతో పాటుగా, పర్యాటక రంగంలో కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు డిజిటల్ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్‌లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు.

20-3pg10exCKR.qxd:20-3pg10exCKR.qxd 01/01/01 6:59 AM Page 1



# ఐపిఎల్ చరిత్రలో ఐదు అతిపెద్ద వివాదాలు

## ఫిక్సింగ్‌తో సహా మాయని మచ్చలు




**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలోనే అతిపెద్ద లీగ్‌గా మారింది. అటువంటి ఐపిఎల్ చరిత్రలో ఐదు అతిపెద్ద వివాదాలు మాయని మచ్చలా మిగిలాయి. ఇప్పటివరకు జరిగిన ఐపిఎల్ చరిత్రలో ఐదు అతి పెద్ద వివాదాలు చోటు చేసుకున్నాయి. హర్భజన్ సింగ్, శ్రీశాంత్ చెంపదెబ్బ సంఘటన ఐపిఎల్‌ను ఉద్రిక్తతకు దారితీశాయి. ఐపిఎల్ 2013లో భాగంగా 12వ రోజున, మైదానంలో ఒక పెద్ద సంఘటన చోటు చేసుకుంది. ముంబై ఇండియన్స్ జట్టు పంజాబ్ కింగ్స్ చేతిలో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఆ తర్వాత, హర్భజన్ సింగ్‌ను దురదృష్టవంతుడు అంటూ శ్రీశాంత్ పిలిచాడు. దీంతో భజ్జీ కోపంతో మైదానమధ్యలో శ్రీశాంత్‌ను చెంపదెబ్బ కొట్టాడు. దాంతో శ్రీశాంత్ ఏడుస్తూ కనిపించడంతో ఇష్యూ తీవ్రమైంది. ఈ చర్య కారణంగా భజ్జీపై సీజన్ మొత్తం నిషేధం విధించారు. ఐపిఎల్ 2013లో ఫిక్సింగ్, బెట్టింగ్ కుంభకోణం కుదిపేసింది. స్పాట్ ఫిక్సింగ్ కేసులో రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన ముగ్గురు ఆటగాళ్లు శ్రీశాంత్, అంకిత్ చవాన్, అజిత్ చండిలా పేర్లు బయటకు రావడంతో వారిపై బిసిసిఐ జీవితాంతం నిషేధం విధించింది. ఇది కాకుండా, బెట్టింగ్ కేసులో, చెన్నై యజమాని ఎన్ శ్రీనివాసన్ అల్లుడు గురునాథ్ మెయ్యప్పన్, రాజస్థాన్ యజమాని రాజ్ కుంద్రాను బిసిసిఐ దోషులుగా నిర్ధారించింది. దీంతో రాజస్థాన్, చెన్నై జట్లపై 2016, 2017లో నిషేధం విధించింది. అలాగే రవీంద్ర జడేజాపై ఏడాది నిషేధం కూడా పెద్ద వివాదమైంది. ఐపి ఎల్‌లో తమ జట్టు తరపున ఆడటానికి ఆటగాళ్లకు ఫ్రాంచైజీలు భారీ మొత్తంలో డబ్బు ఎర వేస్తుంటాయి. భారత స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ఈ ఉచ్చులో చిక్కుకున్నాడు. అతను రాజస్థాన్ రాయల్స్ జట్టులో భాగమైనప్పుడు, ఎవరికీ తెలియ జేయకుండా ముంబై ఇండియన్స్‌లో చేరడానికి ఒప్పందంపై సంతకం చేశాడు. దీంతో జడేజా ఒక సంవత్సరం పాటు నిషేధానికి గురయ్యాడు. కాగా కోహ్లీ, గంభీర్ మధ్య వాగ్వాదం కూడా వివాదాన్ని సృష్టించింది. ఐపిఎల్‌లో టీం ఇండియా ప్రస్తుత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మధ్య కూడా గొడవ జరిగింది. ఐపిఎల్‌లో కెకెఆర్, ఆర్‌సిబి మధ్య జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ రాంగ్ షాట్ ఆడి ఔట్ అయ్యాడు. గంభీర్ అతనితో ఏదో అన్నాడు, ఆ తర్వాత ఇద్దరు ఆటగాళ్ల మధ్య చాలా వాడివేడీ మాటల యుద్ధం కనిపించింది. మైదానంలో ఉన్న ఇతర ఆటగాళ్లు ఇద్దరినీ విడదీసే సమయానికి, విషయాలు చాలా దూరం వెళ్లాయి. ఇక ఐపిఎల్‌కు జన్మనిచ్చిన లలిత్ మోడీని 3 సీజన్ల తర్వాత లీగ్ నుంచి బయటకు పంపించారు. ఐపిఎల్ ఆర్థిక విషయాల్లో లలిత్ మోడీ అవకతవకలు చేశాడు. దీని కారణంగా అతన్ని లీగ్ నుంచి బహిష్కరించారు. రాజస్థాన్ రాయల్స్, కింగ్స్ ఎలెవన్ పంజాబ్ జట్ల అనుమానాస్పద వేలం, సోనీతో ప్రసార ఒప్పందంలో అవకతవకలు వంటి 5 ప్రధాన కేసుల్లో లలిత్ మోడీ నిందితుడిగా పరిగణించారు.




## లెజెండ్స్ లీగ్ ఫైనల్లో.. ఛాంపియన్‌గా ఆసియా స్టార్స్

### 6 వికెట్ల తేడాతో ఇండియన్ రాయల్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఆసియా లెజెండ్స్ లీగ్-2025లో ఆసియా స్టార్స్ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో ఇండియన్ రాయల్స్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించి ట్రోఫీని సొంతం చేసుకుంది. ఉదయ్‌పూర్‌ని మిరాజ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ టోర్నీలో గ్రూప్ దశలో టాపర్‌గా నిలిచిన ఇండియన్ రాయల్స్ ఫైనల్లో ఆసియా స్టార్స్ చేతిలోచిత్తైంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్స్ 19.5 ఓవర్లలో 148 పరుగులకే ఆలౌటైంది. ఆసియా బౌలర్లు ఈశ్వర్ పాండే (4-0-31-3), మునవీర (4-0-33-2), రిషి ధవన్ (3.5-0-27-2), పవన్ సుయాల్ (4-0-19-1) రాయల్స్‌ను దెబ్బతీశారు. రాయల్స్ ఇన్నింగ్స్‌లో సంజయ్ సింగ్ (57) ఒక్కడే అర్థ సెంచరీతో రాణించాడు. మిగతా బ్యాటర్లు ఒక్కరు కూడా కనీసం 20 పరుగులు చేయలేకపోయారు. నమన్ ఓఝా 5, రాహుల్ యాదవ్ 4, కెప్టెన్ ఫయాజ్ ఫజల్ 11, నగార్ 16, మనన్ శర్మ 14, సక్సేనా 15, బిపుల్ శర్మ 5, గోని 2, అనురీత్ సింగ్ 15 పరుగులు చేశారు. అనంతరం బరిలోకి దిగిన ఆసియా స్టార్స్ 19.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి రాయల్స్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించింది. బౌలింగ్‌లో పర్వాలేదనిపించిన రిషిధవన్ (57 బంతుల్లో 83; 11 ఫోర్లు, సిక్స్) బ్యాటింగ్‌లో రెచ్చిపోయి తన జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు. ధవన్కు మరో ధవన్ (రాఘవ్) సహకరించాడు. రాఘవ్ ధవన్ 29బంతుల్లో 37 పరుగులు చేసి ఆసియా స్టార్స్‌ను విజయతీరాలకు చేర్చాడు. ఆసియా స్టార్స్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ మెహ్రాన్ ఖాన్ డకౌట్ కాగా, కశ్యప్ ప్రజాపతి 15, దిల్షన్ మునవీర 2, సరుల్ కన్వర్ 2 (నాటౌట్) పరుగులు చేశారు. ఇండియన్ రాయల్స్ బౌలర్లలో మన్ప్రీత్ గోని, అనురీత్ సింగ్, బిపుల్ శర్మ, మనన్ శర్మ తలో వికెట్ తీశారు. ఈ టోర్నీలో ఇండియన్ రాయల్స్ తరఫున టీమిండియా ప్లేయర్లు శిఖర్ ధవన్, మునాఫ్ పటేల్, మనోజ్ తివారి, సుబ్రమబ్రణ్యం బద్రీనాథ్ ఆడారు. కాగా ఈ టోర్నీలో ఆసియా ప్రాంతానికి చెందిన ఐదు జట్లు పాల్గొ న్నాయి. (ఇండియన్ రాయల్స్, ఆసియా స్టార్స్, శ్రీలంక లయన్స్, ఆఫ్ఘనిస్తాన్ పఠా న్స్, బంగ్లాదేశ్ టైగర్స్) పాల్గొన్న ఈ టోర్నీలో ఆసియా స్టార్స్ విజేతగా అవతరించింది.

## స్విస్ వరల్డ్ బ్యాడ్మింటన్ టోర్నీలో .. మెయిన్ డ్రా కు భారత్

**న్యూఢిల్లీ:** స్విస్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పురుషుల, మహిళల సింగిల్స్ విభాగాల్లో మెయిన్ డ్రా కు భారత్ ప్లేయర్లు దూసుకెళ్లారు. ఈ టోర్నీలో పురుషుల విభాగం నుండి భారత్ తరపున ముగ్గురు క్రీడాకారులు ఆయుశ్ శెట్టి, శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్, సతీశ్ కుమార్ కరుణాకరన్, మమిళల విభాగంలో ఇషారాణి బారువా మెయిన్ డ్రా కు అర్హత సాధించారు. బాసెల్‌లో జరిగిన క్వాలిఫయింగ్ పోటీల్లో ఆయుశ్, శంకర్, సతీశ్ తాము ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచి మెయిన్ డ్రా బెర్త్‌లను దక్కించుకున్నారు. ఆయుశ్ తొలి రౌండ్‌లో 21-12, 21-15తో ఇంగ్లండ్‌కు చెందిన చోలన్ కయాన్ పై, రెండో రౌండ్‌లో 21-6, 21-8తో ఫ్రాన్స్‌కు చెందిన రాఫెల్ గావోఇస్‌పై గెలిచాడు. అలాగే శంకర్ తొలి రౌండ్‌లో 21-13, 21-4తో ఇంగ్లండ్‌కు చెందిన యువెహాంగ్ వాంగ్ పై, రెండో రౌండ్‌లో 21-7, 21-10తో భారత్‌కే చెందిన మన్నేపల్లి తరుణ్ పై నెగ్గాడు. ఇక సతీశ్ తొలి రౌండ్‌లో 21-13, 21-9తో పోర్చుగల్‌కు చెందిన బ్రూనో కర్వాలోపై, రెండో రౌండ్‌లో 19-21, 21-19, 21-16తో మలేషియాకు చెందిన జస్టిన్ హోపై విజయం సాధించాడు. కాగా మహిళల సింగిల్స్‌లో భారత్‌కే చెందిన ఇషారాణి బారువా మెయిన్ డ్రాకు చేరుకోగా, వలిశెట్టి శ్రియాన్షి విఫలమైంది. క్వాలిఫయింగ్ మ్యాచ్‌లో ఇషారాణి 21-16, 21-11తో ఫ్రాన్స్‌కు చెందిన రోసీ పాంకసారిపై గెలుపొందింది.

## మహిళల వన్డేలో..క్వార్టర్ ఫైనల్లో హర్యానా

### కర్ణాటకపై 6 వికెట్ల తేడాతో విజయం



**న్యూఢిల్లీ:** డాషింగ్ బ్యాటర్ షఫాలీ వర్మ జాతీయ టోర్నీలో బంతితో మెరిసింది. మహిళల అండర్-23 వన్డే ట్రోఫీలో హ్యాట్రిక్ వికెట్లతో అదరగొట్టింది. దీంతో హర్యానా క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. గువాహటిలో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్ మ్యాచ్ హర్యానా జట్టు 6 వికెట్ల తేడాతో కర్ణాటకపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన కర్ణాటక జట్టు 49.3 ఓవర్లలో 217 పరుగుల వద్ద ఆలౌటైంది. ఇన్నింగ్స్ 44వ ఓవర్ వేసిన షఫాలీ వర్మ (3/20) ఐదో బంతికి సలోని (50 బంతుల్లో 30; 4 ఫోర్లు), ఆరో బంతికి సౌమ్య వర్మ (0) లను అవుట్ చేసింది. మళ్లీ 46వ ఓవర్ వేసిన ఆమె తొలి బంతికే నమిత డిసౌజా (1) ను బౌల్డ్ చేయడంతో హ్యాట్రిక్ పూర్తయ్యింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన హర్యానా 42 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసి గెలిచింది. ఓపెనింగ్ చేసిన షఫాలీ (18) తక్కువ స్కోరుకే పరిమితం కాగా, సోనియా (79 బంతుల్లో 66; 8 ఫోర్లు), తనీషా (77 బంతుల్లో 77 నాటౌట్; 10 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీలతో రాణించారు. ఇటీవలే కాగా ముగిసిన మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో షఫాలీ ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున విశేషంగా రాణించింది. అయితే ఫైనల్లో ఢిల్లీ మళ్లీ ఓడి వరుసగా మూడోసారి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ముంబై ఇండియన్స్ రెండో డబ్ల్యూపిఎల్ టైటిల్‌ను సాధించింది. ఈ సీజన్ లీగ్ టాప్ స్కోరర్లలో ఆమె 304 పరుగులతో నాలుగో స్థానంలో నిలిచింది. ఈమె కంటే ముందు వరుసలో నాట్ సివర్ (523), ఎలీస్ పెరి (372), హేలీ మాథ్యూస్ (307) ఉన్నారు. భారత బ్యాటర్లలో షఫాలీనే టాప్ స్కోరర్ కావడం విశేషం. గతేడాది టి20 ప్రపంచ కప్ అనంతరం జట్టులో స్థానం కోల్పోయిన ఆమె తిరిగి జాతీయ జట్టులోకి వచ్చేందుకు పట్టుదలగా రాణిస్తోంది.

## డోప్ టెస్ట్‌లో భారత రన్నర్ అర్చనపై వేటు



**న్యూఢిల్లీ:** సామాజిక డోప్ పరీక్షలో విఫలమైన కారణంగా భారత లాంగ్ డిస్టెన్స్ రన్నర్ అర్చన జాదవ్‌పై వేటు పడింది. అథ్లెటిక్స్ ఇంటిగ్రిటీ యూనిట్ (ఎఐయు) ఆమెపై నాలుగు సంవత్సరాల పాటు నిషేధాన్ని విధించింది. ఈ విషయంపై పదే పదే గుర్తు చేసినప్పటికీ ఆమె పోటీలో పాల్గొనలేదు, దీనితో ప్రపంచ అథ్లెటిక్స్ ఆమె చర్యలను నేరాన్ని అంగీకరించినట్లుగా భావించింది. గత ఏడాది డిసెంబర్‌లో పూణే హాఫ్ మారథాన్‌లో సేకరించిన జాదవ్ నమూనాలో నిషేధిత పదార్థం ఆక్సాండ్రోలోన్ ఉందని వరల్డ్ అథ్లెటిక్స్ అథ్లెట్స్ ఇంటిగ్రిటీ యూనిట్ తెలిపింది. ఈ సింథటిక్ అనాబాలిక్ స్టెరాయిడ్ వాడకంతో శరీరంలో ప్రోటీన్ ఉత్పత్తి మరియు కండరాల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుందని పేర్కొంది. జనవరి 7 నుండి నిషేధం అమల్లోకి వచ్చింది. జాదవ్ ఈ కాలం పాటు తాత్కాలిక సస్పెన్షన్‌లో ఉన్నారు. ఫిబ్రవరి 25న, ఆమె ఎఐయుకు పంపిన ఈమెయిల్‌లో ఉల్లంఘన ఆరోపణకు సమాధానంగా 'క్షమించండి. మీ నిర్ణయాన్ని నేను స్వాగతిస్తున్నాను' అని పేర్కొంది. ఈ కమ్యూనికేషన్ గురించి తాము అర్థం చేసుకున్న దాని ప్రకారం, జాదవ్ విచారణ అవసరం లేదని మరియు శరీరం నుండి తీసుకున్న శాంపిల్ పరీక్షలతో నిర్ణయం తీసుకున్నట్లు ఎఐయు తెలిపింది. అయితే, జాదవ్‌కు తాను డోపింగ్ నిరోధక నియమ ఉల్లంఘనలకు పాల్పడినట్లు అంగీకరించడానికి మార్చి 3 వరకు సమయం ఉందని ఆమెకు సమాచారం అందినట్లు ఫిబ్రవరి 28న అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కూడా ఈ విషయాన్ని గుర్తు చేసిందని తెలిపింది. అయితే, జాదవ్ నుండి ఎఐయుకు ఎటువంటి స్పందన రాలేదు. డోపింగ్ నిరోధక నియమ ఉల్లంఘనలు ఉద్దేశపూర్వకంగా జరగలేదనేది జాదవ్ నిరూపించలేదని పేర్కొంది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, మార్చి 19:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా, కనిష్టాల వద్ద దేశీయంగా కొనుగోళ్ల మద్దతు సూచీలను నడిపించింది. ముఖ్యంగా ఫైనాన్షియల్ స్టాక్స్, అధిక వెయిటేజీ ఉన్న స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. ఐటి, ఎఫ్‌ఎంసిజి షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇవి మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లూ లాభాల్లో ముగిసాయి. నిఫ్టీ స్మాల్‌క్యాప్, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీలూ రెండు శాతం మేర పుంజుకున్నాయి. సెన్సెక్స్ 75,43.17 పాయింట్ల లాభాల్లో ప్రారంభమై, ఇంట్రాడేలో 75,568.38 పాయింట్ల వద్ద గరిష్టాన్నికి చేరి, చివరికి సెన్సెక్స్ 147.79 పాయింట్లు పెరిగి 75,449.05 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 73.30 పాయింట్లు పెరిగి 22,907.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.44గా ఉంది. టాటాస్టీల్, జొమాటో, పవర్‌గ్రిడ్ కార్పొరేష్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. టెక్ మహీంద్రా, టిసిఎస్, ఐటిసి, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 70 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3037 డాలర్ల వద్ద ట్రేడయింది.

## జియో ఫైనాన్షియల్‌తో అలయన్స్ ఎస్ఇ జెవి!

**న్యూఢిల్లీ, మార్చి 19:** జర్మనీకి చెందిన బీమా దిగ్గజం అలియాంజ్ ఎస్ఇ ముఖేష్ అంబానీ నేతృత్వంలోని జియో ఫైనాన్షియల్ సర్వీసెస్‌తో కొత్తజాయింట్ వెంచర్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల బజాజ్ గ్రూప్‌తో తనకున్న 24యేళ్ల భాగస్వామ్యానికి ముగింపు పలికిన సంస్థ తాజాగా జియోతో జట్టు కోసం సన్నాహాలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఒక వేళ ఇదే జరిగితే జీవిత, సాధారణ బీమా మార్కెట్‌లో ఇది అలియాంజ్ రెండో జాయింట్ వెంచర్ కానుంది. బజాజ్ అలియాంజ్ జనరల్‌ఇన్సూరెన్స్, బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో తనకున్న 26 శాతం వాటాను 2.8 బిలియన్ డాలర్లకు విక్రయించేందుకు బజాజ్ గ్రూప్‌తో తాజాగా ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో రెండు దశాబ్దాలకుపైగా బజాజ్ గ్రూప్ భాగస్వామ్యానికి ముగింపు పలికింది. అయితే చాలా కాలం కిందటే జియో ఫైనాన్షియల్ యాజమాన్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్, అలియాంజ్ మధ్య ఈ భాగస్వామ్యం కోసం నెలలతరబడిచర్చలు జరిగాయని తెలుస్తోంది. బజాజ్‌తో భాగస్వామ్యాన్ని విడిచి పెట్టాలని ఆలోచిస్తున్నట్లు అలియాంజ్ గతేడాది అక్టోబర్‌లో ప్రకటించింది. అప్పటి నుంచి ఈ చర్చలు మరింత వేగవంతం అయ్యాయని తెలిసింది.




## ఐపిఒకు వస్తున్న రెండు కంపెనీలు

**ముంబై, మార్చి 19:** కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి తాజాగా పబ్లిక్‌ఇష్యూ చేపట్టేందుకు రెండు కంపెనీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ జాబితాలో వైట్‌గూడ్స్ దిగ్గజం ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియాతోపాటు మానవ వనరులు, టోల్‌ప్లాజా నిర్వాహఖ సర్వీసుల సంస్థ ఇన్నోవిజన్ లిమిటెడ్ చేరాయి. రెండు కంపెనీలు 2024 డిసెంబరులో సెబీకి ప్రాస్పెక్టస్‌ను దాఖలుచేశాయి. దక్షిణ కొరియా దిగ్గజం ఎల్‌జి అనుబంధ సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా దేశీయ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్‌కు సన్నద్ధమవుతోంది. ఇందుకు ఇప్పటికే రోడ్‌షోలు ప్రారంభించగా, తాజాగా సెబి నుంచి అనుమతి పొందింది. ఐపిఒలో భాగంగా 15శాతం వాటాకు సమానమైన 10.18 కోట్ల షేర్లను మాతృ సంస్థ విక్రయానికి ఉంచనుంది. తద్వారా సుమారు రూ.15వేల కోట్లు సమీకరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఐపిఒ పూర్తయితే కార్ల తయారీ దిగ్గజం హ్యుండాయ్ మోటార్స్ ఇండియా తదుపరి దేశీయంగా లిస్టయిన రెండో దక్షిణ కొరియా దిగ్గజంగా ఎల్‌జి నిలవనుంది. హ్యుండాయ్ గతేడాది అక్టోబరులో లిస్టయింది. ఎల్‌జి ఇండియా ప్రధానంగా వాషింగ్ మెషీన్లు, లెడ్ టివిలు, ఏసిలు, రిఫ్రిజిరేటర్లు, మైక్రోవేవ్స్ తదితర పలు కన్సూమర్ ప్రొడక్టులను విక్రయించే విషయం విదితమే. దేశీయంగా నోయిడా, పుణెల్లో తయారీ యూనిట్లను కలిగి ఉంది. టోల్‌ప్లాజా మేనేజ్‌మెంట్ సర్వీసుల కంపెనీ ఇన్నోవిజన్ లిమిటెడ్ ఐపిఒలో భాగంగా రూ.255 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీ చేయనుంది. వీటికి జతగా ప్రమోటర్లు మరో 17.72 లక్షల షేర్లను ఆఫర్ చేయనున్నారు. ఈక్విటీ జారీ నిధులను రుణ చెల్లింపులు, వర్కింగ్ కేపిటల్, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వెచ్చించనుంది.




## అమెజాన్‌లో 14వేల ఉద్యోగాల కోత!

**వాషింగ్టన్, మార్చి 19:** ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ భారీ సంఖ్యలో ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా మేనేజింగ్ విభాగంలోని 14 వేల మందిని తొలగించబోతోందని తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెజాన్ శ్రామికశక్తిలో ఈ సంఖ్య 13 శాతంతో సమానం. ఈ కొలువులు తొలగింపు వల్ల సంస్థకు ఏడాదికి రూ.210 కోట్ల నుంచి రూ.360 కోట్లు ఆదా అవుతుందని అంచనా. ఈ తొలగింపులు చేపడితే ఇ-కామర్స్ సంస్థలో మేనేజర్ల సంఖ్య 1.05 లక్షల నుంచి 91వేలకు తగ్గనుందని తెలిసింది. కంపెనీ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా ఇటీవల కమ్యూనికేషన్, సస్టెయినబిలిటీ విభాగాల్లో ఉద్యోగాలను అమెజాన్ తొలగించింది. ఇప్పుడు మేనేజింగ్ విభాగంపై దృష్టి సారించింది. వాస్తవానికి ఈ ఏడాది జనవరి నుంచే అమెజాన్ ఈ ప్రక్రియను మొదలుపెట్టింది. ఇందులోభాగంగా మేనేజర్లకు వచ్చే డైరెక్ట్ రిపోర్టుల సంఖ్యను పెంచింది. అలాగే, సీనియర్ లెవల్‌లో ఉద్యోగాల నియామకాన్ని కూడా పరిమితం చేసింది. పరిహారానికి సంబంధించిన విధివిధానాలను పునఃసమీక్షించుకోవడం వంటి చర్యలు చేపట్టింది. తాజాగా ఉద్యోగాల తొలగింపును చేపట్టేందుకు సిద్ధమవుతోంది. నిర్వహణ సామర్థ్యాలు, లాభదాయకతను పెంచుకోవడంపై గత కొన్నాళ్లుగా అమెజాన్ ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఈ ఏడాది జనవరి నుంచి వారానికి ఐదు రోజుల పాటు ఆఫీసుకు రావాలని ఉద్యోగులకు కంపెనీ సీఈఓ ఆండీ జాస్సీ పేర్కొన్నారు. అప్పుడే వేగంగా నేర్చుకోవడంతో పాటు తోటివారితో మెరుగైన సంబంధాలు కలిగి ఉండడానికి కారణమవుతుందన్నారు. కొవిడ్ సమయంలో అమెజాన్ ఉద్యోగుల సంఖ్యను భారీగా పెంచుకుంది. దీంతో 2019 నాటికి రూ.7.98 లక్షలుగా ఉన్న సంఖ్య 2021 నాటికి రూ.16 లక్షలకు పెరిగింది. ఆపై ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా 2022, 2023లో వివిధ సందర్భాల్లో 27 వేల మందిని తొలగించింది.




## హెచ్‌డిబి ఫైనాన్షియల్, హీరో ఫిన్‌కార్ప్ ఐపిఒల్లో జాప్యం!

**ముంబై, మార్చి 19:** హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హీరో మోటోకార్ప్ అనుబంధ బ్యాంకింగేతర ఆర్థికసంస్థలైన హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, హీరో ఫిన్‌కార్ప్ పబ్లిక్ ఇష్యూల రాక ఆలస్యం కానుంది. ప్రీఐపీఓ షేర్ల విక్రయాలకు సంబంధించి నిబంధనల్ని ఉల్లంఘించే అవకాశం ఉందన్న అనుమానంతో ఇరు సంస్థలకు అనుమతుల్ని ఇచ్చేందుకు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) జాప్యం చేస్తోందని వార్తలు వస్తున్నాయి. హెచ్‌డీబీ ఫైనాన్షియల్, హీరో ఫిన్‌కార్ప్ ఐపీఓ ప్రణాళికను గతేడాదిలోనే ప్రకటించాయి. అప్పటినుంచి వీటి పబ్లిక్ ఇష్యూ రాక కోసం ఇన్వెస్టర్లు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సెబి నుంచి అనుమతులు రావడమే ఆలస్యం. అయితే సెబి మాత్రం ఇరు సంస్థలకు అనుమతులు ఇవ్వడంలో జాప్యం చేస్తోంది. హీరో ఫిన్‌కార్ప్ గతేడాది ఆగస్టులోనే డీఆర్‌హెచ్‌పీ ఫైల్ చేయగా.. అప్పటి నుంచి (ఎనిమిది నెలలుగా) సెబి వద్ద ఈ దరఖాస్తు పెండింగ్‌లోనే ఉంది. ఇక హెచ్‌డిబి దరఖాస్తు కూడా నాలుగు నెలలుగా సెబి వద్ద పెండింగ్‌లో ఉంది. వాదని కంపెనీల చట్టం ప్రకారం.. అన్‌లిస్టెడ్ కంపెనీలు ఒక ఆర్థిక సంవత్సరంలో 200 కంటే ఎక్కువ మంది వాటాదారులను చేర్చుకోకూడదు. ఒకేసారి 50 మంది కంటే ఎక్కువ వ్యక్తులకు ప్రైవేట్ ప్లేస్‌మెంట్ ద్వారా వాటాను విక్రయించకూడదు. ఒకవేళ ఆరు నెలల వ్యవధిలో పబ్లిక్ షేర్ హోల్డర్లకు ప్రైవేట్ ప్లేస్‌మెంట్ ద్వారా షేర్లను జారీ చేస్తే వాటిని పబ్లిక్ ఇష్యూగా పరిగణిస్తారు. ఈ నిబంధనల్ని ప్రీ ఐపీఓ షేర్ల విక్రయం ద్వారా ఇరు సంస్థలు ఉల్లంఘించే అవకాశం ఉందన్న అనుమానంతో సెబి అనుమతులు ఇవ్వడంలో జాప్యం చేస్తోందని కథనాలు వస్తున్నాయి. ఈవిషయంపై హీరో ఫిన్‌కార్ప్, హెచ్‌డిబి ఫైనాన్షియల్ తోసిపుచ్చాయి. దీనిపై సెబి నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు.




## ఎంజి కామెట్ 'ఇవి 2025' ఆన్‌రోడ్

**ముంబై, మార్చి 19:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా కామెట్ విద్యుత్ కారు 2025 ఎడిషన్‌ను లాంచ్ చేసింది. ఈ కాంపాక్ట్ ఎలక్ట్రిక్ కారు ధరను రూ.4.99 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ ఆప్షన్‌లో భాగంగా తీసుకొచ్చారు. అంటే బ్యాటరీకి కిలోమీటర్‌కు రూ.2.5 చొప్పున అద్దె రూపంలో కంపెనీకి చెల్లించాల్సి ఉంటుంది. ఎగ్జిక్యూటివ్, ఎక్సైట్, ఎక్సైట్ ఫాస్ట్ ఛార్జ్, ఎక్స్‌క్లూజివ్, ఎక్స్‌క్లూజివ్ ఫాస్ట్ ఛార్జింగ్ ఇలా ఐదు వేరియంట్లలో లభిస్తుంది. ఎక్సైట్, ఎక్సైట్ ఎఫ్‌సి వేరియంట్‌ల్లో కొత్తగా పార్కింగ్ కెమెరా, పవర్-ఫోల్డింగ్ ఒఆర్‌ఎంలతో ఇచ్చారు. ఇక ఎక్స్‌క్లూజివ్, ఎక్స్‌క్లూజివ్ ఫాస్ట్ ఛార్జింగ్ వేరియంట్‌లో కొత్తగా లెథర్ సీట్లు, 4-స్పీకర్ ఆడియో సిస్టమ్ ఇచ్చారు. అన్ని ఎఫ్‌సి వేరియంట్లు 17.4 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తోంది. ఇవి సింగిల్ ఛార్జ్‌తో 230 కిలోమీటర్ల దూరం ప్రయాణించొచ్చు. డ్యూయల్ ఫ్రంట్ ఎయిర్‌బ్యాగ్స్, ఎబిఎస్, రేర్ పార్కింగ్ సెన్సర్, స్పీడ్- సెన్సింగ్ ఆటో డోర్ లాక్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, రివర్స్ పార్కింగ్ కెమెరా, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, హోమ్ హెడ్‌ల్యాంప్స్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ వంటి ఫీచర్లున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14